www.peoplesnews.in

హైదరాబాద్
# పీపుల్స్ న్యూస్
దినపత్రిక

ప్రజల గొంతుక...

ఎడిటర్ : కె. శ్రావణ్ కుమార్

తెలంగాణ - ఆంధ్రప్రదేశ్ సంపుటి : 16 సంచిక : 252 శనివారం, జూన్ 06, 2026 , పేజీలు - 12 వెల: 2/-

Circulated to Hyderabad, Rangareddy, Karimnagar, Nalgonda, Adilabad, Mahaboobnagar, Khammam, Medak, Warangal, Nizamabad




# దేశంలో కొందరు నిరాశావాదులు ఉన్నారు

- అత్మనిర్భర్ భారత్', దేశ దృఢ సంకల్పన్ని విమర్శిస్తుంటారు
- సూరత్ సభలో రాహుల్‌పై ప్రధాని మోడీ పరోక్ష విమర్శలు



**న్యూఢిల్లీ,జూన్ 5** :దేశంలో కొందరు నిరాశావాదులు ఉన్నారనీ, 'అత్మనిర్భర్ భారత్' ప్రచారాన్ని, దేశ దృఢ సంకల్పన్ని విమర్శించడమే వీళ్లు పనిగా పెట్టుకున్నారని లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీపైన, కాంగ్రెస్ పార్టీపైనా ప్రధాని నరేంద్ర మోదీ విమర్శలు గుప్పించారు. ఇతర దేశాలపై ఆధారపడం వల్ల ఏ దేశం తాను నిజంగా సాధించాల్సిన అభివృద్ధిని అందుకోలేదన్న విషయాన్ని వీరు విస్మరిస్తున్నారని విమర్శించారు. గుజరాత్‌లోని సూరత్‌లో శుక్రవారంనాడు జరిగిన బహిరంగ సభలో ప్రధాని మోడీ మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ అలజడలు, అస్థిరతను వ్యాప్తి చేయడం ద్వారా

మిగతా2లో...

# నీటి ప్రాజెక్టుల పేరుతో బిఆర్ఎస్ కోట్ల దోపిడీ

- కమషన్లు దండుకుని ఒక్క ఎకరాకు నీరు అందించలే
- కెసిఆర్ హయాంలో ఒక్క ప్రాజెక్ట్ చేపట్టలేదు
- కమిషన్ల కోసం కాళేశ్వరం చేపట్టినా..కూలింది
- ఉమ్మడి జిల్లాలో జూరాల మినహా అన్ని ప్రాజెక్టులో పెండింగే
- పామూరు ఎంపిగా ఉన్నా జిల్లాకు కెసిఆర్ చేసింది శూన్యం
- గతంలో ఇబ్బడిముబ్బడి అప్పలతో మళ్లీ అప్ప పుట్టకండా చేశారు
- జిల్లా ప్రాజెక్టులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేస్తాం
- రెండోరోజు జిల్లాలో పర్యటించిన సిఎం రేవంత్ రెడ్డి



**మహబూబ్‌నగర్,జూన్ 5 :** గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నీటి ప్రాజెక్టుల పేరుతో బీఆర్ఎస్ నేతలు వేల కోట్ల కమిషన్లు కొల్లగొట్టారని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆరోపించారు. కమిషన్లు దండుకొని ఒక్క ఎకరానికీ నీరు అందించలేదని ఆగ్రహించారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో శుక్రవారం సీఎం రేవంత్ రెడ్డి రెండోరోజు పర్యటించారు. బీఆర్ఎస్ హయాంలో కమిషన్ల పేరిట రూ.వేల కోట్లు కొల్లగొట్టి ఒక్క ఎకరాకూ నీళ్లివ్వలేదని రేవంత్‌రెడ్డి విమర్శించారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో ప్రాజెక్టులను సందర్శిస్తున్న సీఎం.. రెండోరోజు పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు, కల్వకుర్తి ఎత్తిపోతల పథకం పనులను పరిశీలించారు. అనంతరం కరివెన రిజర్వాయర్ వద్ద నిర్వహించిన మీడియా సమావేశంలో రేవంత్‌రెడ్డి మాట్లాడారు. ఉమ్మడి జిల్లాలో

మిగతా2లో...



# నిధులు,నియామకాలు, నీళ్లలో వైఫల్యం

- బిఆర్ఎస్ బాటలోనే కాంగ్రెస్ ప్రభుత్వం
- బిజెపి కోసం ప్రజలు ఆశగా చూస్తున్నారు
- పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావు

**మహబూబ్‌నగర్,జూన్ 5 :** తెలంగాణ ప్రజలు బీజేపీ వైపు ఆశగా చూస్తున్నారని ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావు అన్నారు. శుక్రవారం బీజేపీ కార్యకర్తల శిక్షణ కార్యక్రమంలో రాంచందర్‌రావు పాల్గొ న్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా మొక్కలు నాటారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. బీఆర్ఎస్ పాలనలో నిధులు, నియామకాలు, సాగునీటి వ్యవస్థల్లో వైఫల్యాలు జరిగాయని విమర్శించారు.

మిగతా2లో...

# పర్యావరణంతో సంబంధం లేదని అనలేం

- పరిరక్షణ బాధ్యత అందరిదీ అని గుర్తించాలి
- కృష్ణకాంత్ పార్క్‌లో మొక్కలు నాటినా మంత్రి పొన్నం




**హైదరాబాద్,జూన్ 5 :** ప్రపంచ పర్యావరణ దినోత్సవంతో నాకు సంబంధం లేదని ఎవ్వరూ అనుకోవద్దని హైదరాబాద్ ఇన్‌ఛార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. అశోక చక్రవర్తి ఆనాడు మొక్కలు నాటారని.. ఈరోజు కూడా అది జ్ఞాపకం చేసు కుంటామని అన్నారు. భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని ప్రతి ఒక్కరూ విధిగా మొక్కలను నాటా లని కోరారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా కృష్ణకాంత్ పార్క్‌లో హైదరాబాద్ ఇన్‌ఛార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ మొక్కలు నాటారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ.. ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక 99 రోజుల్లో భాగంగా 12 రోజుల పాటు ఫారెస్ట్ డిపార్ట్‌మెంట్ కార్యక్రమాలు జరుగుతున్నా యన్నారు. ఢిల్లీ కాలు ష్యపు కోరల్లో చిక్కుకుందని మంత్రి తెలి పారు. హైదరాబాద్‌లో అలాంటి పరిస్థితి రావొద్దని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంద న్నారు. వాహనాల వాడకం వల్ల పొల్యూషన్‌ను తగ్గించి పర్యావరణాన్ని కాపాడొచ్చన్నారు.

మిగతా2లో...

# ఆసక్తికరంగా తమిళనాడు రాజకీయాలు

- కొత్త పార్టీ పెట్టబోతున్న అన్నామలై
- ప్రజలు లక్ష్యంగా రాజకీయ పార్టీని నడిపిస్తా...
- బిజెపికి భారం కాకూడదనే బయటకు వచ్చా...
- ఒంటరిగా పోటీచేయాలన్న తనవాదనను పట్టించుకోని బిజెపి
- గతంలో రజనీకాంత్ సార్ తనతో కలవమని కోరారు
- మీడియా సమావేశంలో మాజీ బిజెపి నేత అన్నామలై



**చెన్నై,జూన్ 5 :** తమిళనాడు రాజకీయాల్లో కొంతకాలంగా ఆసక్తి పరిణామాలు చోటు చేసుకుం టున్నాయి. ఇంతకాలం సీఎం విజయ్‌పై ఉన్న దృష్టి.. ఇప్పుడు అన్నామలై వైపు మళ్లింది. ఆయన ఇప్పటికే భాజపాను వీడగా.. తన రాజకీయ భవిష్యత్తు గురించి తాజాగా మీడియాతో మాట్లాడారు. బిజెపికి రాజీనామా చేసిన మాజీ ఐపీఎస్ అధికారి అన్నామలై కొత్త

మిగతా2లో...

# క్యూర్ పరిధిలో లక్ష ఇళ్ల నిర్మాణం

2లో

- ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంపై సమీక్షలో పొంగులేటి

# కామారెడ్డి జిల్లాలో తీవ్ర విషాదం

శోకం మిగిల్చిన ఎల్లమ్మ పండగ వేడుక

మంజీరాలో ఈతకు వెళ్లి నలుగురు మృత్యువాత



2లో

# తిరుమలలో ఎఐ ఆధారిత సేవలు భేష్



- టిటిడిని అభినందించిన మంత్రి పీయూష్ గోయల్

**తిరుమల,జూన్ 5 :** తిరుమలలో భక్తుల సౌకర్యార్థం కృత్రిమ మేధ, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తున్న తీరు ప్రశంసనీయమని కేంద్రమంత్రి పీయూష్ గోయల్ అన్నారు. శుక్రవారం ఆయన తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామివారిని దర్శించుకున్నారు.

మిగతా2లో...

# ప్రపంచ పర్యావరణ దినోత్సవం

- విశాఖలో సైకిల్ తొక్కిన చంద్రబాబు
- ఏయూ గ్రౌండ్స్ నుంచి నోవాటెల్ వరకు సైకిల్ సవారీ
- ఆంధ్రా వర్సిటీలో మొక్కలు నాటిన బాబు



2లో



# కాంగ్రెస్ నిర్లక్ష్యంతో ప్రమాదంలో జలహక్కులు

- సిఎం రేవంత్‌కు హరీష్ రావు బహిరంగ లేఖ

**హైదరాబాద్,జూన్ 5 :** కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల తెలంగాణ జల హక్కులు తీవ్ర ప్రమాదంలో పడ్డాయని మాజీ మంత్రి,బిఆర్ఎస్ సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు

మిగతా2లో...

శనివారం,
జూన్ 06, 2026

హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక



# దేశంలో కొందరు నిరాశావాదులు ఉన్నారు

(మొదటి పేజీ తరువాయి)

అవకాశాలు పొందాలని కోరుకుంటోందని, అయితే దేశ ప్రజలకు వీరి పన్నాగాలను ఎప్పటికప్పుడు తిప్పికొడుతూ వస్తున్నారని ప్రధాని అన్నారు. 'గుజరాత్ ప్రజలు కాంగ్రెస్ పార్టీని అడ్రెస్ లేకుండా చేసారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్న చోట్ల కూడా వారి అవకతవకల పాలనపై ప్రజలు అసంతృప్తితో ఉన్నారు. ఇటీవల హిమాచల్ ప్రదేశ్ స్థానిక సంస్థల ఎన్నికల్లో వచ్చిన ఫలితాలే ఇందుకు ఉదాహరణ. అక్కడ కాంగ్రెస్ ప్రభుత్వమే ఉన్నప్పటికీ ఆ పార్టీ దారుణమైన ఓటమి చవిచూసింది. కాంగ్రెస్ అవకతవకల పాలనను హిమాచల్ ప్రజలు తిప్పికొట్టారు. దీనికి ముందు హర్యానాలో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ ఓడిపోయింది. పంజాబ్ ప్రజలు కూడా ఆ పార్టీకి స్పష్టమైన సందేశం ఇచ్చారు. అల్లకల్లోలంలో అవకాశాలు వెతుక్కోవడం అనే కాంగ్రెస్ రాజకీయం ఎప్పటికీ పనిచేయదు' అని మోదీ అన్నారు. కర్ణాటకలో కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజలు తీవ్ర అసంతృప్తితో ఉన్నారని, అందుకే ముఖ్యమంత్రిని కూడా మార్చాల్సి వచ్చిందని ఇటీవల అక్కడ జరిగిన పరిణామలపై మోదీ వ్యాఖ్యానించారు. దేశ ప్రజలు తమ కలలు, ఆకాంక్షలను కార్యరూపంలోకి రావాలనే పట్టుదలతో ఉన్నారని, దేశ ప్రజల సమష్టి సంకల్పంతో ఏదైనా సాధించవచ్చని అన్నారు. ఇటీవల కాలంలో అనేక సంక్షోభాలను ప్రపంచం ఎదుర్కొందని, తొలుత కోవిడ్ సంక్షోభం, ఆ తర్వాత ఇంధన సంక్షోభం కుదిపేసిందని అన్నారు. పెట్రోల్ ధరల్లో నిలకడ లేకపోవడం, సప్లయ్ చైన్స్ కుప్పకూలడం వంటివి చోటచేసుకున్నాయని, అయితే ప్రతి సంక్షోభాన్ని 140 కోట్ల మంది ప్రజలు సమష్టిగా ఎదుర్కోవడం తనకెంతో తృప్తినిచ్చిందని అన్నారు. గుజరాత్ పర్యటనలో భాగంగా సూరత్‌లో రూ.18,800 కోట్ల విలువైన పలు అభివృద్ధి ప్రాజెక్టులకు ప్రధాని శంకుస్థాపన చేశారు.

# ప్రపంచ పర్యావరణ దినోత్సవం

**విశాఖపట్నం,జూన్ 5:** ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా తెలుగుదేశం నేతలు ఉత్సాహంగా సైకిలెక్కారు. చంద్రబాబు సహా నేతలంతా సైకిల్ తొక్కి పర్యావరణాన్ని ప్రచారం చేశారు. విశాఖలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉత్సాహంగా సైకిల్ తొక్కారు. ఐదున్నర కిలో మీటర్ల దూరాన్ని 21 నిమిషాల 18 సెకండ్లలో చేరుకున్నారు. విశాఖ ఏయూ గ్రౌండ్స్ నుంచి నోవాటెల్ వరకు సీఎం సైకిల్ సవారీ చేశారు. త్రీ టౌన్ పోలీస్ స్టేషన్, పోలమాంబ గుడి, వాల్తేరు, బీచ్ రోడ్ మీదుగా నోవాటెల్‌కు ముఖ్యమంత్రి చేరుకున్నారు. ఎర్రటి ఎండ కాస్తున్నా ఉత్సాహంగా సైకిల్ తొక్కారు. సైకిల్ తొక్కుతూ ప్రజలకు అభివాదం చేసుకుంటూ సీఎం సైకిల్ ప్రయాణం సాగింది. సైకిల్ ర్యాలీలో సీఎం వెంట జిల్లా ప్రజాప్రతినిధులు, అధికారులు, స్థానిక ప్రజలు ఉన్నారు. శ్రీకాకుళంలో కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు, విజయవాడలో హోంమంత్రి అనిత కూడా సైకిలెక్కారు. విశాఖ ఏయూ గ్రౌండ్స్‌లో నిర్వహించిన ప్రపంచ పర్యావరణ దినోత్సవ కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాల్గొన్నారు. పర్యావరణాన్ని పరిరక్షించాలంటూ మొక్కని నాటారు. తిరుమలలో గ్రీనరీ త్వరలో 90 శాతానికి చేరుకోబోతోందని ఈ సందర్భంగా సీఎం అన్నారు. విశాఖ ఏయూలో మాత్రం కేవలం 25 శాతం మాత్రమే గ్రీనరీ ఉందని.. గ్రీనరీ పెంచేలా చర్యలు తీసుకోవాలని ఏయూ వీసీకి ముఖ్యమంత్రి ఆదేశాలు జారీ చేశారు.

మొక్కలు బాగా పెంచిన వాళ్లకే వచ్చే ఎన్నికల్లో టిక్కెట్లంటూ చంద్రబాబు సరదా వ్యాఖ్యానించారు. ఆంధ్రా యూనివర్సిటీని ఆదర్శంగా తయారు చేయాలని అన్నారు. చరిత్ర గల యూనివ ర్సిటీ.. ఎంతోమంది నాయకులు, విద్యావేత్తలు, ప్రముఖులను అందించిందని తెలిపారు. నెట్ జీరో కాన్సెప్ట్‌ను ఏయూలో ప్రవేశపెడుతున్నట్లు సీఎం చెప్పారు. వాతావరణ మార్పులపై అందరూ దృష్టి సారించాలన్నారు. యూనివర్సిటీకి కావాల్సిన 100శాతం విద్యుత్ ఇక్కడి నుంచే ఉత్పత్తి చేయాలన్నారు. యూనివర్సిటీ క్యాంపస్‌లో చెట్లను పెంచాలన్నారు. పిల్లలకు ఎక్స్‌పీరియన్స్ సెంటర్లుగా యూనివర్సిటీలను మార్చాలన్నారు. ఆంధ్రా యూనివర్సిటీలో కమిటీ ఆఫ్ ప్రొఫెసర్స్‌ను పెట్టి ఇన్‌హౌస్ నాలెడ్జ్‌ని అభివృద్ధి చేయాలని అన్నారు. ఆంధ్రా యూనివర్సిటీ అన్ని ఇతర కాలేజీలను గైడ్ చేయాలన్నారు. యూనివర్సిటీ అభివృద్ధికి బ్లూ ప్రింట్ తయారుచేస్తామని తెలిపారు. యాక్షన్ ఎ÷-లాన్‌లో విద్యార్థులు భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. లెక్చరర్స్, స్టూడెంట్స్ అందరూ ఇందులో భాగస్వామ్యం కావాలన్నారు. పర్యావరణ దినోత్సవం సందర్భంగా తాను కూడా సైకిల్ మీద వెళ్తున్నట్లు ముఖ్యమంత్రి చెప్పారు. ఫొటోల కోసం కాదని.. ఒక అలవాటు కావాలనే ఉద్దేశంతోనే సైకిల్‌పై వెళ్తున్నట్లు తెలిపారు. సైకిల్ తొక్కడం వలన ఎక్సర్సైజ్, ఫిట్నెస్ రెండూ అవుతాయన్నారు. ఏపీలో 33శాతం గ్రీన్ కవర్ ఉందని.. దీన్ని 50 శాతానికి పెంచడమే లక్ష్యమన్నారు. నెట్ జీరో తీసుకురావాలని ప్రయత్నిస్తున్నా మని.. దీన్ని ఒక ఆదర్శంగా చేస్తామని సీఎం అన్నారు. నెట్ జీరో కార్యక్రమంలో భాగంగా సైకిల్‌పై నోవాటెల్‌కు ముఖ్యమంత్రి చంద్రబాబు వెళ్లారు.

# నీటి ప్రాజెక్టుల పేరుతో బిఆర్ఎస్ కోట్ల దోపిడీ

(మొదటి పేజీ తరువాయి)

జూరాల మినహా అన్ని ప్రాజెక్టులూ పెండింగ్‌లో ఉన్నాయి. ప్రాజెక్టుల నిర్మాణానికి అవసరమైన భూసేకరణ కూడా జరగలేదు. పంపులు, లిఫ్ట్ పనుల్లో అవినీతిపై మాజీ మంత్రి నాగం జనార్దన్‌రెడ్డి ఏళ్ల తరబడి పోరాడారు. జిల్లా నలుమూలలా తిరిగి ప్రాజెక్టు పనులను కొలిక్కి తెచ్చే ప్రయత్నం చేస్తున్నాం అని అన్నారు. . మేం పనులు చేపడుతుంటే వాళ్లు రాజకీయ కార్యాచరణ చేపడుతున్నారు. సాగునీరు, తాగునీటి ప్రాజెక్టులకు సంబంధించి క్షేత్రస్థాయి పర్యటన చేశా. పనులు పరిశీలించి భవిష్యత్‌లో ఎలాంటి చర్యలు చేపట్టాలనేదానిపై నిర్ణయం తీసుకుంటాం అని అన్నారు. అవాస్తవాలతో ప్రజలను మభ్యపెట్టేందుకు యత్నించారని మండిసపడ్డారు. కష్టకాలంలో పాలమూరు నుంచి కేసీఆర్‌ను ఎంపీగా గెలిపిస్తే అభివృద్ధి చేస్తారని ఆశించాం. కృష్ణా జలాలు పూర్తిగా జిల్లాలో ప్రవహించినా ఎన్నడూ ఒడిసి పట్టుకోలేదు. కేసీఆర్ సీఎం అయ్యాక పాలమూరు ప్రాజెక్టులు పూర్తిచేస్తారనుకున్నాం. ప్రాజెక్టుల గురించి ప్రశ్నిస్తే అవాస్తవాలతో ప్రజలను మభ్యపెట్టేందుకు యత్నించారని ఎద్దేవా చేశారు. పాలమూరు-రంగారెడ్డి పూర్తయితే 26 లక్షల ఎకరాలకు ఆయకట్టు వచ్చేది. రూ.27వేల కోట్లు ఖర్చు చేసి పంపులు, లిఫ్ట్ పనులు పూర్తిచేశారు. ఈ పనులతో కేసీఆర్ ఇంట్లో కనకవర్షం కురిసింది. కమీషన్ల పేరిట రూ.వేల కోట్లు కొల్లగొట్టి ఒక్క ఎకరాకూ నీళ్లివ్వలేదు. జిల్లాలో ప్రాజెక్టుల నిర్మాణానికి అవసరమైన భూసేకరణ కూడా జరగలేదు. కానీ.. ప్రాజెక్టులు పూర్తయినట్లు కేసీఆర్ ఎలా భావించారని అన్నారు. మేం అధికారంలోకి వచ్చాక ప్రాజెక్టుల కోసం రూ.22వేల కోట్లు ఖర్చు చేశాం. వీటిలో రూ.8 వేల కోట్లు ఉమ్మడి పాలమూరు జిల్లాకు ఇచ్చాం. ఈ జిల్లాలో ప్రాజెక్టులు పూర్తి కావాలంటే 4వేల ఎకరాల భూసేకరణ చేయాలి. భూసేకరణ, ఆర్ అండ్ ఆర్ చేయకుండా రిజర్వాయర్లలో నీళ్లు నింపగలమా?రెండేళ్లలో పనులు పూర్తిచేయాలని కంకణం కట్టుకుని ముందుకెళ్తున్నాం. గతంలో విపరీతంగా అప్పులు తేవడం వల్ల ఇప్పుడు ప్రాజెక్టులకు అప్పులు తెచ్చుకోలేని పరిస్థితి వచ్చింది. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుకు రూ.55వేల కోట్ల అంచనా వేసి రూ.27వేల కోట్లు మాత్రమే ఖర్చు చేశారు. 50 శాతం నిధులూ ఖర్చు పెట్టకుండా 90 శాతం పనులెలా పూర్తవుతాయి? ఉన్నదంతా దోచుకుని మమ్మల్ని దోషులుగా నిలబెడదామనే భ్రమల్లో ఉన్నారు. నాపై కోపంతో మక్తల్-నారాయణపేట-కొడంగల్ ఎత్తిపోతల పథకాన్ని కేసీఆర్ తొక్కిపెట్టారని రేవంత్ రెడ్డి అన్నారు.

# ఆసక్తికరంగా తమిళనాడు రాజకీయాలు

(మొదటి పేజీ తరువాయి)

గర్విస్తున్నానని, తన ఆలోచనలకు అనుగుణంగా ముందుకెళ్తానని స్పష్టం చేశారు. తమిళనాడు అభివృద్ధే తన ప్రథమ ప్రాధాన్యమన్నారు. అన్నామలై శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ.. మార్పు కోసమే బీజేపీలో చేరానన్నారు. రాజీనామా ఆమోదించిన బీజేపీ హైకమాండ్‌కు ధన్యవాదాలు తెలిపారు. ప్రధాని మోదీ అంటే తనకు ఎంతో గౌరవం ఉందని అన్నారు. 'తమిళనాడులో బీజేపీ ఒంటిరిగా పోటీ చేయాలని ఆశించా. 18 నెలలుగా బీజేపీతో విభేదాలు ఉన్నాయి. బీజేపీకి నేను భారంగా ఉండాలనుకోవడం లేదు. అందుకే బీజేపీకి రాజీనామా చేశా. 2025 డిసెంబర్ నెలలోనే అధిష్ఠానానికి రాజీనామా గురించి చెప్పా. అసెంబ్లీ ఎన్నికలు పూర్తయ్యే వరకు పార్టీలో ఉన్నా'అని అన్నారు. 'ఈ సమయంలో తమిళనాడుకు కొత్త పార్టీ అవసరమా అని అడిగితే.. కచ్చితంగా అవసరమే అని అన్నామలై అన్నారు. ఓ షాపునకు వెళ్లి టూత్‌పేస్టో.. బియ్యమో.. కందిపప్పో కొంటున్నపుడు పది షాపులు తిరుగుతాము. రేటు, నాణ్యత చెక్ చేసి కొంటాం. ఎందుకంటే అవి మన శరీరంలోకి పోయేవి. ఇప్పుడు ఎన్ని పార్టీలు ఉన్నా కూడా పార్టీ నాయకుడు ఎలాంటి వాడో ప్రజలు చూస్తారు. పక్కింటి వాళ్లను చూసినట్లే ప్రజలు మమ్మల్ని చూడబోతున్నారు. దూరం నుంచి ప్రజలకు అభివాదం చేసే రాజకీయాలకు మేము దూరం. కల్ట్ పాలిటిక్స్ నుంచి బయటకు రావాలి. రాజకీయాలను మారుస్తాం అంటున్నారు.. మళ్లీ అదే కల్ట్ పాలిటిక్స్ చేస్తున్నారు. కామన్ మ్యాన్ పాలిటిక్స్ ముందుకు తీసుకురావాలనుకుంటున్నా. కేవలం ముఖ్యమంత్రి కారణంగా మార్పు సాధ్యం కాదు. సర్పంచ్ దగ్గరి నుంచి ముఖ్యమంత్రి వరకు అందరూ నిబద్ధత కలిగిన వాళ్లు ఉంటేనే మార్పు సాధ్యం అవుతుందని అన్నామలై అన్నారు. ఈసందర్భంగా ప్రముఖ నటుడు రజనీకాంత్ ప్రస్తావన తెచ్చారు. తనతో చేతులు కలపమని గతంలో సూపర్‌స్టార్ అడిగారన్నారు. 2024లో తాను భాజపాలో చేరడానికి ఒకరోజు ముందు రజనీకాంత్ నాకు ఫోన్ చేశారు. ఆయన నేతృత్వం వహిస్తున్న రాజకీయ ఉద్యమంలోకి రావాలని ఆహ్వానించారు. కానీ, నేను అప్పటికే భాజపా సీనియర్ నేత బీఎల్ సంతోష్ కు మాటిచ్చా. అందుకే రజనీ ఆఫర్‌ను సున్నితంగా తిరస్కరించా. నేను రాజకీయాల్లోకి రావడానికి కారణం బీఎల్ సంతోష్ ఇచ్చిన హామీనే. నా రాజకీయ ప్రవేశంపై ఉన్న ఊహాగానాలకు ముగింపు పలికేందుకు ఈ విషయాన్ని వెల్లడిస్తున్నాను. అయితే తమిళనాడు విషయంలో నా అభిప్రాయాలు.. భాజపా నాయకత్వం అభిప్రాయాలతో సరిపోలలేదు. ఈ విభేదాలను పరిష్కరించు కునేందుకు పార్టీ అగ్రనాయకత్వంతో 18 నెలలుగా ఎన్నో చర్చలు జరిపాను. ఇంక భాజపాకు భారంగా ఉండకూడదని అనుకున్నాను' అని అన్నామలై వివరించారు. ఇకపై స్వతంత్ర రాజకీయ మార్గంలో ముందుకువెళ్తానని, తమిళనాడు రాజకీయాల్లో సరికొత్త బాటలు వేసేందుకు పోరాడతానని తెలిపారు. గత ఏడాది డిసెంబర్‌లోనే నా రాజీనామా గురించి చెప్పాను. అయితే పార్టీ పెద్దలు నన్ను ఆపారు. ఎన్నికల బాధ్యతలు నిర్వహించమని సూచించారు. ఇప్పుడు నా రాజకీయాలు సామాన్యుడి లక్ష్యంగా ఉంటాయి. వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో సొంతంగా పోటీ చేస్తాను. అప్పటివరకు అందరినీ ఏకతాటిపైకి తీసుకుని వచ్చేందుకు ప్రయత్నిస్తాను. అలాగే అన్నామలై మక్కల్ ఇయక్కమ్ పేరిట రాజకీయ ఉద్యమాన్ని ప్రారంభించారు. దానికి భారీ స్పందన వస్తోందని చెప్పారు. ఇదిలావుంటే అన్నామలై వెళ్లిపోవడం వల్ల పార్టీకి ఎలాంటి నష్టం లేదని భాజపా తమిళనాడు చీఫ్ నైనార్ నాగేంద్రన్ వెల్లడించారు. పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేసే చర్యలు కొనసాగుతాయని వెల్లడించారు.

# పర్యావరణంతో సంబంధం లేదని అనలేం

(మొదటి పేజీ తరువాయి)

భవిష్యత్తులో వర్షాలు రాకుండా ఉండే పరిస్థితి ఏర్పడుతుందని.. అందరూ నీటిని ఆదా చేయాలని సూచించారు. బోర్లు వేస్తే నీరు వచ్చే పరిస్థితులు లేవన్నారు. ప్రతి ఇంట్లో ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకోవాలని, ప్రతి ఇంట్లో మొక్కలు నాటుకోవాలని కోరారు. ఎలాస్టిక్‌ను నియంత్రించాలని అన్నారు. భూమిలో కలిసి పోయే వ్యర్థాలను వాడితే మంచిదని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్, హైదరాబాద్ కలెక్టర్ ప్రియాంక ఆలా, జీహెచ్ఎంసీ కమిషనర్ కర్ణన్, ఫారెస్ట్ డిపాటంమెంట్ అధికారులు పాల్గొన్నారు.

# పోలీసుల అదుపులో నేపాలీ గ్యాంగ్

## - మల్కాజిగిరి చోరీ కేసులో పట్టివేత

**హైదరాబాద్,జూన్ 5 :** రాష్ట్రంలో సంచలనం సృష్టించిన మల్కాజిగిరి చోరీ కేసులో నేపాలీ గ్యాంగ్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. గత నెలలో మల్కాజిగిరి పరిధిలోని రిటైర్డ్ ప్రొఫెసర్ నివాసంలో నేపాలీ ముఠా భారీ చోరీకి తెగబడింది. ఇప్పటికే ఈ కేసులో ఇద్దరు కీలక సూత్రధారులను పోలీసులు అరెస్ట్ చేశారు. తాజాగా మరో నలుగురిని పుణెలో అదుపులోకి తీసుకున్నారు. మొత్తం ఆరుగురు సభ్యులు పోలీసు కస్టడీలో ఉన్నారు. వీరిని ప్రస్తుతం పుణె నుంచి హైదరాబాద్‌కు తరలిస్తున్నట్లు మల్కాజిగిరి పోలీసులు తెలిపారు. రిటైర్డ్ ప్రొఫెసర్ ఇంట్లో రాత్రి సమయంలో చొరబడిన నేపాలీ గ్యాంగ్.. లక్షల రూపాయల విలువైన నగలు, నగదు, ఇతర వస్తువులను అపహరించింది. ఈ చోరీ హైదరాబాద్‌లో తీవ్ర చర్చనీయాంశమైంది. వెంటనే కేసు నమోదు చేసిన మల్కాజిగిరి పోలీసులు.. సీసీటీవీ ఫుటేజ్‌లు, సెల్‌ఫోన్ లొకేషన్ డేటా ఆధారంగా గ్యాంగ్‌ను ట్రాక్ చేశారు. నేపాలీ ముఠా దేశంలోని వివిధ నగరాల్లో చోరీలకు పాల్పడినట్లు పోలీసుల ప్రాథమిక దర్యాప్తులో తేలింది.

# తిరుమలలో ఎఐ ఆధారిత సేవలు భేష్

(మొదటి పేజీ తరువాయి)

దర్శనానంతరం రంగనాయకుల మండపంలో వేదపండితులు ఆయనకు వేదాశీర్వచనం అందించగా, తితిదే ఈవో ఎం.రవిచంద్ర శ్రీవారి తీర్థప్రసాదాలు, చిత్రపటాన్ని అందజేశారు. అనంతరం ఆయన ఆలయం ఎదుట మీడియాతో మాట్లాడుతూ వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో ఏర్పాటు చేసిన ఇంటిగ్రేటెడ్ కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్ (ఐసీసీసీ) ద్వారా వసతి గదుల ఆక్యుపెన్సీ వివరాలు, భక్తుల రాకపోకలు, దర్శన క్యూ లైన్లు, లడ్డూ ప్రసాదాల పంపిణీ వంటి అంశాలను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నట్లు చెప్పారు. ఈ కేంద్రం ద్వారా గదుల లభ్యత, వివిధ కంపా÷-టం÷-మెంట్లలో వేచి ఉన్న భక్తుల సంఖ్య, గంటల వారీగా తిరుమలకు చేరుకుంటున్న భక్తుల వివరాలు, లడ్డూ ప్రసాదాల పంపిణీ సమాచారం తక్షణమే అందుబాటులోకి వస్తోందని తెలిపారు. సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ సాంకేతికతను ప్రోత్సహిస్తూ రాష్ట్రాభివృద్ధికి కృషి చేస్తున్నారని కొనియాడారు. ఈ ప్రాజెక్టుకు సహకరించిన ప్రవాస భారతీయ భక్తులకు కృతజ్ఞతలు తెలియజేస్తూ, కేవలం 100 రోజుల్లోపే ఏఐ ఆధారిత వ్యవస్థను అందుబాటులోకి తీసుకువచ్చిన తితిదే అధికారులను అభినందించారు. అంతకుముందు ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని తిరుమలలో తన తల్లి పేరిట మొక్క నాటారు. ఈ కార్యక్రమం దేశవ్యాప్తంగా పర్యావరణ పరిరక్షణపై అవగాహన పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తితిదే అదనపు ఈవో సి.హెచ్. వెంకయ్య చౌదరి, సీవీఎస్వో మురళీ కృష్ణ, ఆలయ డిప్యూటీ ఈవో లోకనాథం అధికారులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ నిర్లక్ష్యంతో ప్రమాదంలో జలహక్కులు

(మొదటి పేజీ తరువాయి)

ఆరోపించారు. ఎత్తిపోతల పంపుల నిర్వహణ విషయంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన హెచ్చరికలను ప్రభుత్వం పట్టించుకోలేదని విమర్శించారు. దీంతో పంపులు దెబ్బతిని, కాళేశ్వరం, దేవాదుల ప్రాజెక్టుల నిర్వహణలో వైఫల్యం చోటుచేసుకుందని తెలిపారు. ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి హరీశ్ రావు బహిరంగ లేఖ రాశారు. తెలంగాణ జల హక్కులను కాపాడటంలో కాంగ్రెస్ ప్రభుత్వం దారుణంగా విఫలమైందని ఆరోపించారు. కృష్ణా జలాల వినియోగంలో తెలంగాణ చారిత్రక కనిష్ఠ స్థాయికి పడిపోయిందన్నారు. ఆంధ్రప్రదేశ్ 74 శాతం వినియోగిస్తుంటే.. తెలంగాణ 25 శాతానికి పరిమితమైందని లేఖలో తెలిపారు. రైతులు, తాగునీటి అవసరాలు, పరిశ్రమల భవిష్యత్తును కాంగ్రెస్ ప్రమాదంలో పడేసిందని మాజీ మంత్రి విమర్శించారు. సోలార్ ఆధారిత విద్యుత్ విధానాలు సాగునీటి రంగానికి ముప్పుగా మారాయని లేఖలో స్పష్టం చేశారు. అందుకే రైతు డిస్కం ప్రతిపాదనను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులకు 24 గంటల నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయాలన్నారు. కాళేశ్వరం, దేవాదుల ప్రాజెక్టుల నిర్వహణకు తగిన నిధులు కేటాయించాలని అన్నారు. తెలంగాణ భవిష్యత్తును ప్రశ్నార్థకం చేయకుండా జల హక్కులను సమర్థంగా కాపాడాలని హరీశ్ రావు లేఖలో పేర్కొన్నారు.

# నిధులు,నియామకాలు, నీళ్లలో వైఫల్యం

(మొదటి పేజీ తరువాయి)


కాంగ్రెస్ ప్రభుత్వం.. అవినీతి, నిర్లక్ష్యంతో పాలన సాగిస్తోందని వ్యాఖ్యానించారు. రైతు రుణమాఫీ హామీ పూర్తిగా అమలు కాలేదని తెలిపారు. తెలంగాణ అభివృద్ధికి 'డబుల్ ఇంజిన్ సర్కార్' అవసరమని వెల్లడించారు. 2014 తర్వాత దేశంలో సంక్షేమం, అభివృద్ధి సమన్వయంతో ముందుకు సాగుతోందని రాంచందర్‌రావు అన్నారు. బీజేపీ కార్యకర్తలు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, సోషల్ మీడియా వంటి ఆధునిక సాంకేతికతను వినియోగించుకోవాలని సూచించారు. సాంకేతికతతో పాటు ప్రజలతో ప్రత్యక్ష సంబంధాలు కొనసాగించాలన్నారు. శిక్షణా తరగతుల్లో చర్చించిన 12 అంశాలను ప్రజలకు క్షుణ్ణంగా వివరించాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు, బీజేపీ సిద్ధాంతాలను ప్రజలకు చేరవేయాలని నేతలకు రాంచందర్‌రావు సూచించారు.

# కామారెడ్డి జిల్లాలో తీవ్ర విషాదం

**కామారెడ్డి,జూన్ 5** కామారెడ్డి జిల్లాలో విషాదం చోటుచేసుకుంది. మంజీరా నదిలో స్నానానికి దిగిన నలుగురు ప్రమాదవశాత్తు నీట మునిగి గల్లంతయ్యారు. స్థానికులు గాలింపు చేపట్టగా.. ముగ్గురి మృతదేహాలు లభ్యమయ్యాయి. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. పిట్లం మండలం మంగల్ కిష్టాపూర్ గ్రామానికి చెందిన కొంతమంది బాన్సువాడ మండలం బుడిమి శివారులోని మంజీరా నది వద్ద ఎల్లమ్మ తల్లికి మొక్కులు చెల్లించుకునేందుకు వచ్చారు. వీరిలో భానుప్రసాద్, అనిత, పావని , శివాని నదిలో స్నానానికి దిగారు. ఈ క్రమంలో నదిలో నలుగురూ గల్లంతయ్యారు. స్థానికులు గాలింపు చేపట్టి భానుప్రసాద్‌ను రక్షించారు. మిగిలిన ముగ్గురి మృతదేహాలు లభ్యమయ్యాయి. మంజీరా నదిలో ఈతకు వెళ్లి నలుగురు చిన్నారులు నీట మునిగి మృత్యువాత పడ్డారు. బొల్లాక్‌పల్లి సమీపంలోని మంజీరా నదిలో అనిత, పావని, శ్రీవాణి, భాను ఈతకు దిగారు. వీరంతా నదిలో ఊబిలో చిక్కుకుపోయారు. ఈ విషయాన్ని గమనించిన సమీపంలోని ఒక మహిళ వారిని రక్షించే ప్రయత్నం చేసి తీవ్రంగా గాయపడింది. స్థానికులు వెంటనే ఆమెను రక్షించారు. అలాగే ఊబిలో చిక్కుకున్న మృతదేహాలను స్థానికుల సహాయంతో బయటకు తీశారు. ఈ ఘటనపై సమాచారం అందుకున్న పోలీసులు బొల్లాక్‌పల్లికి చేరుకున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. శుక్రవారం బాన్సువాడ మండలం బుడిమి గ్రామం వద్ద ఎల్లమ్మ వేడుక ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో ఆ గ్రామానికి చెందిన పలు కుటుంబాలు పాల్గొన్నాయి. ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు వేడుక జరిగింది. అనంతరం భోజనాలు చేసిన తర్వాత నలుగురు చిన్నారులు మంజీరా నదిలో ఈత కొట్టేందుకు వెళ్లి.. ఊబిలో చిక్కుకుని మరణించారని పోలీసులు చెప్పారు. వీరంతా 10 ఏళ్ల లోపు వారేనని తెలిపారు. చిన్నారుల మృతితో వారి తల్లిదండ్రులతోపాటు బంధువుల రోదనలు మిన్నంటాయి.

# క్యూర్ పరిధిలో లక్ష ఇళ్ల నిర్మాణం

## ● ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంపై సమీక్షలో పొంగులేటి



**హైదరాబాద్,జూన్ 5 :** కోట్ల రూపాయిల విలువైన ప్రభుత్వ భూముల్లో పేదలకు ఇందిరమ్మ ఇళ్లు నిర్మిస్తామని గృహ నిర్మాణ, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడించారు. క్యూర్ పరిధిలో ఎల్ఐజీ, ఎంఐజీ వర్గాలకు లక్ష ఇళ్ల నిర్మాణం చేపడతామన్నారు. శుక్రవారం హైదరాబాద్‌లోని సచివాలయంలో క్యూర్ పరిధిలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంపై ఉన్నతాధికారులతో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ.. మహిళలకు ఇంటి స్థలంలో యాజమాన్య హక్కులు కల్పిస్తామన్నారు. 2026-27 ఆర్థిక సంవత్సరంలో మొత్తం 3.50 లక్షల ఇళ్లకు పరిపాలనా అనుమతులు ఇస్తామని పేర్కొన్నారు. క్యూర్ పరిధిలో లక్ష ఇళ్లు, ఇతర ప్రాంతాల్లో 2.50 లక్షల ఇళ్లు నిర్మిస్తామని వివరించారు. ఖాళీగా ఉన్న డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల విధానంపై ఈ సందర్భంగా మంత్రి విమర్శించారు. పేదల సంక్షేమం కోసం విలువైన ప్రభుత్వ భూముల వినియోగిస్తామని చెప్పారు. కనీసం 400 చదరపు అడుగుల విస్తీర్ణంతో ఇళ్ల నిర్మాణం చేపడతామని తెలిపారు. పేదలకు గౌరవప్రదమైన జీవితమే లక్ష్యంగా తమ ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని మంత్రి పొంగులేటి స్పష్టం చేశారు.

# ఆపదలో ఆదుకునే 108 మీ సేవలు మరువలేనివి



**ములుగు జిల్లా ప్రతినిధి జూన్ 05 (పీపుల్స్ న్యూస్)**
వెంకటాపూర్ 108ములుగు మండలం బాణాలపల్లి గ్రామానికి చెందిన తాటి రాజేశ్వరి తీవ్రమైన విరోచనాలు వాంతులు కాగా భర్త సారయ్య 108 కి కాల్ చేసిన వెంటనే వెంకటాపూర్ 108 అంబులెన్స్ సిబ్బంది పైలెట్ సారంగం ఈఎంటి ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ డి రాజ్ కుమార్ వెంటనే స్పందించి హుటాహుటిన బాణాలపల్లి గ్రామానికి వెళ్లి రాజేశ్వరి పరిస్థితిని గమనించిన ఏంటి రాజకుమార్ వెంటనే అవసరమైన గ్లూకోస్ బాటిల్స్ ఎక్కించి ములుగు ఏరియా హాస్పిటల్ కి తరలించి అడ్మిషన్ చేయడం జరిగింది గ్రామస్తులు కుటుంబ సభ్యులు 108 వెంకటాపూర్ సిబ్బందిని అభినందించడం జరిగింది

# తెలంగాణ రాష్ట్ర చేయూత

- **ఆసరా పింఛన్ లబ్ధిదారులకు తప్పని సరి**
- **బయోమెట్రిక్ ఢ ఈ-కేవైసీ ధృవీకరణకు జూన్ 10 వరకు మాత్రమే గడువు**

**బాలానగర్ జూన్ 06 ( పీపుల్స్ న్యూస్)**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న చేయూత మరియు ఆసరా పింఛన్ లబ్ధిదారులు తప్పనిసరిగా బయోమెట్రిక్ ధృవీకరణ మరియు ఈ-కేవైసీ (వ-ఖ్జ) ప్రక్రియను పూర్తి చేయాలని మాజీ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. బాలానగర్ డివిజన్ పరిధిలోని లబ్ధిదారుల సౌకర్యార్థం లిబాలానగర్ వార్డ్ కార్యాలయం (బాలానగర్ ఈ-సేవ భవనం) లో ఈ ధృవీకరణ ప్రక్రియ కొనసా గుతోందని తెలిపారు. ఈ కార్యక్రమానికి జూన్ 10వ తేదీ చివరి గడువుగా నిర్ణయించినందున, అర్హులైన ప్రతి ఒక్క లబ్ధిదారుడు వెంటనే హాజరై తమ ధృవీకరణ పూర్తి చేసు కోవాలని కోరారు.



ధృవీకరణ ఎందుకు అవసరం? ఎందుకంటే పింఛన్ పొందుతున్న లబ్ధిదారుడు జీవించి ఉన్నారనే విషయాన్ని నిర్ధారించేందుకు. మరణించిన వారి పేర్లను జాబితా నుంచి తొలగించేందుకు. అనర్హులైన వ్యక్తుల ఖాతాలను గుర్తించి రద్దు చేసేందుకు. అర్హులైన లబ్ధిదారులకు పింఛన్ చెల్లింపులు ఎలాంటి ఆటంకం లేకుండా కొనసాగించేందుకు. ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలులో పారదర్శకతను పెంచేందుకు. లబ్ధిదారులకు సూచనలు చేశారు. పింఛన్ చెల్లింపులు నిలిచిపోకుండా ఉండాలంటే ప్రతి లబ్ధిదారుడు తమ ఆధార్ వివరాలతో పాటు అవసరమైన పత్రా లను తీసుకొని జూన్ 10లోపు బాలానగర్ ఈ-సేవ భవనంలోని వార్డ్ కార్యాలయాన్ని సందర్శించి బయోమెట్రిక్ మరియు ఈ-కేవైసీ ధృవీకరణ పూర్తి చేసుకోవాలని సూ చించారు. “అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని, చివరి తేదీ వరకు వేచి చూడకుండా వెంటనే ధృవీకరణ పూర్తి చేసుకోవాలి. పింఛన్ చెల్లింపులు నిరంతరాయంగా కొనసాగేందుకు ఇది అత్యంత కీలకమైన ప్రక్రియ” అని మాజీ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి తెలిపారు

# రాష్ట్రవ్యాప్తంగా 3 రోజుల పాటు భారీ వర్షాలు - పలు జిల్లాలకు హెచ్చరికలు జారీ



**హైదరాబాద్ :** రాష్ట్రంలో మూడు రోజుల పాటు ఉరుములు, మెరుపులు, ఈదురు గాలులతో కూడిన భారీ వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం ప్రకటించింది. గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులు వీచే అవకాశం ఉన్నట్లు తెలిపింది. ఇవాళ రంగారెడ్డి, సంగారెడ్డి, వికారాబాద్, నాగర్ కర్నూల్, మహబూబ్?నగర్ జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు వెల్లడించింది. ఈ జిల్లాలకు ఎల్లో హెచ్చరికలను జారీ చేసింది.

శనివారం (రేపు) నల్గొండ, సూర్యాపేట, వరంగల్, హనుమకొండ, నాగర్?కర్నూల్ జిల్లాలకు భారీ వర్ష సూచన చేసింది. రాష్ట్రంలోని మిగతా అనేక ప్రాంతాల్లో తేలిక పాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. వర్షాల కారణంగా రాష్ట్రంలో రానున్న నాలుగు రోజుల్లో క్రమంగా రెండు నుండి మూడు డిగ్రీల ఎండ తగ్గే అవకాశం ఉన్నట్లు పేర్కొంది. గరిష్ఠ ఉష్ణోగ్రతల నుంచి కాస్త ఉపశమనం లభించనున్నట్లు ప్రకటించింది.

నేటి వర్షపాతం ఇలా : నేడు హైదరాబాద్, జనగామ, వరంగల్, ములుగు, పెద్దపల్లి జిల్లాల్లో తేలిక పాటి వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు వాతావరణ శాఖ పేర్కొంది. జయశంకర్ భూపాలపల్లి, జోగులాంబ గద్వాల, మంచిర్యాల జిల్లాల్లో తేలిక పాటి వర్షాలు కురవనున్నట్లు తెలిపింది. భద్రాద్రి, ఖమ్మం, మహబూబాబాద్, ఉమ్మడి మహబూబ్‌నగర్, ఉమ్మడి నల్గొండ జిల్లాల్లో మోస్తరు వర్షాలు కురవనున్నాయని వెల్లడించింది. పలు జిల్లాల్లో గంటకు 40-60 కి.మీ. వేగంతో ఈదురు గాలులు వీచే అవకాశం ఉన్నట్లు తెలిపింది.

# నేడు శనివారం బూర్గుపేట గ్రామంలో ప్రజా దర్బార్ కార్యక్రమం

- **జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు**

**ములుగు జిల్లా ప్రతినిధి జూన్ 05( పీపుల్స్ న్యూస్)**
రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క ఆదేశాల మేరకు ప్రజల సమస్యలను స్థానికంగానే తెలుసుకొని పరిష్కరించే విధంగా గ్రామాలలో ఏర్పాటు చేస్తున్న ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.వెంకటాపూర్ మండలం బూర్గుపేట గ్రామంలో ఆశ్రమ పాఠశాలలో శనివారం ఉదయం 8:30 గంటలకు,రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క ఆధ్వర్యంలో ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నేరుగా ప్రజల సమస్యలను తెలుసుకుని వాటికి పరిష్కార మార్గం చూపడానికి



రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క సమక్షంలో వెంకటాపూర్ మండలంలోని బూర్గుపేట గ్రామంలో ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని, రెండు గ్రామాల పరిధిలోని ఫిర్యాదుదారులు తమ స్థానిక సమస్యలు, ప్రభుత్వ పథకాలకు సంబంధించిన విన్నపాలను ఈ సందర్భంగా అధికారుల దృష్టికి తీసుకురావచ్చని ఆయన తెలిపారు.ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని, తమ సమస్యలపై దరఖాస్తులను అందజేయాలని ఈ సందర్భంగా ఆయన కోరారు.ప్రజా దర్బార్ కార్యక్రమానికి వచ్చే అర్జీదారులకు అన్ని మౌలిక వసతులు ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.జిల్లా ఎస్పీ, డీఎఫ్ఓ, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు, ఆర్డీఓ, అన్ని శాఖల జిల్లా అధికారులు, అన్ని శాఖల ఇంజనీరింగ్ ఉన్నత అధికారులు, సంబంధిత మండలాల తహసీల్దార్లు, ఎంపీడీఓలు, ఎంపీఓలు తప్పనిసరిగా హాజరు కావాలని ప్రకటనలో ఆయన పేర్కొన్నారు.

# ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ప్రత్యేక ప్రజా దర్బార్ కార్యక్రమాలు

- **మహిళల ఆర్థిక పురోగతికి కొత్త అవకాశాలు కల్పిస్తాం**
- **రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క**

**(తాడ్వాయి )ములుగు జిల్లా ప్రతినిధి జూన్ 05 ( పీపుల్స్ న్యూస్)**
ప్రజల సమస్యలను పరిష్కరించడమే లక్ష్యంగా ప్రజా దర్బార్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, ఏజెన్సీ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధికి అధిక ప్రాధాన్యతతో ప్రణాళికలు రూపొందిస్తున్నామని, మహిళల ఆర్థిక పురోగతికి కొత్త అవకాశాలు సృష్టిస్తున్నామని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు.99 రోజుల ప్రజాపాలన--ప్రగతి ప్రణాళికలో భాగంగా శుక్రవారం ములుగు జిల్లా తాడ్వాయి మండలం పోచాపూర్ గ్రామంలోని ఆశ్రమ పాఠశాలలో ఏర్పాటు చేసిన ప్రత్యేక ప్రజా దర్బార్ కార్యక్రమంలో బిట్టుపల్లి,బంధాల,పోచాపూర్,నర్సాపూర్ పి.ఎల్., బొల్లెపల్లి గ్రామాల ప్రజల నుంచి, లింగాల గ్రామపంచాయతీ ఆవరణలో ఏర్పాటు చేసిన ప్రత్యేక ప్రజా దర్బార్ కార్యక్రమంలో ఒడ్డుగూడెం, లింగాల, బోటి లింగాల, లవ్వల, కోడిశాల గ్రామాల ప్రజల నుంచి మంత్రి దనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావుతో కలిసి దరఖాస్తులను స్వీకరించారు.ఈ సందర్భంగా మంత్రి దనసరి అనసూయ సీతక్క మాట్లాడుతూ, ఏజెన్సీ ప్రాంతాల సమగ్ర అభివృద్ధికి ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. పోచాపూర్--నర్సాపూర్-అల్లిగూడెం రహదారి అభివృద్ధితో పాటు పలు అంతర్గత రహదారుల నిర్మాణ పనులు చేపట్టినట్లు తెలిపారు. గ్రామాల్లో మౌలిక సదుపాయాలు మెరుగుపడేలా చెక్‌డ్యామ్‌లు, రహదారులు, వంతెనల నిర్మాణాలకు ప్రాధాన్యత ఇస్తున్నామని పేర్కొన్నారు. గతంలో అటవీ అనుమతుల కారణంగా పెండింగ్‌లో ఉన్న రహదారి పనులకు అవసరమైన అన్ని అనుమతులు సాధించి పనులను వేగవంతం చేసినట్లు తెలిపారు. రైతులకు రెండు పంటలకు సాగునీరు అందించాలనే లక్ష్యంతో వాగులు, చెరువుల అభివృద్ధికి సుమారు రూ.70 నుంచి రూ.80 కోట్ల అంచనాలతో ప్రతిపాదనలు సిద్ధం చేసినట్లు తెలిపారు. విద్యుత్ సమస్యల పరిష్కారానికి లింగాల ప్రాంతంలో నూతన సబ్‌స్టేషన్ మంజూరు చేసి త్వరలోనే పనులు ప్రారంభిస్తామని చెప్పారు.ప్రజా దర్బార్‌లో అందిన ప్రతి దరఖాస్తును పరిశీలించి సాధ్యమైనంత త్వరగా పరిష్కారం చూపిస్తామని హామీ ఇచ్చారు. మహిళల ఆర్థిక సాధికారతకు ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని, మూడు జిల్లాల సరిహద్దు ప్రాంతమైన ఈ ప్రాంతంలో మహిళా సంఘాలకు ఉపాధి కల్పించే కేంద్రాల ఏర్పాటు అవకాశాలను పరిశీలిస్తున్నామని తెలిపారు. ఆర్ఓఎఫ్ఆర్ భూముల విషయంలో అర్హులైన రైతుల సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ప్రజలు తమ సమస్యలను నిర్భయంగా అధికారుల దృష్టికి తీసుకురావాలని, అభివృద్ధి ఫలాలు ప్రతి కుటుంబానికి



చేరేలా ప్రభుత్వం కృషి చేస్తోందని అన్నారు.గిరిజన, గ్రామీణ ప్రాంతాల మహిళలు స్వయం ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా ఎదగాలని సూచించారు. మహిళా సంఘాల ద్వారా చేపలు, పచ్చళ్లు తదితర ఉత్పత్తుల విక్రయాలకు ప్రభుత్వం ఆర్థిక సహాయం, శిక్షణ అందిస్తోందని తెలిపారు. అడవి ప్రాంతాల్లో లభించే వనరులను ఆదాయ మార్గాలుగా మలచుకుని కుటుంబ ఆర్థికాభివృద్ధికి తోడ్పడాలని పిలుపునిచ్చారు.ములుగు నియోజకవర్గంలో ఇప్పటికే 5 వేలకుపైగా ఇందిరమ్మ ఇళ్లు మంజూరయ్యాయని, రెండో విడతలో మరో 2 వేల ఇళ్లను కూడా ప్రభుత్వం మంజూరు చేయనున్నట్లు తెలిపారు. గిరిజన ప్రాంతాల్లో గృహ అవసరాలు అధికంగా ఉన్నందున ఐటీడీఏ పరిధిలో మరిన్ని ఇళ్లు మంజూరు చేసేందుకు ముఖ్యమంత్రి చర్యలు తీసుకుంటున్నారని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ఇందిరమ్మ ఇళ్లు, పింఛన్లు, రేషన్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.
ఆర్ఓఎఫ్ఆర్ పట్టాలు కలిగిన రైతులకు సాగునీటి అవసరాల కోసం బోర్లకు అనుమతులు కల్పించే అంశాన్ని పరిశీలిస్తున్నామని తెలిపారు. గ్రామాల్లో తాగునీటి సమస్యలు పరిష్కరించేందుకు సర్పంచులకు తగిన అధికారాలు కల్పించామని అన్నారు. గతంలో రవాణా సౌకర్యాలు లేని గ్రామాలకు ప్రస్తుతం మెరుగైన రహదారి సదుపాయాలు కల్పిస్తున్నామని, పోచాపూర్--అల్లిగూడెం--నర్సాపూర్ మార్గంలో చేపట్టిన రహదారి అభివృద్ధి పనులు ఇందుకు నిదర్శనమని తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు మాట్లాడుతూ, ప్రతి సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమానికి దూర ప్రాంతాల ప్రజలు రావాల్సి వస్తుండటంతో రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు గ్రామాలకు చేరువగా ప్రజా దర్బార్ కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని తెలిపారు. రెండు లేదా మూడు గ్రామపంచాయతీలను సమూహంగా తీసుకుని ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం ద్వారా ప్రజలకు మరింత సౌలభ్యం కల్పిస్తున్నామని పేర్కొన్నారు. ప్రజలు తమ సమస్యలు, వినతులను అధికారులకు తెలియజేసి దరఖాస్తులు సమర్పించాలని, వాటి పరిష్కారానికి జిల్లా యంత్రాంగం కట్టుబడి పనిచేస్తుందని స్పష్టం చేశారు.
మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం అమలుపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. నిబంధనల ప్రకారం మొత్తం నిధుల్లో 60 శాతం కూలీల వేతనాలకు, 40 శాతం నిర్మాణ సామాగ్రికి కేటాయించబడతాయని తెలిపారు. గ్రామాల్లో కూలీలు ఉపాధి హామీ పనుల్లో అధికంగా పాల్గొని లేబర్ కాంపోనెంట్ శాతాన్ని పెంచితేనే మెటీరియల్ కాంపోనెంట్ కింద అదనపు నిధులు మంజూరవుతాయని పేర్కొన్నారు. ఈ అదనపు నిధుల ద్వారా గ్రామాల్లో శాశ్వత మౌలిక వసతుల అభివృద్ధికి ఉపయోగపడే సీసీ రోడ్లు, గ్రామపంచాయతీ భవనాలు, వీఓ భవనాలు తదితర నిర్మాణాలను చేపట్టేందుకు అవకాశం కలుగుతుందన్నారు.
ఈ సందర్భంగా ఐటీడీఏ పీఓ లెనిన్ వత్సల్ టోప్పో మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాల ఫలాలు ప్రజలకు చేరేలా అధికారులు కృషి చేస్తున్నారని తెలిపారు. ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని పరిష్కరించేందుకు ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని అన్నారు. గ్రామస్థులు తమకు ఉన్న సమస్యలు, ఫిర్యాదులను లిఖితపూర్వకంగా అందజేస్తే ఐటీడీఏ పరిధిలో సాధ్యమైనంత త్వరగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.అంతకుముందు తాడ్వాయి మండలం బందాల గ్రామంలో రూ.10 లక్షల నిధులతో నిర్మించిన అంతర్గత రహదారిని, రూ.20 లక్షల నిధులతో నిర్మించిన గ్రామపంచాయతీ భవనాన్ని, బొల్లెపల్లి నుంచి పోచాపూర్ వరకు రూ.5 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టిన బీటీ రహదారి నిర్మాణ 2 పనులను, పోచాపూర్ గ్రామం నుంచి అల్లిగూడెం వయా నర్సాపూర్ వరకు రూ.6 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టిన బీటీ రహదారి నిర్మాణ 3 పనులను రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావుతో కలిసి ప్రారంభించారు. అనంతరం తాడ్వాయి మండలంలోని వివిధ గ్రామాల లబ్ధిదారులకు 20 కల్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్, డీఎఫ్ఓ వికాస్ మీనా,అదనపు కలెక్టర్లు సి.హెచ్. మహేందర్ జి.,సంపత్ రావు, మార్కెట్ కమిటీ చైర్పర్సన్ రేగ కళ్యాణి, పంచాయతీరాజ్ డైరెక్టర్ బైరెడ్డి భగవాన్ రెడ్డి, స్థానిక ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులు, తహసీల్దార్లు, ఎంపీడీవోలు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# రాజ్యసభ సభ్యుడి అభ్యర్థి గా ఎంపికైన పవన్ ఖేరాకు అభినందనల వెల్లువ

**-- రాజ్యసభ సభ్యుడి అభ్యర్థి గా ఎంపికైన పవన్ ఖేరాకు అభినందనల వెల్లువ....**

**బాలానగర్ జూన్ 06 ( పీపుల్స్ న్యూస్)**
భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ మీడియా, పబ్లిసిటీ విభాగం చైర్మన్, పార్టీ జాతీయ అధికార ప్రతినిధి పవన్ ఖేరాను కర్ణాటక రాష్ట్రం నుంచి రాజ్యసభ సభ్యునిగా నామినేట్ చేయడంపై కాంగ్రెస్ శ్రేణుల్లో ఆనందోత్సాహాలు వ్యక్తమవుతున్నాయి. ఈ సందర్భంగా పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో, జాతీయ స్థాయిలో కాంగ్రెస్ పార్టీ గొంతుకగా సమర్థవంతంగా పనిచేస్తున్న పవన్ ఖేరాకి ఈ అవకాశం లభించడం పట్ల ఎ-బ్లాక్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు రమాదేవి, నాయకులు,



కార్యకర్తలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ప్రజాస్వామ్య విలువలు, రాజ్యాంగ పరిరక్షణ, సామాజిక న్యాయం అంశాలపై ఆయన చేసిన కృషికి గుర్తింపుగానే కాంగ్రెస్ అధిష్ఠానం ఈ కీలక బాధ్యతను అప్పగించిందని పార్టీ వర్గాలు పేర్కొంటున్నాయి.
ఈ సందర్భంగా పలువురు కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పవన్ ఖేరాకి హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తూ, రాజ్యసభలో ప్రజల సమస్యలను సమర్థవంతంగా ప్రస్తావించి దేశాభివృద్ధికి విశేష సేవలు అందించాలని రమాదేవి ఆకాంక్షించారు. “రాజ్యసభ సభ్యునిగా ఎంపికైన పవన్ ఖేరాకి హృదయపూర్వక అభినందనలు. మీ అనుభవం, నాయకత్వం, ప్రజాసేవా దృక్పథంతో దేశ ప్రజల ఆకాంక్షలకు మరింత బలమైన స్వరం అందించాలని కోరుకుంటూ భవిష్యత్ కార్యాచరణకు శుభాకాంక్షలు తెలిపారు

# రాంనగర్ బ్రిడ్జి వద్ద నిబంధనల ఉల్లంఘన..

**- గోదావరి ముంపుతో ప్రమాదం:**

**- ములుగు జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు**





ములుగు జిల్లా ప్రతినిధి జూన్ 05 ( పీపుల్స్ న్యూస్)
ములుగు జిల్లా ఏటూరు నాగారం (రాంనగర్ బ్రిడ్జి)గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కేసీఆర్ గారు అత్యంత నాణ్యతతో నిర్మించిన రాంనగర్ బ్రిడ్జి పనులను కాంగ్రెస్ ప్రభుత్వం అశాస్త్రీయంగా చేపడుతోందని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబుగారు మండిపడ్డారు.బ్రిడ్జి వద్దే నిర్వహించిన ప్రెస్ మీట్లో ఆయన మాట్లాడుతూనిబంధనల ఉల్లంఘన మూడేళ్ల క్రితం కేసీఆర్ నిర్మించిన ఈ బ్రిడ్జికి, మురుము పోయాల్సిన సరైన ప్రదేశంలో కాకుండా అడ్డగోలుగా మట్టి పోస్తూ నాణ్యతను దెబ్బతీస్తున్నారు. దీనివల్ల బ్రిడ్జి కుంగిపోయే ప్రమాదం ఉంది.బిగోదావరి ముంపు ముప్పు ఈ ప్రాంతం గోదావరి ముంపునకు గురయ్యే అవకాశం ఉంది. వరదలు వచ్చినప్పుడు ఈ మట్టి కొట్టుకుపోయి బ్రిడ్జి పునాదులు బలహీనపడతాయి.బిస్థానిక మంత్రి సీతక్క ఈ అక్రమ, అశాస్త్రీయ పనులపై ఎందుకు మౌనంగా ఉంటున్నారో, ప్రజాధనం వృధా అవుతుంటే ఎందుకు పట్టించుకోవడం లేదో సమాధానం చెప్పాలి.బిరైతుల ఆవేదన ఒకపక్క బ్రిడ్జి పనుల్లో లోపాలు ఉంటే, మరోపక్క కొనుగోలు కేంద్రాల్లో రైతులు పోసిన ధాన్యం సకాలంలో కొనకపోవడం వల్ల వర్షానికి తడిసిపోతోంది. కనీస రక్షణ చర్యలు లేక అన్నదాతలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.బి.బ్రిడ్జి వద్ద అడ్డగోలుగా మట్టి పోసే పనులను తక్షణమే నిలిపివేసి, శాస్త్రీయంగా పనులు చేయాలి.బిబితదితర కొనుగోలు కేంద్రాల్లో తడిసిపోతున్న ధాన్యాన్ని ప్రభుత్వం వెంటనే తూకం వేసి రైతులను ఆదుకోవాలి లేనిపక్షంలో ములుగు జిల్లా బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రజలు, రైతులతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.

# పోక్సో కేసులో నిందితుడికి 20 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష.

హైదరాబాద్ కమిషనరేట్ , క్రైమ్ బ్యూరో జూన్ 5 (పీపుల్స్ న్యూస్) :
బాలల రక్షణ, త్వరితగతిన న్యాయం అందించే దిశగా పహాడీషరీఫ్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఒక కీలక పోక్సో కేసులో నిందితునికి శిక్ష పడేలా చేయడంలో పోలీసులు ఘన విజయం సాధించారు. ఎల్.బి. నగర్ లోని రంగారెడ్డి జిల్లా రేప్ , పోక్సో చట్టం కేసుల వేగవంతమైన విచారణ, పరిష్కారం కొరకు ఏర్పాటు చేసిన ఫాస్ట్ ట్రాక్ స్పెషల్ కోర్టు న్యాయమూర్తి ఎమ్.కె. పద్మావతి శుక్రవారం నిందితుడిని దోషిగా ప్రకటిస్తూ సంచలన తీర్పునిచ్చారు. వివరాల ప్రకారం ...... కర్ణాటక రాష్ట్రం, బీదర్ జిల్లా, బసవకల్యాణ్ తాలూకా, రాజోలా గ్రామానికి చెందిన రాజేంద్ర, (35) శ్రీరామ్ నగర్ కాలనీలో అద్దెకు ఉంటున్నాడు. అయితే పహాడీషరీఫ్ పోలీస్ స్టేషన్లో క్రైమ్ నెం. 96/2023 కింద ఐపిసి సెక్షన్లు 366, 344, 376(2)(అ) మరియు పోక్సో (గాజుగూ) చట్టంలోని సెక్షన్ 5 రీడ్ విత్ సెక్షన్ 6 కింద ఈ కేసు నమోదైంది. సెషన్స్ కేస్ (ా.జ. చీశీ. 125/2024) గా జరిగిన సుదీర్ఘ విచారణ అనంతరం నిందితుడిపై మోపబడిన అన్ని నేరారోపణలు నిజమని న్యాయస్థానం నిర్ధారించింది. నేరతీవ్రతను పరిగణనలోకి తీసుకున్న న్యాయమూర్తి నిందితుడికి 20 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష విధిస్తూ తీర్పు చెప్పారు. దీనితో పాటు ?20,000/- జరిమానా విధించారు. అలాగే, బాధితురాలి పునరావాసం కోసం ?3,00,000/- విక్టిమ్ కాంపెన్సేషన్ (పరిహారం) అందజేయాలని కోర్టు ఆదేశించింది. ఈ కేసులో నిందితునికి కఠిన శిక్ష పడేలా చేయడంలో అత్యంత ప్రతిభ కనబరిచిన దర్యాప్తు అధికారి, అప్పటి మహేశ్వరం ఏసీపీ (ప్రస్తుతం ఏసీబీ, హైదరాబాద్ లో విధులు నిర్వహిస్తున్నారు) పి. లక్ష్మీకాంత్ రెడ్డి ని, కోర్టులో పటిష్టంగా వాదనలు వినిపించిన అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్లు శోభా రాణి , పి. సత్యనారాయణ ని ప్రత్యేకంగా అభినందించారు. వీరితో పాటు సాక్షులను సకాలంలో కోర్టులో ప్రవేశపెట్టడం, వారెంట్లు , సమ్మన్లు అమలు చేయడంలో కీలక పాత్ర పోషించిన కోర్టు డ్యూటీ ఆఫీసర్లు ఇ. వెంకటేష్ , వివేక్ రెడ్డి , జి. హరిచందన, సమ్మన్స్ ఎగ్జిక్యూషన్ ఆఫీసర్ నరసింహ, వారెంట్ ఎగ్జిక్యూషన్ ఆఫీసర్లు ఎస్. శ్రీరాములు , జి. రవీందర్, బ్రీఫింగ్ ఆఫీసర్ పి. శోభ , లైజన్ ఆఫీసర్ జి. మహేందర్ ల సమష్టి కృషిని , అంకితభావాన్ని ఉన్నతాధికారులు కొనియాడారు.ద



# మీనాక్షి నటరాజన్ రాజ్యసభ అభ్యర్థిత్వం

**◆ కాంగ్రెస్ శ్రేణుల్లో హర్షం**

**ఏఐసీసీ నాయకత్వానికి కృతజ్ఞతలు**

**◆ మీనాక్షి నటరాజన్‌కు శుభాకాంక్షలు తెలిపిన మదన్ మోహన్**



బాలానగర్ జూన్ 06 ( పీపుల్స్ న్యూస్)
మధ్యప్రదేశ్ రాష్ట్రం నుండి రాజ్యసభ అభ్యర్థిగా తెలంగాణ రాష్ట్ర ఎఐసీసీ పర్యవేక్షకులు, రాజీవ్ గాంధీ సంఘటన్ అభియాన్ జాతీయ అధ్యక్షురాలు మీనాక్షి నటరాజన్ ను ఎంపిక చేయడంపై కాంగ్రెస్ శ్రేణుల్లో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. ఈ సందర్భంగా మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి మదన్ మోహన్ ఎఐసీసీ నాయకత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.రాజ్యసభ అభ్యర్థిగా మీనాక్షి నటరాజన్ ను ప్రకటించిన మల్లికార్జున ఖర్గే, లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ, రాజ్యసభ సభ్యురాలు సోనియా గాంధీ, ఎఐసీసీ ప్రధాన కార్యదర్శి కే.సి. వేణుగోపాల్ లకు ఆయన హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.ఈ సందర్భంగా మదన్ మోహన్ మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి పనిచేస్తూ ప్రజా సమస్యల పరిష్కారానికి అంకితభావంతో సేవలందిస్తున్న మీనాక్షి నటరాజన్ కి రాజ్యసభ అభ్యర్థిత్వం దక్కడం పార్టీ కార్యకర్తలకు, నాయకులకు ఎంతో సంతోషాన్ని కలిగించిందన్నారు. ఆమెకు ఉన్న రాజకీయ అనుభవం, ప్రజా సమస్యలపై ఉన్న అవగాహన, పార్టీ పట్ల ఉన్న నిబద్ధత రాజ్యసభలో కాంగ్రెస్ పార్టీ గొంతుకను మరింత బలంగా వినిపించేలా చేస్తాయని విశ్వాసం వ్యక్తం చేశారు. దేశ ప్రజలు ఎదుర్కొంటున్న నిరుద్యోగం, ధరల పెరుగుదల, రైతుల సమస్యలు, మహిళల భద్రత, సామాజిక న్యాయం వంటి అనేక కీలక అంశాలను రాజ్యసభ వేదికగా సమర్థవంతంగా ప్రస్తావించి, కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకు రావడంలో మీనాక్షి నటరాజన్ కీలక పాత్ర పోషిస్తారని ఆయన పేర్కొన్నారు. అలాగే కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టే ప్రజా సంక్షేమ కార్యక్రమాలు, సామాజిక న్యాయ విధానాలకు ఆమె బలమైన మద్దతు అందిస్తారని అన్నారు. ప్రస్తుతం దేశంలో అధికారంలో ఉన్న భారతీయ జనతా పార్టీ అమలు చేస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను పార్లమెంట్ వేదికగా సమర్థవంతంగా ప్రశ్నిస్తూ, ప్రజల హక్కులను కాపాడే పోరాటంలో మీనాక్షి నటరాజన్ ముందుంటారని మదన్ మోహన్ ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్య విలువలు, రాజ్యాంగ పరిరక్షణ, సామాజిక సమానత్వం కోసం ఆమె చేపట్టే కార్యక్రమాలు దేశ ప్రజలకు మరింత మేలు చేకూర్చనున్నాయని అన్నారు.చివరగా, మీనాక్షి నటరాజన్ రాజ్యసభ సభ్యురాలిగా విజయ వంతమైన ప్రస్థానాన్ని కొనసాగించాలని ఆకాంక్షిస్తూ, ఆమెకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతం, ప్రజా సంక్షేమం, దేశాభివృద్ధి కోసం ఆమె సేవలు మరింత విస్తృతంగా అందాలని కోరుకుంటున్నట్లు మదన్ మోహన్ పేర్కొన్నారు.

# నకిలీ నంబర్ ప్లేట్‌ను వినియోగిస్తున్న నింధితుడిపై కేసు నమోదు




ORIGINAL VEHICLE No.TS07JC1670


FAKE VEHCILE No.TS07JC1670 (ACTUAL VEHICLE No.TS09EMTR5835)

హైదరాబాద్ కమిషనరేట్, క్రైమ్ బ్యూరో జూన్ 5 (పీపుల్స్ న్యూస్) :
నకిలీ నంబర్ ప్లేట్‌ను వినియోగిస్తున్న నింధితుడిపై లంగర్ హౌస్ పోలీసులు క్రిమినల్ కేసు నమోదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం........ హైదరాబాద్ ఖిల్లా, గోల్కొండకు చెందిన షేక్ అలీ (37 ) నకిలీ నంబర్ ప్లేట్‌ను ఉపయోగిస్తున్నట్లు హైదరాబాద్ సిటీ ట్రాఫిక్ పోలీసులు గుర్తించారు. ఈ సమాచారం ఆధారంగా, హైదరాబాద్ సిటీ పరిధిలోని లంగర్ హౌస్ పోలీసులు క్రిమినల్ కేసు నమోదు చేసి, నకిలీ నంబర్ ప్లేట్ ఉపయోగించినందుకు గాను నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు తనిఖీల సమయంలో, నిందితుడు షేక్ అలీ ప్రభుత్వ అధికారులు/అమలు సంస్థలను తప్పుదోవ పట్టించే ఉద్దేశ్యంతో, ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘన చలాన్ల జరిమానాల నుండి తప్పించుకోవడానికి తన ద్విచక్ర వాహనానికి (హోండా యాక్టివా) టిఎస్ 07 జేసీ 1670 అనే నకిలీ రిజిస్ట్రేషన్ నంబర్ ప్లేట్‌ను ఉపయోగించినట్లు కనుగొనబడింది.నిందితుడు షేక్ అలీ ఈ నకిలీ రిజిస్ట్రేషన్ నంబర్ ప్లేట్‌ను ఉపయోగించి ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘనలకు పాల్పడటం వల్ల, ఆ నంబర్ గల అసలైన/చట్టబద్ధమైన వాహన యజమాని అయిన హైదరాబాద్, పుప్పాలగూడ, తిరుమల హిల్స్ కు చెందిన అనూప్ కుమార్ గుప్తా కు చెందిన వాహనం నంబర్ టీఎస్ 07జేసీ 1670 (హోండా యాక్టివా) పై తప్పుగా ట్రాఫిక్ చలాన్లు జారీ అయ్యాయి.దీనిపై లంగర్ హౌస్ పోలీస్ స్టేషన్‌లో భారతీయ న్యాయ సంహిత లోని సెక్షన్ 318(4) మోటారు వాహనాల చట్టంలోని సెక్షన్ 192 తీ/ష 177 �d 198 కింద ఖీ×= నెం. 128/2026 తో క్రిమినల్ కేసు నమోదు చేయబడింది. నిందితుడు షేక్ అలీకి సెక్షన్ 41 జతీూ.జ. కి సమానమైన దీచీూ లోని సెక్షన్ 35(3) కింద నోటీసు జారీ చేయబడింది. తదుపరి విచారణలో భాగంగా, నిందితుడి వాహనం యొక్క అసలైన నంబర్ టీఎస్ 09ఈఎంటీఆర్ 5835 గా గుర్తించబడింది. హైదరాబాద్ ట్రాఫిక్ పోలీస్ , లంగర్ హౌస్ పోలీసుల సమన్వయ ప్రయత్నాల ద్వారా ఈ కేసును చేధించారు. నకిలీ, ఒకే విధమైన లేదా మార్పులు చేసిన నంబర్ ప్లేట్లను ఉపయోగించడం అనేది భారతీయ న్యాయ సంహిత , మోటారు వాహనాల చట్టం ప్రకారం తీవ్రమైన మరియు శిక్షార్హమైన నేరమని, ఇటువంటి ఉల్లంఘనలపై చట్టప్రకారం కఠినంగా వ్యవహరిస్తామని హైదరాబాద్ ట్రాఫిక్ పోలీస్ ప్రజలను హెచ్చరించింది. నకిలీ, ఒకే విధమైన/మార్పులు చేసిన నంబర్ ప్లేట్లను ఉపయోగించే వాహనాలను గుర్తించడానికి మరియు వాహనాల కదలికలను సమర్థవంతంగా పర్యవేక్షించడానికి హైదరాబాద్ ట్రాఫిక్ పోలీస్ సిసిటివి () నిఘా మరియు ూూచీూ= కెమెరాలతో కూడిన అధునాతన సాంకేతిక వ్యవస్థలను కలిగి ఉంది. వాహన రిజిస్ట్రేషన్ నంబర్ ప్లేట్ల దుర్వినియోగానికి సంబంధించి ఎలాంటి అనుమానాలు ఉన్నా పౌరులు https://echallan.tspolice.gov.in వెబ్‌సైట్ ద్వారా గానీ, echallanhelpdesk.hyd@gmail.com ఈమెయిల్ ఐడీ ద్వారా గానీ, లేదా ఈ-చలాన్ ట్రాఫిక్ వాట్సాప్ మొబైల్ నంబర్ 8712661690 ద్వారా గానీ నివేదించాల్సిందిగా కోరారు.

# “షోకాజ్ నోటీసులు కాగితాలకే పరిమితమా..?


**◆ పెద్దకుంటలో అక్రమ నిర్మాణం పూర్తి”**

**◆ఆక్యుపేషన్ సర్టిఫికెట్ లేకుండా వ్యాపారమా..!**










కుత్బుల్లాపూర్ : జూన్ 5 (పీపుల్స్ న్యూస్)
సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బాచుపల్లి పెద్దకుంట చెరువు పరిసర ప్రాంతాల్లో జరుగుతున్న బహుళ అంతస్తుల భవన నిర్మాణాలు తీవ్ర వివాదానికి దారితీస్తున్నాయి. చెరువు పూర్తి ట్యాంక్ లెవెల్ , బఫర్ జోన్ పరిధిలో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు కొనసాగుతున్నప్పటికీ సంబంధిత టౌన్ ప్లానింగ్ అధికారులు, హైడ్రా అధికారులు చర్యలు తీసుకోవడంలో విఫలమవుతున్నారనే ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. స్థానికుల కథనం ప్రకారం, చెరువు పరిరక్షణ కోసం నిర్దేశించిన ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్ ప్రాంతాల్లో భారీ స్థాయిలో భవన నిర్మాణ పనులు కొనసాగుతున్నాయి. నిర్మాణదారులు అనుమతుల పేరుతో చెరువు పరిధిని ఆక్రమిస్తూ బహుళ అంతస్తుల అపార్ట్‌మెంట్లు నిర్మిస్తున్నారని వారు ఆరోపిస్తున్నారు. పర్యావరణ పరిరక్షణ నిబంధనలు, సుప్రీంకోర్టు, జాతీయ హరిత ట్రిబ్యునల్ మార్గదర్శకాలను బేఖాతరు చేస్తూ ఈ నిర్మాణాలు జరుగుతున్నాయని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇటీవలి కాలంలో హైదరాబాద్ నగరంలో చెరువులు, కుంటల ఆక్రమణలపై హైడ్రా ప్రత్యేక చర్యలు చేపడుతున్నప్పటికీ, బాచుపల్లి పెద్దకుంట విషయంలో మాత్రం అధికారులు కళ్లు మూసుకున్నారని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. నిర్మాణ పనులు బహిరంగంగానే జరుగుతు న్నప్పటికీ సంబంధిత శాఖలు తనిఖీలు నిర్వహించకపోవడం అనుమానాలకు తావిస్తోంది.పర్యావరణ నిపుణులు చెబుతున్న ప్రకారం, చెరువు ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్‌లలో నిర్మాణాలు కొనసాగితే భవిష్యత్తులో వరదల ముప్పు పెరగడంతో పాటు భూగర్భ జలాల పునరుత్పత్తిపై తీవ్ర ప్రభావం పడే అవకాశం ఉంది. వర్షాకాలంలో చెరువుల సహజ ప్రవాహ మార్గాలు దెబ్బతిని పరిసర ప్రాంతాలు నీటమునిగే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారు.ఈ నేపథ్యంలో బాచుపల్లి పెద్దకుంట ప్రాంతంలో జరుగుతున్న నిర్మాణాలపై సమగ్ర విచారణ చేపట్టి, అక్రమ నిర్మాణాలను వెంటనే నిలిపివేయాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. చెరువుల పరిరక్షణ విషయంలో ప్రభుత్వం ప్రకటిస్తున్న కఠిన విధానాలు కేవలం మాటలకే పరిమితమా? లేక నిజంగా అమలు అవుతున్నాయా? అనే ప్రశ్నలు ప్రజల నుంచి వ్యక్తమవుతున్నాయి.

**షోకాజ్ నోటీసులు ఇచ్చినా.. బాధ్యత లేదు, భయం లేదు!**

బాచుపల్లి సర్కిల్-58 పరిధిలో పెద్ద కుంట చెరువులో నిర్మించిన అక్రమ నిర్మాణంపై సైబరాబాద్ అధికారుల తీరును స్థానికులు తీవ్రంగా తప్పు పడుతున్నారు. సంబంధిత నిర్మాణానికి షోకాజ్ నోటీసులు జారీ చేసినప్పటికీ, వాటిని పట్టించుకోకుండా భవనం నిర్మాణం పూర్తి చేస్తుంటే అధికారులు చోద్యం చూస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. అధికారులు నోటీసులు ఇచ్చిన తరువాత కూడా సకాలంలో చర్యలు తీసుకోకపోవడంతో, నిర్మాణదారులు దాదాపు పనులను పూర్తి చేసుకున్నారని స్థానికులు చెబుతున్నారు. నోటీసుల జారీతో సరిపెట్టుకుని, తదుపరి చర్యల్లో జాప్యం చేయడం వల్లే ఈ పరిస్థితి ఏర్పడిందని విమర్శిస్తున్నారు.ఇక అక్రమంగా నిర్మించిన భవనంలో భారీ రెస్టారెంట్ ఏర్పాటుకు కూడా సన్నాహాలు జరుగుతున్నట్లు సమాచారం. దీంతో భవన నిర్మాణ నిబంధనలు, అనుమతుల అంశాలపై అనేక సందేహాలు వ్యక్తమవుతున్నాయి. అక్రమ నిర్మాణాల నియంత్రణలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్న నేపథ్యంలో, సంబంధిత భవనంపై సమగ్ర విచారణ జరిపి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ఇప్పటికైనా జీహెచ్ఎంసీ ఉన్నతాధికారులు స్పందించి అక్రమ నిర్మాణాన్ని అడ్డుకోవాలని వారు కోరుతున్నారు.

# నగరవ్యాప్తంగా హైదరాబాద్ పోలీసుల 'ఆపరేషన్ కవచ్'

- నంబర్ ప్లేట్ల ట్యాంపరింగ్ పై ఉక్కుపాదం
- నియమాలు ఉల్లంఘించిన 2,149 వాహనాల స్వాధీనం













**హైదరాబాద్ కమిషనరేట్, క్రైమ్ బ్యూరో జూన్ 5 (పీపుల్స్ న్యూస్)** : నగరంలో శాంతిభద్రతల పరిరక్షణే ధ్యేయంగా గురువారం రాత్రి నగర వ్యాప్తంగా 'ఆపరేషన్ కవచ్' పేరిట హైదరాబాద్ సిటీ పోలీసులు ముమ్మర తనిఖీలు చేపట్టారు. రాత్రి 10 గంటల నుంచి 12 గంటల వరకు జరిగిన ఈ ప్రత్యేక డ్రైవ్‌లో భాగంగా, వాహనాల నంబర్ ప్లేట్ల ట్యాంపరింగ్‌పై ప్రధానంగా దృష్టి సారించారు. ఈ విధమైన ట్యాంపరింగ్ నేరగాళ్లకు సులభంగా తప్పించుకునే మార్గంగా మారడమే కాకుండా, అమాయకులను తప్పుడు ఈ-చలాన్లు, కేసుల గుప్పిట్లోకి నెడుతూ శాంతిభద్రతలకు తీవ్ర సవాల్‌గా పరిణమిస్తోంది. ఈ ముప్పును అరికట్టడానికి ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలోని ఒక కీలక ప్రాంతాన్ని ఎంచుకుని, లా అండ్ ఆర్డర్ సిబ్బంది రోడ్లపై ఉండి ఈ తనిఖీలు నిర్వహించారు. జూబ్లీహిల్స్-వెంకటగిరి, మధురానగర్-కృష్ణకాంత్ పార్క్, బోరబండ-పిలీ దర్గా, సనత్‌నగర్, అమీర్‌పేట్-సత్యం థియేటర్ తదితర ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన చెకింగ్ పాయింట్స్ ను హైదరాబాద్ పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనర్ సందర్శించారు. క్షేత్రస్థాయిలో తనిఖీల సరళిని పరిశీలించిన ఆయన, స్వయంగా కొన్ని వాహనాలను ఆపి నంబర్ ప్లేట్లను నిశితంగా పరిశీలించారు. నంబర్ ప్లేట్లు సరిగ్గా లేని వాహనదారులతో నేరుగా మాట్లాడి, నిబంధనలు పాటించకపోవడానికి గల కారణాలను ఆరా తీశారు. నిబంధనల ప్రకారం నంబర్ ప్లేట్లు కలిగి ఉండటం ఎంత ముఖ్యమో వారికి వివరించారు. అనంతరం, ఉద్దేశపూర్వకంగా నిబంధనలు ఉల్లంఘించే వాహనదారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అక్కడి సిబ్బందిని ఆదేశించారు. ఈ ఆపరేషన్‌లో భాగంగా నగరవ్యాప్తంగా వివిధ జోన్లలో కలిపి మొత్తం 12,098 వాహనాలను పోలీసులు క్షుణ్ణంగా తనిఖీ చేశారు. ఇందులో 8,802 ద్విచక్ర వాహనాలు, 1,693 నాలుగు చక్రాల వాహనాలు, 1,623 ఆటోలు ఉన్నాయి. ఈ తనిఖీల్లో నిబంధనలకు విరుద్ధంగా నంబర్ ప్లేట్లు ఉన్న 1,406 వాహనాలను, అసలు నంబర్ ప్లేట్ లేని 1,132 వాహనాలను, నకిలీ నంబర్ ప్లేట్లతో తిరుగుతున్న 69 వాహనాలను పోలీసులు గుర్తించారు. నిబంధనలను ఉల్లంఘించినందుకు గాను మొత్తం 2,149 వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. అందులో 2,046 ద్విచక్ర వాహనాలు, 52 ఫోర్ వీలర్స్, 51 ఆటోలు ఉన్నాయి. జోన్ల వారీగా చూస్తే.. గరిష్టంగా రాజేంద్రనగర్ జోన్‌లో 2,376, సికింద్రాబాద్ జోన్‌లో 2,230, చార్మినార్ జోన్‌లో 2,171 వాహనాలను తనిఖీ చేయగా, స్వాధీనం చేసుకున్న వాటిలో అత్యధికంగా గోల్కొండ జోన్ పరిధిలో 530, చార్మినార్ జోన్ పరిధిలో 444 వాహనాలు ఉన్నాయి. ఈ సందర్భంగా హైదరాబాద్ పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనర్ మాట్లాడుతూ.. నగర ప్రజల రక్షణ కోసం ఆపరేషన్ కవచ్ ను చేపట్టినట్లు చెప్పారు. నంబర్ ప్లేట్ల ట్యాంపరింగ్‌ను కేవలం సాధారణ ట్రాఫిక్ ఉల్లంఘనగా పరిగణించబోమని స్పష్టం చేశారు. నంబర్ ప్లేట్లను ఉద్దేశపూర్వకంగా మార్చడం లేదా అస్పష్టంగా ఉంచడం సమాజ భద్రతకే పెను ముప్పు అని పేర్కొన్నారు. నేరస్థులు పోలీసుల నుంచి తప్పించుకోవడానికి నంబర్ ప్లేట్లను వంచడం, అక్షరాలను చెరిపేయడం లేదా నకిలీ నంబర్లను వాడుతుంటారని తెలిపారు. దీనివల్ల అమాయక వాహనదారులకు తప్పుడు ఈ-చలాన్లు వెళ్లడమే కాకుండా, కొన్నిసార్లు వారు క్లిష్టమైన కేసుల్లో చిక్కుకునే ప్రమాదం ఉందన్నారు. నంబర్ ప్లేట్ ట్యాంపరింగ్‌కు పాల్పడే వారిపై చీటింగ్, ఫోర్జరీ కేసులు నమోదు చేస్తామని హెచ్చరిస్తూ, రవాణా శాఖ నిబంధనల ప్రకారం నంబర్ ప్లేట్లను స్పష్టంగా ఉంచుకోవాలని వాహనదారులకు సూచించారు. వాహనాలతో బయటకు వచ్చేటప్పుడు సంబంధిత ధ్రువపత్రాలను వెంటనే ఉంచుకోవాలన్నారు. ప్రస్తుతం ఆపరేషన్ కవచ్ లో భాగంగా టూ వీలర్స్ పై ఎక్కువగా ఫోకస్ పెట్టామని.. రాబోయే రోజుల్లో అన్ని రకాల వాహనాలపై దశల వారీగా ఈ స్పెషల్ డ్రైవ్ కొనసాగుతుందని స్పష్టం చేశారు. నగర శాంతిభద్రతల పరిరక్షణకు ప్రజలంతా పోలీసులకు సహకరించాలని కోరారు. ఈ ఆపరేషన్ కవచ్ లో భాగంగా నిర్వహించిన తనిఖీల్లో అదనపు సీపీ క్రైమ్స్ యం.శ్రీనివాసులు, అదనపు సీపీ లా అండ్ ఆర్డర్ తఫ్షీర్ ఇక్బాల్, జాయింట్ సీపీ ట్రాఫిక్ డి.జోయల్ డేవిస్, జాయింట్ సీపీ లా అండ్ ఆర్డర్ నార్త్ రేంజ్ ఎన్.శ్వేత, , డీసీపీ సీఏఆర్ హెడ్ క్వార్టర్స్ ఆర్. వెంకటేశ్వర్లు, డీసీపీ క్రైమ్స్ ఎస్.చైతన్య కుమార్, తో పాటు అన్ని జోన్ల డీసీపీలు కిరణ్ ఖారే, కె.శిల్పవల్లి, ఎస్.శ్రీనివాస్, జి.చంద్ర మోహన్, ఎ.రమణా రెడ్డి, బి. రాజేష్, డీసీపీ సైబర్ క్రైమ్స్ వి.అరవింద్ బాబు, డీసీపీ విమెన్ సేఫ్టీ వింగ్ లావణ్య నాయక్ జాదవ్, అదనపు డీసీపీలు, ఏసీపీలు, తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ 10 ఏళ్లు, నా 30 నెలల పాలనపై చర్చకు సిద్ధమా : కేసీఆర్‌కు రేవంత్ రెడ్డి సవాల్



**పాలమూరు జిల్లా:** బీఆర్ఎస్ జెండా ఎగురనివ్వమని సీఎం రేవంత్ రెడ్డి శపథం చేశారు. గద్దెలు దిగాలి, దిమ్మెలు కూలాలి అని అన్నారు. పాలమూరు గడ్డపై భవిష్యత్‌లో ఒక్కరిని కూడా గెలవనివ్వమని అన్నారు. 30 నెలల కాంగ్రెస్ పాలన చెబితే రామాయణం, రాస్తే భారతం అవుతందన్నారు. కేసీఆర్ పదేళ్లపాలన, తన 30 నెలల పాలనపై చర్చించేందుకు అసెంబ్లీకి రావాలని సవాల్ విసిరారు. పాలనపై చర్చలో తాను ఓడితే క్షమామణ చెబుతానని రేవంత్ రెడ్డి అన్నారు. జడ్చర్ల సమీపంలోని గంగాపూర్ వద్ద బహిరంగ సభలో సీఎం రేవంత్ రెడ్డి ప్రసంగిస్తూ ఈ వ్యాఖ్యలు చేశారు.చర్చలకు రమ్మంటే పారిపోతున్నారు : గోదావరి జలాల్లో జరిగిన అన్యాయంపై మహారాష్ట్ర సీఎంను అడుగుతామని, అవసరమైతే కడుగుతామని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ఎలాగైనా తుమ్మడిహట్టి వద్ద గోదావరిపై ప్రాణహిత- చేవెళ్ల కడతామన్నారు. గోదావరి జలాలపై మహారాష్ట్ర సీఎం దాగుడుమూతలు అడుతున్నారని రేవంత్ రెడ్డి విమర్శించారు. చర్చలకు రమ్మంటే కూడా రాకుండా పారిపోతున్నారని ఆక్షేపించారు. రైతుల కష్టాలు తీర్చేందుకు పక్కా ప్రణాళికతో ముందుకెళ్తామన్న ఆయన కృష్ణా జలాల వివాదం 60 ఏళ్లుగా రావణకాష్ఠంలా రగులుతోందన్నారు. పక్కరాష్ట్రంతో చర్చలు జరిపి డిసెంబర్ లోగా పాలమూరు జలాలపై అనుమతులు సాధిస్తామన్నారు. ఏపీపై ఒత్తిడి తెచ్చి లేదా కొట్లాడి ఎన్‌వోసీ తీసుకొస్తామన్నారు.ఆ ప్రాజెక్టులను ఏడాదిలోగా పూర్తిచేస్తాం : పాలమూరు రంగారెడ్డికి 90 టీఎంసీల నీళ్లకు అనుమతులు సాధిస్తామని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. డిండి ప్రాజెక్టుకు 20 టీఎంసీల నీళ్లకు అనుమతులు సాధించే బాధ్యత తనదని పేర్కొన్నారు. ఉద్దండాపూర్ వరకు ప్రాజెక్టులను ఏడాదిలోగా పూర్తి చేస్తామని వివరించారు. రెండున్నరేళ్లలో జూరాల వద్ద కొత్త రిజర్వాయర్‌ను నిర్మిస్తామని చెప్పారు. కర్ణాటక, మక్తల్ సరిహద్దుల్లో బ్రిడ్జి కమ్ బ్యారెజ్?ను కడుతామన్నారు. పాలమూరు ప్రాజెక్టుకు గ్రీన్ ఛానెల్ ద్వారా నిధులను ఇస్తామని తెలిపారు. 2029 ఎన్నికల్లో కాంగ్రెస్?ను మళ్లీ అధికారంలోకి తీసుకొస్తామని వివరించారు. పాలమూరు జిల్లాను దేశానికి ఆదర్శంగా తీర్చిదిద్దుతామని చెప్పారు. ఔర్ ఏక్ బార్ కాంగ్రెస్ సర్కారు అని ప్రజలతో కలిసి సీఎం నినాదించారు."కేసీఆర్, ఆయన కుమారుడు, మనవడు రాజ్యాలు ఏలుతారట. వృత్తి పనులు చేసుకునేవారు ఏళ్ల తరబడి అలాగే ఉండాలట. 20 ఏళ్ల క్రితం మీ జిల్లాలో నాటిన మొక్క తెలంగాణ సీఎంగా వృక్షమై నిలబడ్డాడు. నాటి మాదిరిగానే పాలమూరులో ఇప్పుడూ 10 లక్షల ఎకరాలకే నీళ్లు అందుతున్నాయి. గతంలో పాలమూరు జిల్లాలో ప్రాజెక్టులను పట్టించుకోలేదు. రూ.22 వేల కోట్లలో రూ.8 వేల కోట్లు పాలమూరు ప్రాజెక్టులకు ఖర్చు చేశాం. 200 ఎకరాల్లో ఎడ్యుకేషన్ క్యాంపస్ ఏర్పాటు చేసుకుంటున్నాం. రెండు పడక గదుల ఇళ్లు కట్టినచోటే మీరు ఓట్లు అడగాలి. ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చిన చోటే నేను ఓట్లు అడుగుతా. మీకు డిపాజిట్ వస్తే నా పేరు మార్చుకుంటా"-రేవంత్ రెడ్డి, ముఖ్యమంత్రిమీరు చేసిన పాపాలు ప్రజలు మరువరు : కరీంనగర్‌లో ఓడిపోతానేమోనని ఒక నేత పాలమూరుకు వచ్చారని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. కరీంనగర్ నుంచి వలస వచ్చిన కేసీఆర్‌ను గుండెల్లో పెట్టుకుని చూసుకున్నామని, పాలమూరు నుంచి పార్లమెంటు సభ్యుడిగా కేసీఆర్‌ను గెలిపించుకున్నామని గుర్తు చేశారు. ఐదేళ్లు పార్లమెంటు సభ్యుడిగా ఉన్నా ఐదుసార్లు కూడా పాలమూరుకు రాలేదని ఆరోపించారు. మేకవన్నిన పులి అని తెలియక కేసీఆర్‌ను ప్రజలు రెండుసార్లు గెలిపించారని, బీఆర్ఎస్ నేతలు పాదయాత్రలు కాదు, పొర్లుదండాలు పెట్టినా పాపాలు తీరవన్నారు. మీరు చేసిన పాపాలను ఎన్నటికీ ప్రజలు మరువరని రేవంత్ రెడ్డి అన్నారు. సమస్యల పరిష్కారంపై రైతులకు ఎప్పుడైనా భరోసా ఇచ్చారా అని ప్రశ్నించారు.

# కార్మికుల కనీస వేతనాల పెంపు బూటకం

## - తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ కనీస వేతన మండలి సభ్యులు ఎం.డి.యూసుఫ్.




**వనపర్తి, జూన్ 5 (పీపుల్స్ న్యూస్) :** రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రకటించిన కార్మికుల కనీస వేతనాల పెంపు బూటకం అని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ కనీస వేతన బోర్డు సభ్యులు యం.డి.యూసుప్ ఆరోపించారు. శుక్రవారం తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో వనపర్తి ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో ప్రస్తుత "కానీస వేతనాలు-కార్మికుల జీవనస్థితిగతులు" అనే అంశంపై తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి పి.సురేష్ అధ్యక్షతన జిల్లాస్థాయి సెమినార్ నిర్వహించారు. ఈ సెమినార్ కు ముఖ్య అతిథిగా హాజరైన ఎం.డి.యూసుఫ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర కనీస వేతన బోర్డులో సుదీర్ఘకాలం కార్మికుల సంక్షేమం దృష్ట అనేక అంశాలను అధ్యయనం చేసి బోర్డు సభ్యులు అందరూ ఏకగ్రీవంగా కనీస వేతనం కిందిస్థాయి కార్మికులకు 20,250 నుండి 3 కేటగిరీలుగా 28 వేల వరకు పెంచాలని స్పష్టంగా నివేదిక సిఫార్సులు అందజేయడం జరిగిందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత తొలిసారిగా తాజాగా ప్రభుత్వం కనీస వేతనాలను పెంచిందని అయితే పెంచిన కనీస వేతనాలు కార్మికుల జీవన ఆరోగ్య ఆర్థిక భద్రతకు ఎలాంటి భద్రత కల్పించే విధంగా లేదని మండిపడ్డారు. తెలంగాణ కవినిస వేతన పోటు చేసిన సిఫారసులను పరిగణలోకి తీసుకోకుండా ఆశాస్త్రీయంగా వేతనాల పెంపు చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం తక్షణమే బుట్ట దాఖలు చేసిన సిఫారసులను బయటపెట్టాలని డిమాండ్ చేశారు. కనీస వేతన తాజా జీవో 6 ను సవరించి కార్మికులకు 26వేల వేతనం పెంచే విధంగా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.నరసింహ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల అనుసరిస్తున్న ఆర్థిక విధానాలు కార్మికుల సంక్షేమానికి గొడ్డలి పెట్టుగా మారుతున్నాయని ధ్వజమెత్తారు. ఆసుపత్రి పారిశుద్ధ సెక్యూరిటీ పేషంట్ కేర్ సూపర్వైజర్ కార్మికులకు ప్రతి మూడు సంవత్సరాలకు ఓసారి టెండర్ గైడెన్స్ ప్రకారం పెరగాల్సిన వేతనాలు నాలుగేళ్లు గడుస్తున్న ఒక్క పైసా కూడా పెంచకపోవడం బాధాకరమని అన్నారు. రోగుల మలమూత్రాలు ఎత్తిపోసి వెలకట్టలేని సేవలు అందిస్తున్న కాంట్రాక్టు కార్మికులందని ప్రభుత్వం వేషరతుగా పెర్మనెంట్ చేయాలని డిమాండ్ చేశారు. తక్షణమే ఆసుపత్రి కార్మికులకు కనీస వేతనం 26వేలకు పెంచాలని లేకపోతే సమ్మె తప్పదని హెచ్చరించారు. విపనగండ్ల ఆసుపత్రి పడకల సామర్థ్యం తగ్గింపు సరికాదని ఆరోపించారు. కార్మికులు హక్కుల సాధన ఐక్య పోరాటలతో సాధ్యమని వేతనాల పెంపుకై క్షేత్రస్థాయి నుండి మరో పోరాటానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి పి.సురేష్, ఏఐటీ యూసీ జిల్లా అధ్యక్షులు శ్రీహరి, జిల్లా ప్రధాన కార్యదర్శి మోష, జిల్లా ఉప ప్రధాన కార్యదర్శి గోపాలకృష్ణ, జిల్లా నేత జి.రమేష్, మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ సీనియర్ నాయకులు శ్రీనివాస్,ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ జేఏసీ నేత భరత్, వనపర్తి బ్రాంచ్ అధ్యక్షులు గంధం శీను, సీనియర్ నాయకులు నరసింహ, లింగం శెట్టి,నాయకులు నరేందర్, కుమార్,రాజేష్, కృష్ణ, జలాల్,ఖదీర్,మోహన్, వెంకటేష్, భీమయ్య, బాలరాజ్,కళావతి, లక్ష్మి, పార్వతమ్మ,పెంటమ్మ, భాగ్యమ్మ,సంతోషమ్మ, భాగ్య, మన్నెమ్మ, చెన్నమ్మ, లక్ష్మి, భూదేవి,పార్వతమ్మ, చెన్నమ్మ,వరలక్ష్మి, లింగమ్మ,రవి తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్ జనాభా కోటిన్నర! - ఇప్పటివరకు లెక్క



**హైదరాబాద్** తెలంగాణ ప్రభుత్వం 2010 నాటి జనాభా లెక్కలు, ఓటర్ల సంఖ్యను ఆధారంగా చేసుకుని ఓఆర్ఆర్ పరిధిలో 1.34 కోట్ల మంది ఉంటారని అంచనా వేసింది. కానీ ఇపుడు ఆ అంచనాలు దాటిపోయి గణాంకాలు నమోదవుతున్నాయి. 90 శాతం ఇళ్లలోనే 1.3 కోట్ల మంది ప్రజలు నివసిస్తున్నట్లు ప్రాథమికంగా తెలుస్తోంది. ఆ లెక్క ఆధారంగా వంద శాతం సర్వే పూర్తయితే జనాభా కోటిన్నర వరకు ఉండే అవకాశం ఉంది. 90 శాతం ఇళ్లలో 5 శాతం వరకు తాళం వేసినవి ఉన్నాయి. జూన్ 9న సర్వే గడువు పూర్తవుతుంది. ఈ సమయంలో తాళం వేసి ఉన్న ఇళ్లను మరోసారి సర్వే చేయాలని ప్రధాన జనగణన అధికారి ఆర్వీ కర్ణన్ తెలిపారు.కోటిన్నర జనాభా ఉండవచ్చని అంచనా : మొదటిదశ జనగణన మే 11న మొదలైంది. అప్పటి నుంచి ఇప్పటి వరకు 45 లక్షల ఇళ్ల వరకు జనగణన నమోదు చేశారు. ఔటర్ రింగ్? రోడ్డు వరకు ఉన్న 300 డివిజన్లను యూనిట్?గా తీసుకుని హైదరాబాద్? నగరంలో జనాభాను లెక్కిస్తున్నారు. మొత్తం 20 వేల హౌస్? లిస్టింగ్ బ్లాక్?లుగా విభజించి ఇంటింటికి సర్వే చేస్తున్నారు. ఎన్యుమరేటర్స్ ఇప్పటివరకు 41 లక్షల ఇళ్లను సందర్శించారు. అయితే ఆయా హౌస్ లిస్టింగ్? బ్లాక్?లో మరో 10 శాతం ఇళ్లను సర్వే చేయాల్సి ఉంది.ఒక అంచనాగా 45 లక్షల ఇళ్లు ఉండవచ్చని, వాటిలో కోటిన్నర జనాభా ఉండవచ్చని అధికారులు భావిస్తున్నారు. ఒక కుటుంబం వివరాలను రెండుసార్లు నమోదు చేయడం, సంబంధించిన విషయాలను తప్పులుగా రాయడం వంటివి సరిచేస్తే జనాభా సంఖ్య మారుతుంది. ఫిబ్రవరి 2027లో జరగబోయే రెండోదశ జనగణనలో పూర్తి జనాభా లెక్క తెలుస్తుందని అధికారులు చెబుతున్నారు.ప్రతి కుటుంబ విచేరుకుంటారు. మూతపడ్డ ఇళ్లు జూన్? 3వ వరకు 5.42 శాతం ఉన్నట్లు గణాంకాలు చెబుతున్నాయి దీ కూడా సర్వే చేయాలి. ప్రతి కుటుంబం వివరాలు నమోదు కావాల్సిందేనని ఉన్నతాధికారులు ఎన్యుమరేటర్స్?కు చెప్పారు. జనాభాలో గ్రేటర్ నగరంలో 3 కార్పొరేషన్ల జనాభాలో జీహెచ్ఎంసీ ముందు వరుసలో ఉంది. ఇప్పటికే ఇక్కడ 55 లక్షల జనాభాని లెక్క తెలిసింది. ఆ తర్వాత స్థానంలో సైబరాబాద్, మల్కాజ్?గిరి కార్పొరేషన్లు ఉన్నాయి. కానీ కంటోన్మెంట్?లో మాత్రం జనగణన నత్తనడకన సాగుతోంది.సహకరించని ఇంటి యజమానులు : కొందరు ఇంటి యజమానులు ఎన్యుమరేటర్స్?కు సహకరించడం లేదు. వారు అడిగే అన్ని ప్రశ్నలకు సమాధానాలు ఇవ్వకపోగా, ఎందుకంటూ వారినే ప్రశ్నిస్తున్నారు. దీంతో వివరాలు నమోదు చేసుకునే క్రమంలో ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుంది. సెల్ఫ్? ఎన్యుమరేట్ చేసుకున్న వారు ఐడీ నంబర్ చెప్పేసరికి నిమిషాల వ్యవధిలోనే ప్రక్రియ పూర్తవుతోంది. ఇంటింటా తిరిగే ఎన్యుమరేషన్ సిబ్బందికి సహకరించాలని సెన్సెస్ ఉన్నతాధికారులు కోరుతున్నారు.ఎన్యూమరేటర్లకు విచిత్ర అనుభవాలు : రాష్ట్రంలో మిగతా చోట్ల కూడా జనగణన జరుగుతోంది. అయితే పలుచోట్ల సిబ్బందికి విచిత్ర పరిస్థితులు ఎదురవుతున్నాయి. నల్గొండ జిల్లా మేళ్లచెరువు మండలంలోని ఓ గ్రామంలో బైకు, కారు ఇంటి ముందే ఉన్న తమవి కాదని చెప్పారు. ఇంటి గురించి అడగ్గా 8 గదులున్నా మూడో, నాలుగో రాసుకోండని చెప్పారు. మరో ఇంటి వారైతే ల్యాప్?టాప్? ఉన్న, కంపెనీదని చెప్పారు. టీవీ ఉన్న అది పనిచేయట్లేదన్నారు. గ్యాస్?పొయ్యి ఉన్నా కట్టెల పొయ్యి అని రాయాలని కోరారు.

# పోలీస్ ఆఫీసర్స్ అసోసియేషన్ ఎన్నికలు త్వరగా నిర్వహించాలి: డీజీపీ సీవీ ఆనంద్




**హైదరాబాద్,క్రైమ్ బ్యూరో జూన్ 5 (పీపుల్స్ న్యూస్) :** తెలంగాణ స్టేట్ పోలీస్ ఆఫీసర్స్ అసోసియేషన్ ఎన్నికలను త్వరితగతిన నిర్వహించాలని డీజీపీ సీవీ ఆనంద్ అధికారులను ఆదేశించారు. అసోసియేషన్ ప్రతినిధులు ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నిక కావాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు.పోలీస్ సిబ్బంది సంక్షేమం, సమస్యల పరిష్కారంలో అసోసియేషన్ కీలక పాత్ర పోషిస్తుందని, అందువల్ల ఎన్నికలు త్వరగా నిర్వహిం చేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచిం చారు.ఎన్నికల నిర్వహణపై రాష్ట్ర అధ్యక్షుడు వై. గోపిరెడ్డి నేతృత్వంలోని ప్రతినిధి బృందం డీజీపీని కలిసి వినతిపత్రం అందజేసింది. పలు పరిపాలనా, సాంకేతిక కారణాలతో ఎన్నికలు వాయిదా పడిన విషయాన్ని డీజీపీ దృష్టికి తీస కెళ్లారు.విషయాన్ని పరిశీలించిన డీజీపీ ఎన్నికల నిర్వహణకు తగి నఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

## ప్రతి ఒక్కరూ తమ తల్లి పేరు మీద ఒక మొక్క నాటి సంరక్షించాలి

**- ఓబీసీ మోర్చా అసెంబ్లీ కన్వీనర్ శ్రీధర్ వర్మ**




**కుత్బుల్లాపూర్,జూన్ 5 (పీపుల్స్ న్యూస్):** ప్రతి ఒక్కరూ తమ తల్లి పేరు మీద ఒక మొక్క నాటి సంరక్షించాలని ఓబీసీ మోర్చా అసెంబ్లీ కన్వీనర్ శ్రీధర్ వర్మ అన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా ఏక్ పెడ్ మాకే నామ్ పర్ లో భాగంగా రాష్ట్ర భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు ఎన్ రామచంద్రారావు పిలుపు మేరకు ఓబీసీ మోర్చా అసెంబ్లీ కన్వీనర్ శ్రీధర్ వర్మ ఆధ్వర్యంలో చెట్లు నాటే కార్యక్రమాన్ని 284 డివిజన్ అంబేద్కర్ నగర్ ప్రభుత్వ పాఠశాల ఆవరణలో చెట్లు నాటే కార్యక్రమం చేశారు. పర్యావరణ పరిరక్షణ, పచ్చదనం పెంపు లక్ష్యంగా నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. పర్యావరణాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని, ఈ సందర్భంగా నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా బిజెపి కౌన్సిల్ మెంబర్ కాసుల రాజేశ్వరరావు , బిజెపి మాజీ డివిజన్ ప్రధాన కార్యదర్శి ఎరుపుల శ్రీధర్ , బిజెపి డివిజన్ ప్రధాన కార్యదర్శి కృష్ణయ్య , డివిజన్ బిజెపి ఉపాధ్యక్షులు నరసింహా చారి , బిజెపి డివిజన్ ఉపాధ్యక్షురాలు సానబోయిన సుజాత, చంద్రకళ ,బిజెపి డివిజన్ మహిళా నాయకురాలు గాజుల లక్ష్మీ , మహేశ్వరి , సునీల్ , రాజశేఖర్ , కె పీ చారి పాల్గొన్నారు

# ఈవ్-టీజింగ్‌కు పాల్పడిన ఐదుగురు నిందితులకు శిక్ష

**హైదరాబాద్ కమిషనరేట్, క్రైమ్ బ్యూరో జూన్ 5 (పీపుల్స్ న్యూస్) :**

మహిళల పట్ల అసభ్యంగా ప్రవర్తించిన ఐదుగురు (5) వ్యక్తులను షీ టీమ్ విజయవంతంగా పట్టుకుంది. తక్షణ జోక్యం , సమర్ధవంతమైన చట్టపరమైన చర్యల ద్వారా ఈ ఐదు కేసులలోనూ నిందితులకు శిక్షలు ఖరారు చేయించింది. హైదరాబాద్ సిటీ పోలీస్ కమిషనర్ వి.సి. సజ్జనార్ పర్యవేక్షణలో, నగర వ్యాప్తంగా మహిళలు , పిల్లల రక్షణ, భద్రత, గౌరవాన్ని కాపాడటం కోసం షీ టీమ్స్ అలుపెరగకుండా శ్రమిస్తున్నాయి పబ్లిక్ ప్రదేశాలలో మహిళలు మరియు పిల్లల రక్షణ, భద్రతను నిర్ధారించడానికి తమ నిరంతర ప్రయత్నాలలో భాగంగా, షీ టీమ్ చార్మినార్ ప్రాంతంలో నిఘా నిర్వహించి, ఈవ్-టీజింగ్ సంఘటనలను గుర్తించింది. ఈ ఆపరేషన్ సమయంలో, బహిరంగ ప్రదేశంలో మహిళలను అనుచితంగా తాకుతూ, బాధితులకు ఇబ్బంది మరియు మనస్తాపం కలిగిస్తూ, స్వతంత్రంగా అసభ్యంగా ప్రవర్తిస్తున్న పశ్చిమ బెంగాల్, బర్ధమాన్, ముయిధార కు చెందిన కాజీ మోయినుద్దీన్, ఉత్తర ప్రదేశ్, తహసీల్ బారాబంకి, , దక్షిణ ఫతేపూర్, నాలాపార్ కు చెందిన మహమ్మద్ ఇషాక్( 61) ఉత్తర ప్రదేశ్. అజంగఢ్, ముబారక్‌పూర్, ఆదంపూర్ కు చెందిన మహమ్మద్



Khaja Moin Uddin Ahmed Ishak



Ramzan Imran

రంజాన్(43),హైదరాబాద్, బహదూర్‌పురా, ఫతే దర్వాజా కు చెందిన మహమ్మద్ ఇమ్రాన్, (38), హైదరాబాద్, సైదాబాద్, కుర్మగూడ కు చెందిన షేక్ అహ్మద్(28) లు ఈ నెల 4న నాంపల్లిలోని గౌరవ ఎ×× స్పెషల్ జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ ఎం. భాస్కర్ ఎదుట ప్రవేశపెట్టారు. ఈ విషయాన్ని విచారించిన న్యాయస్థానం, ఐదుగురు నిందితులను దోషులుగా నిర్ధారించి, ప్రతి ఒక్కరికీ 3 రోజులు సాధారణ జైలు శిక్ష రూ. 1,000/- జరిమానా విధిస్తూ తీర్పునిచ్చింది. మహిళలు , పిల్లలకు సురక్షితమైన వాతావరణాన్ని నిర్ధారించడానికి తాము కట్టుబడి ఉన్నామని హైదరాబాద్ సిటీ షీ టీమ్స్ పునరుద్ఘాటించాయి. వేధింపులు, స్టాకింగ్ (వెంబడించడం), సైబర్ వేధింపులు , సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్‌లను దుర్వినియోగం చేసే వ్యక్తులను హెచ్చరిస్తున్నాము; అటువంటి నేరస్థులపై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయి. ఏ రకమైన వేధింపులనైనా ఎదుర్కొంటున్న మహిళలు తక్షణ సహాయం కోసం షీ టీమ్స్‌ను సంప్రదించాలని లేదా డైల్ 100 లేదా 112 ద్వారా పోలీసులను సంప్రదించాలని కోరారు.

# గండిపేట ప్రభుత్వ భూమి కబ్జా కుట్ర కేసులో ప్రధాన నిందితుడు అరెస్ట్

**సైబరాబాద్ కమిషనరేట్, క్రైమ్ బ్యూరో జూన్ 5 (పీపుల్స్ న్యూస్) :**

గండిపేట ప్రభుత్వ భూమి కబ్జా కుట్ర కేసులో ప్రధాన నిందితుడిని నార్సింగి పోలీసులు అరెస్టు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..... గండిపేట మండలంలోని సర్వే నెం. 18లో ఉన్న సుమారు 10 ఎకరాల విలువైన ప్రభుత్వ భూమిని అక్రమంగా స్వాధీనం చేసుకొని రెగ్యులరైజేషన్ చేయించుకునేందుకు నకిలీ ప్రభుత్వ ఉత్తర్వులు తప్పుడు రెవెన్యూ రికార్డులు , ఇతర నకిలీ పత్రాలు సృష్టించినట్లు గండిపేట తహసీల్దార్ ఎన్. శ్రీనివాస్ రెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు, గత నెల 23న నార్సింగి పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసారు. కేసు దర్యాప్తులో భాగంగా నార్సింగి పోలీసులు , సైబరాబాద్ ఈవోడబ్ల్యూ పోలీసులు ఇప్పటివరకు పలువురు నిందితులను అరెస్ట్ చేశారు. వీరిలో నిమ్మల కుటుంబ సభ్యులు, రాధాకృష్ణ , అతని డ్రైవర్ ప్రభీన్ కుమార్ ఉన్నారు. అరెస్టు చేసిన నిందితులను గౌరవ న్యాయస్థానం ముందు హాజరుపరచగా, తదుపరి దర్యాప్తు నిమిత్తం పోలీస్ కస్టడీ మంజూరు చేయబడింది. దర్యాప్తులో సేకరించిన ఆధారాల ప్రకారం, బొల్లా బ్రహ్మనాయుడు, బొల్లా రమేష్, రాధాకృష్ణ , నిమ్మల కుటుంబ సభ్యులు పరస్పర కుట్ర పన్ని ప్రభుత్వ భూమిని అక్రమంగా స్వాధీనం చేసుకునేందుకు నకిలీ ప్రభుత్వ ఉత్తర్వులు, తప్పుడు అధికారిక పత్రాలు నకిలీ రికార్డులు



సృష్టించినట్లు వెల్లడైంది. దర్యాప్తులో వెలుగులోకి వచ్చిన వివరాల ప్రకారం, ఈ కుట్రలో భాగంగా బొల్లా బ్రహ్మనాయుడు సుమారు రూ. 12 కోట్ల మేర ఆర్థిక లావాదేవీలు జరిపినట్లు గుర్తించారు. అందులో నిమ్మల కుటుంబ సభ్యులకు రూ. 4 కోట్లు, ఇప్పటికే అరెస్టైన నిందితుడు రాధాకృష్ణకు రూ. 4 కోట్లు, ఇతర సంబంధిత వ్యక్తులకు మరో రూ. 4 కోట్లు చెల్లించినట్లు దర్యాప్తులో తేలింది. ఈ నిధులను నకిలీ జీవోలు, నకిలీ ప్రభుత్వ అనుమతులు , తప్పుడు పత్రాల తయారీ ద్వారా భూమిపై అక్రమ హక్కులు సృష్టించేందుకు వినియోగించినట్లు గుర్తించారు. అరెస్టుకు ముందు బొల్లా బ్రహ్మనాయుడు ముందస్తు బెయిల్ మంజూరు చేయాలని కోరుతూ తెలంగాణ హైకోర్టును ఆశ్రయించగా, కేసు తీవ్రత, దర్యాప్తు దశ , ప్రాథమిక ఆధారాలను పరిగణనలోకి తీసుకున్న హైకోర్టు అతని బెయిల్ పిటిషన్‌ను తిరస్కరించింది. అనంతరం నార్సింగి పోలీసులు, సైబరాబాద్ ఈవోడబ్ల్యూ పోలీసులు సంయుక్తంగా చేపట్టిన చర్యల్లో భాగంగా పరారీలో ఉన్న ప్రధాన నిందితుడు బొల్లా బ్రహ్మనాయుడిని తమిళనాడులోని కాంచీపురం ప్రాంతంలో గుర్తించి శుక్రవారం అరెస్ట్ చేశారు. ప్రస్తుతం బొల్లా బ్రహ్మనాయుడు పోలీసుల అదుపులో ఉండగా, చట్టపరమైన ప్రక్రియ ప్రకారం న్యాయస్థానం ముందు హాజరుపరచనున్నారు. కేసుకు సంబంధించిన ఆర్థిక లావాదేవీలు, నకిలీ పత్రాల తయారీ, ప్రభుత్వ అధికారుల పేర్లు , సంతకాల దుర్వినియోగం, అలాగే కుట్రలో పాల్గొన్న ఇతర వ్యక్తుల పాత్రలపై దర్యాప్తు కొనసాగుతోంది.

# బంజరు భూమిని అడవిగా మార్చిన అద్భుతం



పచ్చని చెట్లు, పక్షుల కిలకిలరావాలు ఎడారిలో ఒయాసిస్సులా చెరువులు ఈ ఊహ ఎంతో అందంగా ఉంది కదా! రంగారెడి జిల్లా చేగూరులోని కన్హా శాంతివనం వాలంటీర్లు దీన్ని పదేళ్లలో నిజం చేసి చూపారు. 350 ఎకరాల్లో మొత్తం 2500 రకాలకుపైగా చెట్లు, 150 జాతుల పక్షులు, జంతువులు ఈ వనంలో ఉన్నాయి. 2016లో ఇదంతా బంజరు భూమి మొత్తం కలిపి 71 చెట్లు మాత్రమే ఉండేది. ఆ తర్వాత ప్రతి ఏడాది లక్షల సంఖ్యలో మొక్కలు నాటి జీవవైవిధ్యవనంలా మార్చారు వాలంటీర్లు. తేనెటీగల నుంచి అరుదైన పక్షులు, నెమళ్లు ఈ వనంలో స్వేచ్ఛగా సంచరిస్తున్నారు. ఈ అద్భుతాన్ని 2023లో ప్రధాని మోదీ వీక్షించారు.

కన్హా శాంతివనంలో 2023లో మొక్క నాటి నీరు పోస్తున్న ప్రధాని మోదీ

కన్హా శాంతివనంలో 2023లో మొక్క నాటి నీరు పోస్తున్న ప్రధాని మోదీ (జుజుచీూణఖ)

భూమిలో ఇంకుడుగుంతలు : కన్హా శాంతివనంలో భూగర్భ జలాలను పరిరక్షించేందుకు భారీ సంఖ్యలో ఇంకుడుగుంతలు నిర్మించారు. ఇవి భూగర్భజల మట్టం పెరిగేందుకు ఉపయోగపడుతున్నాయి. ఈ వనంలో పదేళ్ల క్రితం భూగర్భజల మట్టం 750-800 అడుగులు ప్రస్తుతం 150-200 అడుగులకు వచ్చింది. లక్షల సంఖ్యలో చెట్లు, భూగర్భజలాలుండడంతో బయటి ప్రాంతాలతో పోలిస్తే కనీసం 3 డిగ్రీల సెంటీగ్రేడ్? ఉష్ణోగ్రత తక్కువగా ఉంటుందని పర్యావరణ శాస్త్రవేత విజయ్? తెలిపారు. భూమి సారాన్ని మార్చిన వాలంటీర్లు : గతంలో ఈ భూమిలో రైతులు పత్తి పండించారని తెలుసుకున్న వాలంటీర్లు ఆ సమయంలో ఎక్కువగా క్రిమిసంహారక మందులు వినియోగించి ఉంటారన్న అంచనాతో భూముల సారాన్ని మార్చేందుకు నత్రజని ఎక్కువగా ఉండే మొక్కలను నాటాలని నిర్ణయించుకున్నారు. కన్హా శాంతివనంలో పది సంవత్సరాల క్రితం తొలిసారి వర్షాలు ప్రారంభం కాగానే వేలమంది వాలంటీర్లు మొక్కలు నాటారు. ఇలా ప్రతి ఏడాది వర్షాకాలంలో వాలంటీర్లు లక్షల మొక్కలు నాటుతూ సంరక్షిస్తున్నారు. ప్రస్తుతం వాటిల్లో కొన్ని వృక్షాలుగా, మరికొన్ని నీడనిచ్చే చెట్లుగా ఎదిగాయి. ఈ మొక్కల సంరక్షణ కోసం మొదట్లో ట్యాంకర్లతో నీరు తెప్పించేవారు. ఆ తర్వాత వాననీటిని సంరక్షించాలని తలచడంతో లోతట్టు ప్రాంతాల్లో ఐదు చోట్ల సహజమైన చెరువులు ఏర్పడేలా చూశారు. మరో ఐదు చోట్ల కృత్రిమ చెరువులు నిర్మించారు. అలా వరదంతా చెరువుల్లోకి వెళ్లేలా జాగ్రత్తలు తీసుకున్నారు. ఇలా ప్రతి ఏడాది నాటిన మొక్కల్లో 95 శాతం వరకూ జీవిస్తున్నాయి. చెట్లుగా సైతం ఎదుగుతున్నాయి. "మన చరిత్రను తరచి చూస్తే ప్రకృతే గొప్ప ఉపాధ్యాయుడు. మన పూర్వీకుల విజ్ఞానం, సంప్రదాయాలు మనకెన్నో పాఠాలు చెబుతాయి. కానీ మనమే ప్రస్తుతం వీటిని పట్టించుకోవడం లేదు. దాని వల్లే పర్యావరణ సమస్యలు తలెత్తుతున్నాయి. వీటిని పరిష్కరించడం కూడా మన చేతుల్లోనే ఉంది. అందుకే ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా ప్రకృతిని కాపాడుకోవటంతో పాటు జీవరాశుల్ని రక్షించుకుందాం " - దాజీ కమలేశ్? పటేల్?, శ్రీరామచంద్రమిషన్ అధ్యక్షుడు, హార్ట్?ఫుల్?నెస్? ఆధ్యాత్మిక మార్గదర్శి

మట్టిలో కలిసిపోడానికి వందల ఏళ్లు : ఒకప్పుడు తన అవసరాలను తీర్చుకోవడానికి ఒకప్పుడు ప్రకృతి మీద ఆధారపడేవారు. కానీ ఇప్పుడు మితిమీరిన చర్యలతో పర్యావరణానికి ముప్పు కలిగిస్తున్నారు. మనం చేసే చిన్న మార్పులతో ప్రకృతిని కాపాడుకోవచ్చు. లేకుంటే ముప్పు వాటిల్లుతూనే ఉంటుంది. దీన్ని అడ్డుకోవడానికి ఐక్యరాజ్యసమితి ప్లాస్టిక్? భూతాన్ని తరిమేద్దాం అని నినాదంతో ప్రచారం కొనసాగిస్తోంది. ప్రతి ఏడాది జూన్? 5న ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని నిర్వహిస్తోంది. ఇలా చేస్తే మేలు :ప్లాసిక్?తో కలిగే అనర్థాల గురించి స్వచ్ఛంద సంస్థలు, అధికారులు, టీవీలు, ఇతర ప్రసార సాధనాల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించాలి.

జనుముతో తయారు చేసిన వస్త్ర సంచులు, సంచులు వినియోగించేలా అవగాహన సదస్సులు నిర్వహించాలి. స్వయం సహాయక సంఘాల ద్వారా వస్త్ర సంచుల తయారీని ప్రోత్సహించాలి.

ప్లాస్టిక్? గ్లాసులకు బదులు చక్కగా శుభ్రం చేసిన గాజు గ్లాసుల్లో టీ తాగాలి.

మట్టితో గణపతులను తయారు చేయడం వంటివి అలవాటు చేసుకోవాలి.

# ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి : గ్రామ సర్పంచ్ లైజమ్మ




**హైదరాబాద్, జూన్ 5 (పీపుల్స్ న్యూస్) :**

ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని గ్రామ సర్పంచ్ లైజమ్మ అన్నారు. తెలంగాణ వ్యవసాయ వృత్తిదారుల యూనియన్ ఆధ్వర్యంలో శుక్రవారం ఐజ మండలం లో మేడికొండ గ్రామంలో వ్యవసాయ అనుబంధ రంగాలలో పనిచేస్తున్న కూలి కార్మికులతో ప్రపంచ పర్యావరణ దినోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ తో పాటు ప్రభాకర్,. కూలి కార్మికులు పాల్గొని తాసిల్దార్ కి మెమోరాండం సమర్పించారు. ఈ సందర్భంగా తెలంగాణ వ్యవసాయ వృత్తిదారుల యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి జి నర్సిములు, ఇటిక్యాల మండల కోఆర్డినేటర్ వినోద, మల్దకల్ మండల కోఆర్డినేటర్ పద్మ లు పాల్గొని మాట్లాడుతూ చెట్లను పెంచాలి చెట్లను నరకరాదన్నారు. ప్రభుత్వ నాటిన మొక్కలను నరకడం లేదా కాల్చడం జరుగుతుంది ఈ విధానాన్ని అరికట్టాలన్నారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటుకోవాలి మొక్కల వలన ఆహార ఫలాలు ఇస్తాయి చక్కనైన గాలి ఆక్సిజన్ ఇస్తది ఇవ్వడం ఎండ ఉష్ణోగ్రత తగ్గించడం ఈ విధంగా చెట్లు ఉండడం వలన మేఘావృతం చల్లబడి వర్షాలు కురడం వర్షాలు రావడం వలన రైతులు బాగుపడడం ఇలా జరుగుతుందన్నారు. ఉపాధి హామీ పనుల్లో పర్యావరణానికి ఉపయోగకరమైన పనులు మాత్రమే చేయించాలి సౌర విద్యుత్తు పవన విద్యుత్తు ఉత్పత్తులను ప్రాధనత



ఇవ్వాలి జీవన విధానాలతో బ్యాటరీ తో నడిపే వాహనాలను వెంటనే ప్రవేశపెట్టాలి గ్యాస్ వెలికితీత ఆపాలన్నారు. ప్లాస్టిక్ బ్యాగుల వాడకాన్ని నిషేధించి పర్యవేక్షించాలి పట్టణాల్లో నిరంతరనా హెచ్చరికలు చేసి ఏర్పాటు ఉండాలి అందరికీ సురక్షితమైన మంచినీరు అందాలు చూడాలన్నారు

పంచాయతీల్లో చెత్తను డంపింగ్ యార్డ్ లో నిలువ చేయకుండా రీసైక్లింగ్ చెయ్యాలన్నారు. వ్యవసాయంలో రసాయన ఎరువులు పురుగుమందులు నిషేధించాలి జీవన ఎరువులు జీవనం మందులు ప్రోత్సహించాలన్నారు. సేంద్రీయ ఎరువులను వాడాలి ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించాలి ఆహార సర్వభౌమత్వాన్ని కాపాడాలి రిజర్వు ఫారెస్టను సంరక్షించాలన్నారు. సామాజిక అడవులను ప్రోత్సహించాలి పిల్లల హక్కులకు భంగం కలగకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పాఠశాల పరిసరాలలో ఎలాంటి పరిశ్రామికులు ఉండకూడదు అధికంగా మొక్కలు నాటాలన్నారు. పాఠశాలకు రెండు కిలోమీటర్ల పరిధిలో రసాయన ఎరువులు పురుగుమందులు చల్లడం గానీ పంబర్జోను ఏర్పాటు చేయాలన్నారు. పిల్లలకు పౌష్టికాహారం అందజేయాలి బడిలో పరిశుభ్రమైన గదులు త్రాగునీరు తరచూ చేతులు శుభ్రం చేసుకొని దానికి ఏర్పాట్లు శుభ్రమైన మరుగుదొడ్లు ఉండాలన్నారు. తుఫాన్ లో అంటీ ప్రకృతి విపత్తుల సమయములో ముందుగా పిల్లలను సురక్షితమైన సౌకర్యవంతమైన ప్రాంతంలో ఉంచాలన్నారు. ఎండ తీవ్రతపై

# ఏటేటా పెరుగుతున్న పర్యావరణ విధ్వంసం!

ఏటా పర్యావరణ దినోత్సవం జరుపుకుంటున్నా..మన వాతావరణంలో మార్పులు రావడం లేదు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా ఏటా జూన్ 5న మొక్కలు నాటడం, ఫోటలకు పోజులు ఇవ్వడం, సైకిల్ తొక్కడం వంటివన్నీ చేస్తున్న పాలకులు చిత్తశుద్ధితో పర్యావరణ పరిరక్షణ చర్యలకు పూనుకోవడం లేదు. పర్యావరణ విధ్వంసాన్ని ఆపేందుకు ఉపక్రమిచకపోవడం వల్ల ఎల్‌నినో లాంటి సమస్యలు ఉత్పాతంలా వచ్చి పడుతున్నాయి. ఈ యేడు కూడా నైరుతి ఆలస్యంగా ప్రవేశించింది. ఇంకా ఎండల తీవ్రత కొనసాగుతోంది. ఒకప్పుడు జూన్ మాసం వచ్చే వరకు జోరు వర్షాలు పడేవి. కానీ ఆ పరిస్థితి ఇప్పుడు ఎక్కడా కానరావడం లేదు. పెరుగుతన్న జనాభే పర్యావరణ విధ్వంసానికి మొదటి చేటుగా గుర్తిచాలి. పెరిగన జనాభా తమ అవసరాల కోసం పర్యవరణ విధ్వంసానికి పాల్పడుతోంది. దీనికి పాలకులే బాధ్యత వహించాలి. ఊరూరా చెరువులను మింగేస్తున్నారు. ఇసుకను,మట్టిని తోడస్తున్నారు. చెట్లను ఎడాపెడా నరికేస్తున్నారు. అడవులను ధ్వంసం చేస్తున్నారు. కొండలను ఆనవాళ్లు లేకుండా చేసేస్తున్నారు. నదీ, సముద్ర జలాలను కలుషితం చేస్తున్నారు. నాలాలను ఆక్రమిస్తున్నారు. ఇవన్నీ కూడా పర్యావరణ విధ్వంసానికి పరాకాష్ఠగా చూడాలి. పర్యావరణం అంటే భూమి, నీరు, గాలి, చెట్లు, జీవ జంతు జాతుల రూపంలో మన చుట్టూ ఉన్నది ప్రకృతి అని అర్థం చేసుకోలేక పోతున్నాం. అడవుల విధ్వంసం వల్ల చిరుతలు, పెద్దపులుల జానావాసాల్లోకి వచ్చి పడుతున్నాయి. పంచభూతాలను రక్షించుకోవడం అన్నది మానవ మనుగడకు, అభివృద్ధికి అత్యంత ఆవశ్యకం. మన చుట్టూ ఉన్న బాహ్య పర్యావరణం, రెండవది అంతర్గత పర్యావరణం. ఈ రెండింటినీ కూడా భగవంతుడే సృష్టించాడు. ఈ రెండింటి మధ్య సంబంధం ఉంది. దానిని మనం అర్థం చేసుకోవడం లేదు. పర్యావరణంలో జీవనానికి హాని కలిగించే భౌతిక, రసాయనిక, జీవ సంబంధమైన పదార్థాలు అవసరానికి మించిన పరిమాణంలో పోగయ్యాయి. దీనివల్ల ప్రతీ చోట వీటి సాంద్రత పెరిగి, పర్యావరణంలో అసమతుల్యత ఏర్పడి కాలుష్యం సంభవిస్తోంది. అందుకే నేడు ఈ పర్యావరణానికి నష్టం వాటిల్లుతోంది, దీనికి కారణం కాలుష్యం. హోలీ, దీపావళి, శరత్ పూర్ణిమ, వైశాఖి, మకర సంక్రాంతి, జన్మాష్టమి,రామ నవమి వంటి పర్వదినాలు ఆయా ఋతువులను అనుసరించి ప్రకృతి గొప్పతనాన్ని, సౌందర్యాన్ని మనకు తెలియ చేస్తున్నాయి. భారతీయ మహర్షులు యావత్ ప్రకృతిని, ప్రాకృతిక శక్తులను దైవ స్వరూపాలుగా ఆరాధించారు. సౌరశక్తిని సూర్యదేవునిగా కొలిచారు. భారతీయ సంస్కృతిలో జలాన్ని కూడా దేవీ స్వరూపం గా భావించారు. నదులను జీవనదాయిని అయిన మాతలుగా భావించారు. అందుచేతనే ప్రాచీన సంస్కృతి నదీ తీరాల వెంబడి ఉద్భవించి ముందుకు కొనసాగింది. భారతీయ సంస్కృతిలో అరటి, రావి, మఱ్రి, తులసి, మామిడి మొదలైన చెట్లను పూజిస్తారు. వీటిని రక్షించుకోవడం కోసమే వీటిని పూజించేవారు. చెట్టు జాతులను ఇలా పూజించి రక్షించుకోవడం మన సంస్కృతికి మూలాధారం. పర్యావరణం అంటే మనల్నీ, మనపరిసరాలనూ, చెట్టూ,పుట్టా, గాలీ, నీరు, కొండాకోనా, వాగూవంకా,పిట్టాపిచికా, అన్నిటినీ రక్షించుకోవడం అన్న అర్థంలో చెప్పారు. అయితే కాలక్రమేణా మనమే మన పరిసరాలను దెబ్బతీసు కుంటూ వస్తున్నారు. ఏది చేసినా ఆలోచన చేయడం లేదు. పాలకుల విధ్వంసకర విధానాలవల్ల భారతదేశంలో పర్యావరణం దెబ్బతింటోందనడంలో సందేహం లేదు. పర్యావరణ పరిరక్షణలో కఠిన చట్టాలు ఉండాల్సిందే. వాటిని అమలు చేయాల్సిందే. కానీ అలా జరగడం లేదు. జూన్ 5న విశ్వవ్యాప్తంగా పర్యావరణ దినోత్సవం జరుపుకుంటారు. దీన్ని పురస్కరించుకొని ఐక్యరాజ్య సమితి అంతర్జాతీయ పర్యావరణ కార్యక్రమాలు నిర్వహిస్తూ జాగృతపరిచే ప్రయత్నాలు చేస్తుంది. ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని ఐక్యరాజ్యసమితి 1972లో ప్రారంభించింది. ఈ సందర్భంగా ఐక్యరాజ్యసమితి ప్రపంచ సమ్మేళనం ఒకటి నిర్వహించింది. అన్ని దేశాలను ఆహ్వానించింది.



స్వీడన్ లో నిర్వహించిన ఈ సమ్మేళనంలో సుమారు 119 దేశాలు పాల్గొన్నాయి. అలా ప్రతి సంవత్సరం జూన్ 5న ప్రపంచ పర్యావరణ దినోత్సవం జరుపుకుంటున్నాం. ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశ్యం ప్రజలకు పర్యావరణం పట్ల అవగాహన కలిగించడం అని వేరుగా చెప్పాల్సిన అవసరం లేదు. భూగోళంపై 80శాతం జలం విస్తరించి ఉంది. అయినప్పటికీ తాగడానికి ఉపయోగపడే శుద్ధమైన నీరు దొరకడం లేదు. స్వచ్ఛమైన నీటి లభ్యత మూడు శాతం కంటే తక్కువగా ఉంది. ఎక్కువ శాతం నీరు కలుషితమై లేదా ఉప్పు నీటి రూపంలో ఉంది. లభించే కొద్దిపాటి శుద్ధజలం మానవ చర్యలవల్ల పనికిరాకుండా పోతోంది. దీనివల్ల కేవలం మనుషులేకాక సమస్త ప్రాణికోటి, ముఖ్యంగా జలచరాలు తీవ్రంగా ప్రభావితం అవుతున్నాయి. భూగర్భజల కాలుష్యాన్ని ఆపడానికి మనం తీవ్రంగా ప్రయత్నం చేయాల్సి ఉంటుంది. ఎందుకంటే వ్యవసాయానికి, త్రాగడానికి స్వచ్ఛమైన నీరు అత్యంత ఆవశ్యకం. జలాన్ని సంరక్షించడం, పరిశుభ్రంగా ఉంచడం మనందరి నైతిక బాధ్యత. మన సంస్కృతిలో నదులను మాతగా పూజిస్తారు. కానీ తల్లిగా భావించే గంగ, యమున, గోదావరి వంటి నదుల పరిస్థితి ఎంత దారుణంగా ఉందో చూడవచ్చు.నివాస ప్రాంతాల నుంచి వచ్చే వ్యర్థాలు, చెత్త చెదారం, పరిశ్రమల నుండి వచ్చే విషతుల్య రసాయనాలు నదులలో కలుస్తున్నా, పాలకులు పట్టించుకోవడంలేదు. ప్రజలు అంతకు మించి అన్నట్లు మిన్నకుంటున్నారు. దీని పర్యవసానంగా దేశంలో ఉన్న ప్రముఖ నదులన్నీ పెద్ద మురికి కాలువలుగా మారిపోయాయి. కాబట్టి నదులను కాపాడుకోవడానికి మనమంతా సంకల్పబద్ధులం కావాలి. వృక్షాలను నిర్దాక్షిణ్యంగా నరికి వేయడం కారణంగా నీటిని సంరక్షించే వృక్షజాతులు తరిగిపోయి అనావృష్టి సమస్య ఉత్పన్నమవుతుంది. కాబట్టి పట్టణాలలో పెద్ద ఎత్తున మొక్కలు నాటాలి. నదుల కాలువలను ఎప్పటికప్పుడు శుభ్రపరుస్తూ వాటిని సంరక్షించుకోవాలి. ప్రస్తుతం పెరుగుతున్న పట్టణీకరణ, వాహనాల నుండి వచ్చే పొగతో వాయు కాలుష్యం పెరిగిపోతోంది. మానవ ప్రేరిత చర్యల వల్ల వాతావరణంలో కొన్ని విషపూరితమైన వాయువులు చేరి, ప్రాణవాయువు తగ్గిపోతోంది. మనకు జీవితాన్ని ప్రసాదించి, జీవనం కోసం ఉపయోగ పడుతున్న భూమిని తన స్వార్థ ప్రయోజనాలు, సుఖభోగాల కోసం అనేక రకాలుగా నష్టపరుస్తున్నాడు. ఆహారం, జీవనాన్ని ఇచ్చే భూమిని నాశనం చేస్తున్నాడు. గృహ వ్యర్థాలు, చెత్తాచెదారం వల్ల భూసారం దెబ్బ తింటోంది. మన దేశంలో ప్రతి రోజూ 15 వేల టన్నుల కంటే ఎక్కువగా చెత్త ఉత్పత్తి అవుతోంది. వివిధ రకాల ప్లాస్టిక్ వ్యర్థాలు కొన్ని వందల సంవత్సరాల వరకు భూమిలో నాశనం కాకుండా నిల్వ ఉండి భూమి ఉత్పాదక శక్తిని తగ్గిస్తున్నాయి. పశుపక్ష్యాదులు వీటిని తినడం వల్ల చనిపోతున్నాయి. పెరుగుతున్న జనాభా, తరుగుతున్న ఉత్పాదకత మానవ జాతి మనుగడకే ప్రమాదం. దీని ప్రభావం పర్యావరణంపై పడుతుంది. ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకుని పర్యావరణ పరిరక్షణకు పాలుపడాల్సిన అవసరం ఉంది.

# స్వల్పంగా తగ్గిన బంగారం ధరలు

**• 24 క్యారెట్ల 10 గ్రాముల పసిడి ధర రూ.1,55,730**



**న్యూఢిల్లీ,జూన్5:** భారత్‌లో బంగారం ధరల్లో పతనం కొనసాగుతోంది. గత రెండు రోజులుగా తగ్గిన బంగారం ధరలో శుక్రవారం కూడా స్వల్ప స్థాయిలో కొత పడింది. అయితే, కొన్ని రోజులుగా స్థిరంగా ఉంటున్న వెండి ధర మాత్రం తగ్గింది. గుడ్ రిటర్న్స్ వెబ్‌సైట్ ప్రకారం, ఉదయం 10.30 గంటల సమయంలో హైదరాబాద్ బులియన్ మార్కెట్‌లో 24 క్యారెట్ల 10 గ్రాముల పసిడి ధర రూ.1,55,730కు పడిపోయింది. నిన్నటి ముగింపుతో పోలిస్తే ధరలో రూ.380ల మేర కోత పడింది. ఇక 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర కూడా రూ.350ల మేర తగ్గి రూ.1,42,750కు చేరుకుంది. ఇక నగరంలో కిలో వెండి ధరలో రూ.5 వేల మేర కోత పడింది. ప్రస్తుతం కిలో వెండి రూ.2.8 లక్షలుగా ఉంది. విజయవాడలో కూడా దాదాపు ఇవే రేట్స్ ఉన్నాయి. ఇక దేశవ్యాప్తంగా 24 క్యారెట్ల 10 గ్రాముల పసిడి ధర సగటున రూ.350ల మేర తగ్గింది. చెన్నైలో ప్రస్తుతం 24 క్యారెట్ల పసిడి ధర రూ.1,57,960గా ఉంది. 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,44,300గా ఉంది. ముంబైలో 24 క్యారెట్ల బంగారం ధర రూ.1,55,730గా, 22 క్యారెట్ల పసిడి ధర రూ.1,42,750గా ఉంది. దేశరాజధాని ఢిల్లీలో 24 క్యారెట్ల పసిడి ధర రూ.1,55,880గా, 10 గ్రాముల ఆర్నమెంటల్ పసిడి ధర రూ.1,42,900గా ఉంది. అంతర్జాతీయ మార్కెట్‌లో ప్రస్తుతం ఔన్స్ (31.10 గ్రాములు) 24 క్యారెట్ల పసిడి ధర 4,444 డాలర్ల వద్ద, ఔన్స్ వెండి ధర 72 డాలర్ల వద్ద కొనసాగుతోంది.పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు, విదేశీ సంస్థాగత పెట్టుబడుల నిరవధిక ఉపసంహరణ నేపథ్యంలో కొత్త పెట్టుబడుల విషయంలో మదుపరులు వేచి చూసే ధోరణిని ప్రదర్శిస్తున్నారని మార్కెట్ వర్గాలు పేర్కొన్నాయి. విదేశీ సంస్థాగత ఇన్వెస్టర్లు బుధవారం రూ.5,616.56 కోట్లు, గురువారం రూ.4,447.06 కోట్ల నికర విక్రయాలు జరిపారు. డాలర్‌తో రూపాయి మారకం విలువ 2 పైసలు పెరిగి రూ.95.74 వద్ద ముగిసింది. అంతర్జాతీయ మార్కెట్లో బ్రెంట్ ముడి చమురు పీపా ధర ఒకదశలో 2.5 శాతానికి పైగా తగ్గి 95.33 డాలర్లకు దిగివచ్చింది. ఢిల్లీ మార్కెట్లో 10 గ్రాముల మేలిమి బంగారం ధర రూ.700 పెరిగి రూ.1,60,300 పలకగా.. కిలో వెండి రూ.3,800 తగ్గుదలతో రూ.2,65,700కు దిగివచ్చింది. ఇంటర్నేషనల్ మార్కెట్లో ఔన్స్ (31.10 గ్రాములు) బంగారం ధర 4,472 డాలర్లు, సిల్వర్ 73.56 డాలర్ల స్థాయిలో ట్రేడయ్యాయి.

# వైభవంగా శ్రీకళ్యాణ వేంకటేశ్వరుడి బ్రహ్మోత్సవాలు



**• శాస్త్రోక్తంగా చక్రస్నానం నిర్వహణ**

**తిరుపతి,జూన్5:** తిరుపతి సమీపంలోని నారాయణవనంలోని శ్రీ పద్మావతి సమేత శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాల్లో చివరి రోజైన శుక్రవారం చక్రస్నానం వైభవోపేతంగా, శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ దివ్య ఘట్టాన్ని దర్శించేందుకు పెద్ద సంఖ్యలో తరలివచ్చిన భక్తులు భక్తి పారవశ్యంలో పుణ్యస్నానాలు ఆచరించి స్వామివారి అనుగ్రహాన్ని పొందారు. అంతకుముందు ఉదయం 7 గంటల నుండి 8.15 గంటల వరకు స్వామి, అమ్మవార్లకు పల్లకీ ఉత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. అనంతరం పుష్కరిణి సమీపంలో శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామివారికి, శ్రీ సుదర్శన చక్రత్తాళ్వార్లకు స్నపన తిరుమంజనం ఘనంగా నిర్వహించారు. ఉదయం 9.15 గంటల నుండి 10.30 గంటల వరకు పాలు, పెరుగు, తేనె, కొబ్బరినీళ్లు, పసుపు, చందనంతో అభిషేకాలు నిర్వహించి విశేష పూజలు చేశారు. అనంతరం ఉదయం 10.30 గంటలకు శ్రీ సుదర్శన చక్రత్తాళ్వార్లకు చక్రస్నానం ఘనంగా నిర్వహించారు. తొమ్మిది రోజుల పాటు నిర్వహించిన బ్రహ్మోత్సవాల్లో జరిగిన అన్ని సేవలు సఫలమై, లోకక్షేమం, సకాల వర్షాలు, ప్రజల సుఖశాంతులు, ఆయురారోగ్యాల కోసం చక్రస్నానం నిర్వహించినట్లు ఆగమ పండితులు తెలిపారు. బ్రహ్మోత్సవాల్లో పాల్గొని చక్రస్నానాన్ని దర్శించిన భక్తులు సమస్త పాప విముక్తులై, ఐశ్వర్యాలు, ధనధాన్య సమృద్ధిని పొందుతారని విశ్వాసం. రాత్రి 7 గంటల నుండి 8 గంటల వరకు ధ్వజావరోహణం నిర్వహించి తొమ్మిది రోజుల పాటు వైభవంగా సాగిన బ్రహ్మోత్సవాలకు పూర్ణాహుతి పలుకనున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ డిప్యూటీ ఈవో నాగరత్న, సూపరింటెండెంట్ శ్రీనివాసులు రెడ్డి, టెంపుల్ ఇన్‌స్పెక్టర్లు నాగరాజు, చెంగల్రాయులు, అర్చకులు, అధికారులు, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# యధాతథంగా ఆర్‌బిఐ కీలక వడ్డీరేట్లు



**ద్రవ్యపరపతి విధానం ప్రకటించిన ఆర్‌బిఐ**

**రెపోరేటును యథాతథంగా కొనసాగిస్తూ నిర్ణయం**

**ఆర్‌బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా వెల్లడి**

**ముంబై,జూన్5:** రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆర్‌బీఐ కీలక వడ్డీరేట్లను మరోసారి యథాతథంగా ఉంచింది. ఈ మేరకు ద్రవ్య పరపతి విధాన సమీక్ష నిర్ణయాలను ఆర్‌బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా శుక్రవారం వెల్లడించారు. ఈసారి రెపో రేటులో ఎలాంటి మార్పు లేదని, 5.25 శాతం వద్దే కొనసాగిస్తున్నట్లు తెలిపారు. కీలక వడ్డీరేట్లను ఆర్‌బీఐ సవరించకపోవడం వరుసగా ఇది మూడోసారి కావడం గమనార్హం. ఇంతకుముందు ఫిబ్రవరి, ఏప్రిల్ నెలల్లో జరిగిన ద్రవ్య పరపతి సమీక్షల్లోనూ రిజర్వ్ బ్యాంక్ వడ్డీరేట్లను మార్చకుండా ఇలాగే ఉంచింది. అంతర్జాతీయ మార్కెట్లో అస్థిరత, పశ్చిమాసియా సంక్షోభం కొనసాగుతున్న తరుణంలో దేశీయ ఆర్థిక వ్యవస్థను సురక్షితంగా ఉంచేందుకే ఆర్‌బీఐ ఈ నిర్ణయం తీసుకున్నట్టు ప్రకటించింది. ఈసారి రెపో రేటులో ఎలాంటి మార్పు లేదని, 5.25 శాతం వద్దే కొనసాగిస్తున్నట్లు తెలిపారు. కీలక వడ్డీరేట్లను ఆర్‌బీఐ సవరించకపోవడం వరుసగా ఇది మూడోసారి కావడం గమనార్హం.ఈ ఏడాది ఫిబ్రవరి, ఏప్రిల్‌లో జరిగిన సమీక్షల్లోనూ ఈ వడ్డీరేట్లను రిజర్వ్ బ్యాంక్ యథాతథంగా ఉంచిన సంగతి తెలిసిందే. అయితే, గతేడాది మాత్రం వీటిని పలుమార్లు సవరించింది. 2025 ఫిబ్రవరి, ఏప్రిల్‌లో కీలక వడ్డీ రేట్లను 25 బేసిస్ పాయింట్ల మేర తగ్గించిన ఆర్‌బీఐ.. జూన్ సమీక్షలో ఏకంగా 50 బేసిస్ పాయింట్లు కోత పెట్టింది. ఆ తర్వాత డిసెంబరులో మరో పావుశాతం తగ్గించింది. దీంతో గతేడాది మొత్తంగా రెపో రేటు 1.25 శాతం వరకు దిగొచ్చింది. సవాళ్ల నడుమ ప్రపంచ ఆర్థికవ్యవస్థ అనిశ్చితిలో కొనసాగుతోంది. ఇలాంటి పరిస్థితుల్లో మనకు ఎదురయ్యే ఆటుపోట్లను తక్కువ నష్టంతో తట్టుకోగలమని విశ్వాసంతో ఉన్నాం. ఇంధన ధరలు అధికంగా ఉండటంతో వృద్ధి నెమ్మదించింది. ద్రవ్యోల్బణం పెరుగుతోంది. దీనికి తోడు ఈ ఏడాది వర్షపాతం సాధారణం కన్నా తక్కువ ఉండటం కూడా ప్రభావం చూపించనుంది. అయితే, ఆహార నిల్వలు సరిపడా ఉండటం ఊరటనిచ్చే అంశం. అంతర్జాతీయంగా బలహీన డిమాండ్, రవాణా ఖర్చులు పెరగడం వంటివి ఎగుమతులకు సవాల్‌గా మారాయి. అయితే, దేశీయ ఆర్థిక కార్యకలాపాలు మాత్రం చాలావరకు స్థిరంగా ఉన్నాయి. 2026-27 ఆర్థిక సంవత్సరానికి జీడీపీ వృద్ధి రేటు అంచనాలను 6.9శాతం నుంచి 6.6శాతానికి తగ్గిస్తున్నాం. రిటైల్ ద్రవ్యోల్బణం అంచనాలను కూడా 4.6 శాతం నుంచి 5.1శాతానికి పెంచుతున్నాం. విదేశీ పెట్టుబడులను ఆకర్షించేందుకు ప్రభుత్వ సెక్యూరిటీల్లో విదేశీ పోర్ట్‌ఫోలియో మదుపర్లకు నిబంధనలను సరళీకరించాం. ఈక్విటీ మార్కెట్‌లో ఎన్‌ఆర్‌ఐలు, ఓవర్సీస్ సిటిజన్స్ పెట్టుబడుల పరిమితిని పెంచాం. ఎక్స్ఛేంజ్ రేట్‌పై ఆర్‌బీఐ విధానాల్లో ఎలాంటి మార్పు లేదు. మన దేశీయ కరెన్సీ రూపాయికి నిర్దిష్టమైన రేటును నిర్ణయించాలనుకోవడం లేదు. పశ్చిమాసియా యుద్ధం నేపథ్యంలో ఆర్థికంగా ఎలాంటి సవాళ్లనైనా ఎదుర్కొనేందుకు ఆర్‌బీఐ సిద్ధంగా, అప్రమత్తంగా ఉంది.

# ఐరన్ ట్యాబ్లెట్లను వాడుతున్నారా అయితే ఈ సూచనలను పాటించాల్సిందే



దేశంలో రక్తహీనత (అనీమియా) ఇప్పటికీ ప్రధాన ప్రజారోగ్య సమస్యగా కొనసాగుతోంది. ముఖ్యంగా మహిళలు, పిల్లల్లో ఈ సమస్య అధికంగా కనిపిస్తోంది. శరీరానికి అవసరమైన ఇనుము (ఐరన్) లోపించడం వల్ల రక్తహీనత ఏర్పడుతుంది. అయితే ఐరన్ లోపాన్ని భర్తీ చేసేందుకు చాలా మంది ఐరన్ ట్యాబ్లెట్లను తీసుకుంటున్నప్పటికీ, వాటిని సరైన పద్ధతిలో తీసుకోకపోవడం వల్ల ఆశించిన ఫలితాలు కనిపించడం లేదని ఆరోగ్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఐరన్ శరీర ఎదుగుదల, అభివృద్ధికి అత్యంత అవసరమైన ఖనిజం. ఇది రక్తంలోని హిమోగ్లోబిన్ తయారీలో కీలక పాత్ర పోషిస్తుంది. అలాగే కండరాల్లో ఆక్సిజన్‌ను నిల్వ చేసే మయోగ్లోబిన్, కొన్ని హార్మోన్ల ఉత్పత్తికి కూడా ఐరన్ అవసరం. అందువల్ల ఐరన్ లోపం ఉంటే వైద్యుల సలహా మేరకు ఐరన్ అధికంగా ఉండే ఆహారంతోపాటు సప్లిమెంట్లను కూడా తీసుకోవాల్సి ఉంటుంది.

**ఎప్పుడు తీసుకోవాలి..**

అయితే ఐరన్ ట్యాబ్లెట్లను ఎప్పుడు, ఎలా తీసుకోవాలన్నది కూడా చాలా ముఖ్యం. నిపుణుల సూచనల ప్రకారం ఐరన్ ట్యాబ్లెట్లను ఉదయం పరగడుపున తీసుకోవడం ఉత్తమం. చాలామంది రోజూ తీసుకుంటే త్వరగా హిమోగ్లోబిన్ పెరుగుతుందని భావిస్తారు. కానీ కొన్ని పరిశోధనల ప్రకారం ప్రత్యామ్నాయ రోజుల్లో (ఒక రోజు విడిచి ఒక రోజు) తీసుకోవడం వల్ల శరీరం ఐరన్‌ను మరింత సమర్థవంతంగా గ్రహించే అవకాశం ఉందని చెబుతున్నారు. ఐరన్ సప్లిమెంట్లతోపాటు విటమిన్-సి తీసుకోవడం కూడా ప్రయోజనకరంగా ఉంటుంది. నారింజ రసం లేదా నిమ్మరసం వంటి విటమిన్-సి పానీయాలతో ఐరన్ ట్యాబ్లెట్లను తీసుకుంటే శరీరంలో ఐరన్ శోషణ మెరుగుపడుతుంది. దీంతో ఐరన్ స్థాయిలు పెరగడంలో సహాయపడుతుంది.

**వీటితో కలిపి వద్దు..**

అదే సమయంలో కొన్ని పదార్థాలతో కలిసి ఐరన్ ట్యాబ్లెట్లను తీసుకోవడం మానుకోవాలి. ముఖ్యంగా టీ, కాఫీ, కాల్షియం సప్లిమెంట్లతో ఐరన్ ట్యాబ్లెట్లను తీసుకుంటే ఐరన్ శోషణ తగ్గే అవకాశం ఉంటుంది. టీలో ఉండే టానిన్లు, కాఫీలోని కెఫిన్, కాల్షియం వంటి పదార్థాలు శరీరం ఐరన్‌ను గ్రహించే సామర్థ్యాన్ని తగ్గిస్తాయని ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు. ఐరన్ సప్లిమెంట్లను తీసుకోవడం ప్రారంభించిన తర్వాత కొద్ది రోజుల్లోనే హిమోగ్లోబిన్ స్థాయిలు మెరుగుపడ తాయి. అయితే శరీరంలోని ఐరన్ నిల్వలు పూర్తిగా పునరుద్ధరించబడటానికి మరింత సమయం అవసరం అవుతుంది. అందుకే ఐరన్ స్థాయిలు సాధారణ స్థితికి వచ్చినా వైద్యుల సూచన మేరకు కనీసం మూడు నుంచి ఆరు నెలల పాటు సప్లిమెంట్లను కొనసాగించడం అవసరమని నిపుణులు చెబుతున్నారు.

ఐరన్ లోపాన్ని సరిచే యడంలో ట్యాబ్లెట్లు మాత్రమే కాకుండా సరైన పద్ధతిలో వాటిని తీసుకోవ డం కూడా కీలక పాత్ర పోషిస్తుంది. పరగడు పున తీసుకోవడం, విటమిన్-సితో కలిపి వాడడం, టీ-కాఫీకి దూరంగా ఉండడం, చికిత్సను మధ్యలో ఆపకుండా కొనసాగి ంచడం వంటి చిన్న జాగ్రత్తలు పాటిస్తే రక్తహీనత నుంచి త్వరగా కోలుకునే అవకాశం ఉంటుందని ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు.

# ఆరోగ్యంగా ఉండాలంటే ఈ 5 సింపుల్ యోగాసనాలు చేయడం బెస్ట్




శరీరంలోని అవయవాలు సరిగా పనిచేయాలంటే రక్త ప్రసరణ సక్రమంగా ఉండాలి. అయితే నేటి బిజీ జీవనశైలిలో చాలా మంది శారీరక కదలికలు తగ్గించడంతో రక్త ప్రసరణ మందగిస్తుంది. దీని వల్ల గుండె సమస్యలు సహా అనేక ఆరోగ్య సమస్యలు రావచ్చు. కానీ కొన్ని యోగాసనాలను ప్రతిరోజూ చేస్తే రక్త ప్రసరణను మెరుగుపరచవచ్చు.

**సర్వాంగాసనం**

సర్వాంగాసనం (భుజాల మీద నిలబడే ఆసనం) అనేది మొత్తం శరీరానికి ప్రయోజనం చేకూర్చే ఒక శక్తివంతమైన విలోమ యోగాసనం. ఇది థైరాయిడ్ గ్రంథిని ఉత్తేజపరచడం, రక్త ప్రసరణను, జీర్ణక్రియను మెరుగుపరచడం, ఒత్తిడిని తగ్గించడంలో సహాయపడుతుంది.

**ఉష్ట్రాసనం**

ఈ ఆసనం రక్త ప్రసరణను పెంచి జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. వెన్నునొప్పి, ఒత్తిడి, ఆందోళనను తగ్గిస్తుంది. మోకాళ్లపై కూర్చుని వెనక్కి వాలి చేతులతో చీలమండలను పట్టుకోవాలి. ఛాతిని పైకి ఎత్తి 10--20 సెకన్లు ఉండాలి. తర్వాత మెల్లగా కూర్చోవాలి.

**అధో ముఖ శ్వానాసనం**

ఈ ఆసనం తలకు రక్త ప్రసరణను పెంచుతుంది. అలసట తగ్గించి వెన్నెముకను బలపరుస్తుంది. మోకాళ్లపై నిలబడి, చేతులు నేలపై ఉంచి తుంటిని పైకి ఎత్తాలి. శరీరం 'ఎ' ఆకారంలో ఉండాలి.

**త్రికోణాసనం**

ఈ ఆసనం శరీరానికి సమతుల్యత ఇస్తుంది. రక్త ప్రసరణ మెరుగుపడుతుంది, శరీర భంగిమ కూడా సరిగా ఉంటుంది. పాదాలను దూరంగా ఉంచి నిలబడి, ఒక వైపు వంగి ఒక చేతిని కాలి వద్ద ఉంచి, మరో చేతిని పైకి ఎత్తాలి.

**విపరీత కరణి**

ఇది చాలా సులభమైన ఆసనం. కాళ్లను గోడకు ఆనించి పైకి ఎత్తి పడుకోవాలి. రక్త ప్రసరణ మెరుగుపడటంతో పాటు ఒత్తిడి తగ్గుతుంది. నిద్రలేమికి కూడా ఉపయోగపడుతుంది.

**జాగ్రత్తలు**

అధిక రక్తపోటు, గుండె సమస్యలు ఉన్నవారు ముందుగా వైద్యుడిని సంప్రదించాలి.
గర్భిణీలు ఈ ఆసనాలు చేయకూడదు.
మెడ లేదా కంటి సమస్యలు ఉన్నవారు నిపుణుల సలహా తీసుకోవాలి.
ఈ యోగాసనాలను క్రమం తప్పకుండా చేస్తే రక్త ప్రసరణ మెరుగై శరీరం ఆరోగ్యంగా ఉంటుంది.

# మామిడి పండ్లను కొంటున్నారా పండ్లు నాణ్యంగా ఉన్నాయా లేదా ఇలా గుర్తించండి



వేసవి కాలంలో ఎక్కువగా దొరికే పండ్లల్లో మామిడిపండ్లు ఒకటి. తియ్యని రుచి, రసభరితమైన గుజ్జు, ఆహ్లాదకరమైన సువాసనతో ఉండే మామిడి పండ్లను చిన్నా పెద్దా అనే తేడా లేకుండా అందరూ ఇష్టపడతారు. అయితే మార్కెట్‌లో కనిపించే ప్రతి మామిడి పండు ఒకే రకమైన నాణ్యతను కలిగి ఉండదు. కొన్ని పండ్లు పూర్తిగా పక్వానికి రాకముందే కోసి అమ్ముతుంటే, మరికొన్ని అతిగా పండిపోవడం లేదా సరైన రుచి లేకపోవడం జరుగుతుంది. అందుకే మామిడి పండ్లను కొనుగోలు చేసే సమయంలో కొన్ని విషయాలను తప్పనిసరిగా గమనించాలని నిపుణులు సూచిస్తున్నారు. మామిడి పండును ఎంపిక చేసే సమయంలో ముందుగా దాని వాసనను పరిశీలించాలి. సాధారణంగా బాగా పండిన మామిడి పండు కాడ దగ్గర నుంచి తియ్యని, సహజమైన సువాసన వస్తుంది. వాసన లేకపోతే లేదా చాలా స్వల్పంగా ఉంటే ఆ పండు ఇంకా పూర్తిగా పండలేదని అర్థం. అలాంటి పండ్లను ఇంట్లో కొన్ని రోజులు ఉంచితే పక్వానికి వచ్చే అవకాశం ఉంటుంది.

**చేతితో మెల్లగా నొక్కితే..**

పండును చేతితో మెల్లగా నొక్కి దాని గట్టితనాన్ని కూడా పరీక్షించాలి. సరైన పక్వానికి వచ్చిన మామిడి పండు స్వల్పంగా మెత్తగా అనిపిస్తుంది. అయితే మరీ ఎక్కువగా మెత్తగా ఉంటే అది అతిగా పండిపోయి ఉంటుంది. అలాగే చాలా గట్టిగా ఉంటే ఇంకా పక్వానికి రాలేదని భావించాలి. మామిడి పండు రంగును మాత్రమే ఆధారంగా తీసుకుని నిర్ణయం తీసుకోవడం సరైంది కాదు. ఎందుకంటే వివిధ రకాల మామిడి పండ్లకు వేర్వేరు రంగులు ఉంటాయి. అందువల్ల రంగు కంటే పండు పై తొక్కను జాగ్రత్తగా పరిశీలించడం మంచిది. కోతలు, గాయాలు, నల్లని మచ్చలు లేదా దెబ్బతిన్న భాగాలు ఉన్న పండ్లను కొనకూడదు. తొక్కపై ముడతలు కనిపించే మామిడి పండ్లను కూడా నివారించడం మంచిది. సాధారణంగా ముడతలు పడటం అంటే పండులోని తేమ తగ్గిపోయిందని, తాజాదనం కోల్పోయిందని సూచిస్తుంది. మంచి మామిడి పండు బొద్దుగా, దృఢంగా, ఆకర్షణీయమైన ఆకారంలో ఉంటుంది.

**బరువు కూడా ముఖ్యమే..**

మామిడి పండును చేతిలోకి తీసుకుని దాని బరువును కూడా గమనించాలి. ఒకే పరిమాణంలో ఉన్న రెండు పండ్లలో ఎక్కువ బరువుగా ఉన్న పండులో సాధారణంగా ఎక్కువ గుజ్జు, రసం ఉండే అవకాశం ఉంటుంది. అందువల్ల బరువైన పండ్లను ఎంపిక చేయడం మంచిది.

సహజంగా పండిన మామిడి పండ్లను గుర్తించడం కూడా చాలా ముఖ్యం. సహజ పద్ధతిలో పండిన పండ్లు సాధారణంగా సమానమైన రంగుతోపాటు తియ్యని సువాసనను కలిగి ఉంటాయి. మరీ అసహజంగా ప్రకాశవంతమైన రంగు కనిపించడం లేదా కొన్ని ప్రాంతాల్లో మాత్రమే పండినట్లుగా ఉండటం రసాయనాల సహాయంతో పండించిన సంకేతంగా ఉంటుంది. మామిడి పండ్లను కొనుగోలు చేసే సమయంలో వాసన, గట్టితనం, పై తొక్క పరిస్థితి, బరువు, తాజాదనం వంటి అంశాలను పరిశీలిస్తే మంచి నాణ్యత గల పండ్లను ఎంపిక చేయడం సులభమవుతుంది. ఈ చిన్న జాగ్రత్తలు పాటిస్తే ప్రతి సారి తియ్యగా, రసభరితంగా, రుచికరంగా ఉండే మామిడి పండ్లను ఆస్వాదించవచ్చు.

# శక్తిమేర పనిచేసే కొత్తిమీర



శక్తిమేర పనిచేసే కొత్తిమీరకొత్తిమీర పరిమళం దాని ఆకులలో కన్నా వేళ్ళలోనే ఎక్కువ. తెలుగువాళ్ళు ఏ కారణం చేతో వేళ్ళని పారేసి, ఆకులు మాత్రమే వాడు తున్నారు. కానీ, థాయిలాండ్ వంటకాల్లో కొత్తి మీర వేళ్ళనే ఎక్కువ వాడతారు. లేత కొత్తిమీర వేళ్ళను శుభ్రపరచి, ఆకులతో సహా నూరి పచ్చడి చేసుకోవచ్చు. ఎక్కువ ఆరోగ్యదాయకం కూడా! ముదిరిన వేళ్ళను చిన్న ముక్కలుగా తరిగి, నేతి బొట్టు వేసి, దోరగా వేగించితే ఆ వేళ్ళలోంచి సుగంధం బయటకు వస్తుంది. వాటిని పులుసులోనూ, చారులోనూ వాడుకోవచ్చు.

కొత్తిమీర వేళ్ళతో సహా దంచి రసం తీసుకుని తాగితే జ్వరం వెంటనే తగ్గుతుంది. మానసిక ఆందోళనలను అదుపు చేస్తుంది. నిద్రపట్టిస్తుంది. విషదోషాలను హరిస్తుంది. బీపీని తగ్గిస్తుంది. పైత్య వికారాలు, తలతిరు గుడు వ్యాధులలో ఈ రసం పనిచేస్తుంది. చలవనిస్తుంది. పేగులు, కిడ్నీలు, లివరుకు సంబంధించిన సమస్యలపైన పనిచేస్తుంది. దప్పిక తీరుస్తుంది. గుండెకు బలాన్నిస్తుంది. మల మూత్రాలు ఫ్రీగా అయ్యేలా చేస్తుంది. అమీబియాసిస్ వ్యాధిలో బ్యాక్టీరియాని ఎదుర్కొంటుంది.

మూత్రాశయ వ్యాధులు, మూత్రంలోంచి వీర్యం పోతున్న వారికి దీని ఆకురసం మంచిది. పేగుపూతకు విలువైన ఔషధం. నరాల జబ్బులు, చర్మవ్యాధులు, ఎలర్జీ సంబంధ వ్యాధుల్లో ఇది ఔషధమే! కామెర్లను, రక్తహీన తను తగ్గిస్తుంది. సున్నితమైన శరీరతత్వం వున్న వారికి కొత్తిమీర మంచి నేస్తం. కళ్ళ మంటలు, కళ్లు ఎర్రపడటం, తలనొప్పి, తలలో వేడి తగ్గుతాయి. తరచూ నోటిపూత, పళ్ళ లోంచి నెత్తురు కారడం లాంటి వ్యాధులు వచ్చేవారు కొత్తిమీర ఆకుల రసాన్ని తేనెకలిపి తాగితే నోటిపూత, పేగుపూత, అరికాళ్ల మం టలు, గుండెలో మంటగా ఉండటంతగ్గుతాయి.

సూప్ లాంటి పేర్లతో తయారు చేసుకొనే సాసేజీ వంటకాల్లో కొత్తిమీర, ధని యాల పొడి తగినంత చేర్చుకొంటే ఆ వంటకం ఆరోగ్యకరంగా వుంటుంది. ఆమ్లెట్లు, చట్నీలు, కుకీలు, కేకులు, చాట్ మసాలాలు ఇవన్నీ కొత్తిమీరకు అనుకూలంగా ఉంటాయి. కొత్తిమీరని మెత్తగా రుబ్బిన గుజ్జుని వేడి అన్నంలో కలిపి తాలింపు పెట్టిన కొత్తిమీర రైస్ రుచిగా జీర్ణశక్తిని బలసంపన్నం చేసేదిగా వుంటుంది. బిరియానీ. ఫ్రైడ్ రైస్ లకన్నా మేలైనది.

చింత ఆకుని కొత్తిమీరని నీడన ఎండించి వాటికి సమానమైన తూకంతో ధనియాలు ఇతర సుగంధ ద్రవ్యాలను వేగించి కలిపి నూరిన కారప్పొడి ఆరోగ్యదాయకం. ధనియాలు, మిరియాలు, జీలకర్ర వగైరా సుగంధ ద్రవ్యాలను, ఎత్తుకెత్తు కొత్తిమీరని కలిపి మిక్సీ పట్టి కాచిన చారు జీర్ణ ప్రక్రియకు తోడ్పడుతుంది.

# ఫిట్‌నెస్ కోసం భోజనం మానేస్తున్నారా జాగ్రత్త




**భోజనం మానేస్తే ఏమవుతుంది**

పగటిపూట తగినంత ఆహారం తీసుకోకపోతే సాయంత్రం సమయంలో ఎక్కువ ఆకలి వేస్తుంది. దీంతో రాత్రిపూట అధికంగా తినడం లేదా జంక్ ఫుడ్ తినే అవకాశం పెరుగుతుంది. ఇది జీర్ణవ్యవస్థపై ప్రతికూల ప్రభావం చూపుతుంది. అందుకే ఉపవాసం చేయడం లేదా భోజనం మానేయడం ఫిట్‌నెస్‌కు పరిష్కారం కాదని నిపుణులు చెబుతున్నారు.

**బరువు తగ్గడానికి ఏమి చేయాలి**

భోజనం మానేయడం కంటే సమతుల్య ఆహారం తీసుకోవడం చాలా మంచిదని నిపుణులు సూచిస్తున్నారు. ఆహారంలో ప్రోటీన్, ఫైబర్, ఆరోగ్యకరమైన కొవ్వులు ఉండేలా చూసుకోవాలి. ఇవి శరీరానికి అవసరమైన శక్తిని అందించి వ్యాయామ సామర్థ్యాన్ని పెంచుతాయి.

**క్రాష్ డైట్‌లకు వీడ్కోలు చెప్పండి**

త్వరగా బరువు తగ్గాలనే ఉద్దేశంతో చేసే క్రాష్ డైట్‌లు, డిటాక్స్ టీల వంటి పద్ధతులు దీర్ఘకాలంలో ఆరోగ్యానికి హానికరంగా మారవచ్చు. శరీరానికి అవసరమైన పోషకాలు అందించే సమతుల్య ఆహారమే నిజమైన ఫిట్‌నెస్‌కు దారి చూపుతుంది. సరైన సమయానికి తినడం, క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం, తగినంత నీరు తాగడం, మంచిగా నిద్రపోవడం ఆరోగ్యకరమైన జీవనశైలికి అవసరమని నిపుణులు సూచిస్తున్నారు.

# అరటితో 'ఆహా'రాలు




**బనానా చిప్స్:** తమిళనాడు, కేరళ రాష్ట్రాల్లోనూ, ఫిలిప్పీన్స్‌లోనూ బనానా చిప్స్ ప్రసిద్ధి.


**బజ్జీ:** తెలుగువాళ్లకు పచ్చి అరటికాయ బజ్జి ప్రసిద్ధి. అయితే, కేరళ వాసులు 'పఝంపోరి' పేరుతో అరటి పండుని నిలువుగా కోసి శనగ పిండిలో ముంచి పచ్చిమిరపకాయ బజ్జీల్లాగా పొడవైన బజ్జీలు వేసుకుంటారు.

**హల్వా:** అరటిపండు గుజ్జుని ఒక భాండీలోకి తీసుకుని మునిగేదాకా నెయ్యి వేసి వేగించాలి. కరిగించిన బెల్లపు నీటిని ఈ గుజ్జుమీద పోసి, బాగా కలిసేలా కలుపుతూ కొద్దికొద్దిగా నెయ్యి ఎక్కిస్తూ ముద్దగా దగ్గరకొచ్చేలా వండినది

**బ్రెడ్:** బనానా బ్రెడ్‌ని క్విక్ బ్రెడ్ అని కూడా పిలుస్తారు. మైదాపిండిలో తియ్యని అరటిపండు గుజ్జు, కోడిగుడ్డు సొన వగైరా చేర్చి ఇంట్లో ఓవెన్‌లో ఈ బ్రెడ్లను చేసుకుంటారు. ఎగ్ లేకుండా వేగాన్ బనానా బ్రెడ్లు కూడా ఉన్నాయి.

**దోసె:** మైదాపిండిలో అరటిపండ్ల గుజ్జు, చక్కెర, బేకింగ్ పౌడర్, తగినంత ఉప్పు, కోడి గుడ్డు సొన, కాసిన్ని పాలు, నూనె లేదా నెయ్యి చేర్చి పిండిని గరిటజారుగా కలిపి మందంగా, గుండ్రంగా చిన్న దోసెలు పోసి కాలుస్తారు. ఈ దోసెల్ని దొంతరగా పేర్చుకుని, పైన తేనె పోసి, దోసెకీ దోసెకీ మధ్య స్ప్రెసెస్ చల్లుకుంటూ, మొత్తం దొంతరని కేక్ లాగా ముక్కలు కోసి తింటారు.

# మందులు వాడేటప్పుడు ఈ 3 తప్పులు చేయొద్దు



జ్వరం, దగ్గు, జలుబు వచ్చినప్పుడు చాలా మంది స్వయంగా మెడికల్ షాపులో మందులు కొనుగోలు చేసి వాడేస్తుంటారు. ముఖ్యంగా పిల్లలకు ఇలా చేయడం ప్రమాదకరం. దీనివల్ల శరీరంపై దుష్ప్రభావాలు కలగవచ్చు.

**మందుల కోర్సు మధ్యలోనే ఆపేయడం**

కొంతమందికి ఆరోగ్యం కొద్దిగా మెరుగుపడగానే యాంటీబయాటిక్ మందులు ఆపేస్తారు. దీంతో ఇన్ఫెక్షన్ పూర్తిగా తగ్గకుండా మళ్లీ తీవ్రమయ్యే అవకాశం ఉంటుంది.

**సమయానికి మందులు తీసుకోకపోవడం**

కొంతమంది మందులు ఖాళీ కడుపుతో తీసుకుంటారు లేదా డాక్టర్ చెప్పిన సమయానికి కాకుండా ఆలస్యంగా వాడుతారు. అలాగే గడువు ముగిసిన మందులు వాడటం కూడా ప్రమాదకరం.

**అధికంగా వాడటం ప్రమాదకరం**

పెయిన్‌కిల్లర్స్‌ను ఎక్కువగా వాడటం వల్ల మూత్రపిండాలు, కాలేయంపై తీవ్ర ప్రభావం పడుతుందని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. దీర్ఘకాలంలో కిడ్నీ, లివర్ సమస్యలు వచ్చే ప్రమాదం పెరుగుతుందని హెచ్చరిస్తున్నారు.

**జెనరిక్, బ్రాండెడ్ మందుల మధ్య తేడా**

జెనరిక్, బ్రాండెడ్ మందుల్లో ఉండే ఔషధ పదార్థం ఒకటే.

వీటి మధ్య తేడా ప్రధానంగా కంపెనీ పేరు, ధరలో మాత్రమే ఉంటుంది. డాక్టర్ సూచనల మేరకు సరైన విధంగా వాడితే జెనరిక్ మందులు కూడా బ్రాండెడ్ మందుల్లాగే ప్రభావవంతంగా పనిచేస్తాయని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు.

# జైస్వాల్‌తో కలిసి ఓపెనర్‌గా బరిలోకి రాహుల్




న్యూచండీగఢ్‌లో జరుగుతున్న ఈ చారిత్రాత్మక మొదటి టెస్ట్ మ్యాచ్‌కు ముందు టీమిండియా హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ మీడియాతో మాట్లాడారు. ఈ మ్యాచ్‌లో బరిలోకి దిగబోయే జట్టు కలయికపై ఆయన కొన్ని కీలక సంకేతాలు ఇచ్చారు. ఆ సూచనల ఆధారంగా అఫ్గానిస్తాన్‌తో తలపడే భారత్ అంచనా తుది జట్టు ఇలా ఉండే అవకాశం ఉంది. ప్రస్తుతం టెస్ట్ ర్యాంకింగ్స్‌లో భారతదేశం తరఫున అత్యుత్తమ స్థానంలో ఉన్న ఈ యువ ఓపెనర్ ఇన్నింగ్స్‌ను ప్రారంభించడం ఖాయమైంది. జైస్వాల్‌తో కలిసి రాహుల్ ఓపెనర్‌గా బరిలోకి దిగనున్నాడు. ఈ మ్యాచ్‌కు అతడిని టీమిండియా వైస్ కెప్టెన్‌గా కూడా మేనేజ్‌మెంట్ నియమించింది. ఎడమచేతి వాటం బ్యాటర్ సాయి సుదర్శన్ నంబర్ 3 పొజిషన్‌లో బ్యాటింగ్‌కు వచ్చే అవకాశం ఉందని కోచ్ గంభీర్ హింట్ ఇచ్చారు. ఐపీఎల్ 2026లో 722 పరుగులతో సూపర్ ఫామ్‌లో ఉన్న సుదర్శన్, అదే జోరును టెస్టుల్లోనూ కొనసాగించాలని పట్టుదలగా ఉన్నాడు.జట్టు కెప్టెన్ శుభ్‌మన్ గిల్ తన రెగ్యులర్ స్థానమైన నంబర్ 4లో బ్యాటింగ్‌కు రానున్నాడు. మెడ గాయం కారణంగా గువాహటిలో సౌతాఫ్రికాతో జరిగిన గత టెస్టుకు దూరమైన గిల్.. ఇప్పుడు పూర్తిగా కోలుకుని జట్టులోకి పునరాగమనం చేస్తున్నాడు. వికెట్ కీపర్ బ్యాటర్‌గా పంత్ నంబర్ 5లో బరిలోకి దిగనున్నాడు. అఫ్గానిస్తాన్‌తో జరిగే ఈ మ్యాచ్ పంత్‌కు కెరీర్‌లో 50వ టెస్ట్ కావడం విశేషం. ఫాస్ట్ బౌలింగ్ ఆల్‌రౌండర్‌గా నితీష్ కుమార్ రెడ్డి తుది జట్టులో చోటు దక్కించుకోవడం దాదాపు ఖాయమైంది. బ్యాట్, బాల్ రెండింటితోనూ రాణించాలని ఈ యువ ఆటగాడు చూస్తున్నాడు. స్పెషలిస్ట్ స్పిన్ బౌలింగ్ ఆల్‌రౌండర్‌గా సుందర్ తుది జట్టులో ఉంటాడు. విదర్భ స్పిన్నర్ హర్ష్ దూబే.. మానవ్ సుతార్‌ను కాదని న్యూచండీగఢ్ టెస్టులో అరంగేట్రం చేసే అవకాశాలు ఉన్నాయి.ఐపీఎల్‌లో ఆశించిన స్థాయిలో రాణించలేకపోయినప్పటికీ, కుల్దీప్ స్థానానికి ఎలాంటి ఢోకా లేదు. రవీంద్ర జడేజా అందుబాటులో లేకపోవడంతో భారత స్పిన్ విభాగాన్ని అతడే ముందుండి నడిపించనున్నాడు. భారత పేస్ దళానికి సిరాజ్ నాయకత్వం వహించనున్నాడు. వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ 2025-27 సైకిల్‌లో భారత్ తరఫున అత్యధిక వికెట్లు తీసిన బౌలర్ అతడే కావడం గమనార్హం. పంజాబ్ అన్‌క్యాప్డ్ పేసర్ గుర్నూర్ బ్రార్ కంటే ప్రసిద్ధ్ కృష్ణకే తుది జట్టులో ఎక్కువ అవకాశం ఉంది. సిరాజ్‌తో కలిసి అతడు పేస్ బాధ్యతలను పంచుకోనున్నాడు.టీమిండియా తుది జట్టు (అంచనా): శుబ్‌మన్ గిల్ (కెప్టెన్), యశస్వి జైస్వాల్, కేఎల్ రాహుల్, సాయి సుదర్శన్, రిషభ్ పంత్, వాషింగ్టన్ సుందర్, నితీశ్




# సాయి సుదర్శన్ నెంబర్ 3లో ఆడుతాడు

**టీమిండియా హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్**

అఫ్గానిస్థాన్‌తో ఏకైక టెస్ట్‌లో సాయి సుదర్శన్ నెంబర్ 3లో ఆడుతాడని టీమిండియా హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ అన్నాడు. ఇప్పటి వరకు అతనికి ఎక్కువ అవకాశాలు రాలేదని చెప్పాడు. అంతేకాకుండా ప్రస్తుతం అతను సూపర్ ఫామ్‌లో ఉన్నాడని గుర్తు చేశాడు. న్యూ చండీగఢ్ వేదికగా శనివారం నుంచి అఫ్గానిస్థాన్, భారత్ మధ్య ఏకైక టెస్ట్ ప్రారంభం కానున్న విషయం తెలిసిందే. ఇప్పటికే ఈ మ్యాచ్ కోసం టీమిండియా సన్నాహకాలను పూర్తి చేసుకుంది. ఈ మ్యాచ్ నేపథ్యంలో శుక్రవారం గౌతమ్ గంభీర్ మీడియా సమావేశంలో పాల్గొన్నాడు. టీమ్ కాంబినేషన్ గురించి ప్రశ్నించగా.. సాయి సుదర్శన్ నెంబర్ 3లో ఆడుతాడని స్పష్టం చేశాడు. తద్వారా దేవదత్ పడిక్కల్ బెంచ్‌కే పరిమితమవుతాడనే విషయాన్ని వెల్లడించాడు. 'సాయి సుదర్శన్‌కు ఇప్పటి వరకు తగిన అవకాశాలు రాలేదు. అతను ఇంగ్లండ్ పర్యటనలో కూడా ఆడాడు. భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని అతనికి వరుస అవకాశాలు



ఇవ్వాలనుకుంటున్నాం. మేం 11 మంది ఆటగాళ్లను మాత్రమే ఎంపిక చేయగలం. సాయి సుదర్శన్ ఏం చెత్త ఫామ్‌లో లేడు. ఐపీఎల్‌లో 700 పరుగులు చేశాడు. 4-5 మ్యాచ్‌ల ప్రదర్శన ఆధారంగా సాయి సుదర్శన్‌ను జడ్జ్ చేస్తే.. మేం జట్టును నిర్మించలేం. డబ్ల్యూటీసీ టైటిల్ గెలుస్తామనే నమ్మకం మాకుంది. జట్టులో ప్రతిభకు కొదవలేదు. ఆటగాళ్లంతా డబ్ల్యూటీసీ గెలవాలనే కసితో ఉన్నారు. ఐపీఎల్ ముగిసిన వెంటనే టెస్ట్ మ్యాచ్ జరుగుతుందని సాకులు చెప్పడానికి లేదు. టెస్ట్ మ్యాచ్‌లు అనేవి మెంటల్ టఫ్‌నెస్‌ను పరీక్షిస్తాయి. ఆగస్టులో వెళ్లే శ్రీలంక పర్యటన కోసం నలుగురు స్పిన్నర్లను సిద్ధం చేస్తున్నాం.మానవ్ సుతార్, హర్ష్ దూబే రూపంలో ఇద్దరు యువ స్పిన్నర్లు అందుబాటులో ఉన్నారు. ఈ మ్యాచ్ వారికి మంచి అవకాశం. శ్రీలంక పర్యటన కోసం నాలుగో స్పిన్నర్‌ను పరీక్షిస్తాం. న్యూజిలాండ్ పర్యటన కోసం కాస్త భిన్నంగా సన్నద్ధం కావాల్సి ఉంది. టెస్ట్‌లు ఆడే కొందరిని అఫ్గాన్‌తో వన్డే సిరీస్ నుంచి తప్పిస్తాం. టెస్ట్‌ల కోసం మరింత సన్నద్ధత అవసరమనేది మా భావన. రిషభ్ పంత్ తన ఆటను మార్చుకోవాల్సిన అవసరం లేదు. తన దూకుడు కొనసాగించాలి. కానీ అంతర్జాతీయ ఆటగాళ్లు పరిస్థితులకు తగ్గట్టుగా ఆడాలి.'అని గౌతమ్ గంభీర్ చెప్పుకొచ్చాడు. అఫ్గాన్‌తో మ్యాచ్‌లో కూడా టీమిండియా నలుగురు స్పిన్నర్లతో బరిలోకి దిగే అవకాశం కనిపిస్తోంది.



# రాబిన్సన్ బౌలింగ్‌లో వైభవ్ ఆడగలడా..?

ఇంగ్లండ్ పేసర్ రాబిన్సన్ నిప్పులు చెరిగాడు. తొలి ఓవర్‌లోనే మూడు వికెట్లు తీసి అందర్నీ ఆశ్చర్యపరిచాడు. మూడు టెస్ట్‌ల సిరీస్‌లో భాగంగా న్యూజిలాండ్‌తో లార్డ్స్ వేదికగా జరుగుతున్న తొలి మ్యాచ్‌లో రాబిన్సన్ ఈ ఫీట్ సాధించాడు. గురువారం ప్రారంభమైన ఈ మ్యాచ్‌లో తొలి రోజు ఫస్ట్ ఓవర్‌తోనే రాబిన్సన్ ఆకట్టుకున్నాడు. మెయిడిన్ ఓవర్‌తో పాటు మూడు కీలక వికెట్లు తీసాడు. రాబిన్సన్ ప్రదర్శనను చూసిన క్రికెట్ అభిమానులు.. వైభవ్ సూర్యవంశీని తెరపైకి తీసుకొచ్చాడు. రాబిన్సన్ బౌలింగ్‌లో వైభవ్ నిలబడగలడా అనే చర్చకు తెరలేపారు. వర్షం కారణంగా ఈ టెస్ట్ మ్యాచ్‌కు కాసేపు అంతరాయం కలిగింది. ఆ తర్వాత కండిషన్స్ స్వింగ్‌కు అనుకూలించడంతో రాబిన్సన్ చెలరేగాడు. తొలి రెండు బంతులను డాట్ చేసిన అతను.. మూడో బంతిని డేవాన్ కాన్వేను ఔట్ చేశాడు. నాలుగో బంతిని డాట్ చేయగా.. ఐదో బంతికి కేన్ విలియమ్సన్ వెనుదిరిగాడు. ఆరో బంతికి రచిన్ రవీంద్రను పెవిలియన్ చేర్చి న్యూజిలాండ్‌ను కోలుకోలేని దెబ్బతీసాడు.

# వన్డే సిరీస్‌కు విరాట్ కోహ్లీ దూరం!



భారత బ్యాటింగ్ సూపర్ స్టార్ విరాట్ కోహ్లీ క్రికెట్ అభిమానులకు గట్టి షాక్ ఇచ్చారు. హ్యామ్‌స్ట్రింగ్ గాయం కారణంగా ఆఫ్ఘనిస్తాన్‌తో జరగనున్న మూడు వన్డేల సిరీస్ మొత్తానికి ఆయన దూరమయ్యారు. ఈ విషయాన్ని ప్రముఖ వార్తా సంస్థ పీటీఐ గురువారం (జూన్ 4) వెల్లడించింది. ఇటీవల ఆదివారం (మే 31) జరిగిన ఐపీఎల్ 2026 ఫైనల్‌లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు తరఫున గుజరాత్ టైటాన్స్‌పై 42 బంతుల్లో 75 పరుగులు చేసి 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్' అవార్డు గెలుచుకున్న 37 ఏళ్ల కోహ్లీ.. అదే మ్యాచ్‌లో గాయపడ్డారు. ఫలితంగా ఆఫ్ఘనిస్తాన్‌తో భారత్ ఆడబోతున్న మొట్టమొదటి ద్వైపాక్షిక వన్డే సిరీస్‌లో ఆయన భాగం కాలేకపోతున్నారు.హ్యామ్‌స్ట్రింగ్ గాయం కారణంగా కోహ్లీ వన్డే సిరీస్‌కు దూరం కావలసి వచ్చింది. ఐపీఎల్ ఫైనల్ మ్యాచ్‌లోనే ఆయనకు ఈ గాయమైంది. స్కానింగ్ రిపోర్టులలో ఆయనకు 'డిస్టల్ సెమీమెంబ్రానోసస్ టెండన్ టియర్'అయినట్లు తేలింది" అని బీసీసీఐ వర్గాలు పీటీఐతో పేర్కొన్నాయి. ఇది మోకాలి వెనుక భాగం కింద ఉండే హ్యామ్‌స్ట్రింగ్ కండరాలను అనుసంధానించే దట్టమైన నరానికి సంబంధించిన ఒక అరుదైన గాయం. అయితే కోహ్లీ గాయంపై మరియు సిరీస్ నుండి ఆయన తప్పుకోవడంపై బీసీసీఐ అధికారిక ప్రకటన చేయాల్సి ఉంది. విరాట్ కోహ్లీ దూరం కావడంతో ఆయన స్థానంలో యశస్వి జైస్వాల్ లేదా రుతురాజ్ గైక్వాడ్‌లను జట్టులోకి తీసుకునే అవకాశం ఉంది. న్యూజీలాండ్‌తో జరిగిన గత వన్డే సిరీస్‌లో జైస్వాల్ జట్టులో ఉన్నప్పటికీ ఆడే అవకాశం రాలేదు. మరోవైపు గైక్వాడ్ గత ఏడాది దక్షిణాఫ్రికా సిరీస్‌లో మిడిల్ ఆర్డర్‌లో ఆకట్టుకున్నాడు. అయితే, ప్రస్తుతం గైక్వాడ్ శ్రీలంకలో జరగబోయే త్రైపాక్షిక సిరీస్ కోసం 'ఇండియా ఎ' జట్టులో ఉన్నాడు. మాజీ కెప్టెన్ రోహిత్ శర్మను మే 19నే ఈ చారిత్రక హోమ్ సిరీస్ కోసం ఎంపిక చేశారు. అయితే ఐపీఎల్ 2026లో హ్యామ్‌స్ట్రింగ్ గాయంతో బాధపడిన రోహిత్.. ఫిట్‌నెస్ సాధిస్తేనే ఆడతాడనే నిబంధనతో జట్టులోకి తీసుకున్నారు. ఆయన ఈ సిరీస్ మొత్తానికి అందుబాటులో ఉంటాడా లేదా అనేది ఇంకా చూడాల్సి ఉంది. భారత్-ఆఫ్ఘనిస్తాన్ వన్డే సిరీస్ షెడ్యూల్: మొదటి వన్డే: జూన్ 13 (శనివారం) -- ధర్మశాల (హిమాచల్ ప్రదేశ్ క్రికెట్ అసోసియేషన్ స్టేడియం). రెండవ వన్డే: జూన్ 17 (బుధవారం) -- లక్నో (భారతరత్న శ్రీ అటల్ బిహారీ వాజ్‌పేయి ఏకానా క్రికెట్ స్టేడియం). మూడో వన్డే: జూన్ 20 (శనివారం) -- చెన్నై (చెపాక్)

# శ్రీలంకలో అడుగుపెట్టిన ఇండియా-ఏ టీమ్..

**• భారత్, శ్రీలంక, అఫ్ఘనిస్థాన్ మధ్య ట్రై సిరీస్**

శ్రీలంక వేదికగా ఓ ట్రై సిరీస్‌ను బీసీసీఐ ప్లాన్ చేసింది. భారత్, శ్రీలంక, అఫ్ఘనిస్థాన్ దేశాల 'ఏ' జట్లను ఈ సిరీస్ కోసం ఎంపిక చేశారు. జూన్ 9 నుంచి మొదలయ్యే ఈ సిరీస్ జూన్ 21 వరకు సాగుతోంది. ఈ సిరీస్ కోసం ఇండియా ఏ జట్టు శ్రీలంకలో అడుగుపెట్టింది. ఈ సిరీస్‌లో అందరి దృష్టి ఐపీఎల్ సంచలనం వైభవ్ సూర్యవంశీ మీదే ఉంది. ఈ సిరీస్‌లో భారత్ ఫేవరెట్‌గా బరిలోకి దిగుతోంది. ఐపీఎల్ సంచలనం వైభవ్ సూర్యవంశీ శ్రీలంక గడ్డపై అడుగుపెట్టాడు. ఐపీఎల్ 2026లో విధ్వంసం సృష్టించిన 15 ఏళ్ల వైభవ్.. ఇప్పుడు ఇంటర్నేషనల్‌లో తన సత్తా చాటేందుకు సిద్ధమయ్యాడు. శ్రీలంక వేదికగా జరగనున్న ట్రై సిరీస్ కోసం ఇండియా ఏ జట్టు శ్రీలంక చేరుకుంది. మొత్తం ఏడు మ్యాచ్‌ల సిరీస్‌లో భారత్, శ్రీలంక, అఫ్ఘనిస్థాన్ దేశాలు పాల్గొంటున్నాయి. భారత్, శ్రీలంక, అఫ్ఘనిస్థాన్ దేశాల మధ్య ట్రై సిరీస్ జరగనుంది. ఈ మూడు దేశాల ఏ కేటగిరి జట్లు ఈ ట్రై సిరీస్‌లో పాల్గొంటున్నాయి. ఈ సిరీస్‌కు శ్రీలంక ఆతిథ్యమివ్వనుంది. వన్డే ఫార్మాట్‌లో జరిగే ఈ సిరీస్ రానున్న ఐసీసీ వన్డే వరల్డ్‌కప్ కోసం యువ ఆటగాళ్లను ఎంపిక చేసేందుకు ఉపయోగపడనుంది. ఈ సిరీస్‌లో ఐపీఎల్ యువ సంచలనం వైభవ్ సూర్యవంశీ ప్రధాన ఆకర్షణగా నిలవనున్నాయి. ఇండియా ఏ జట్టుకు తిలక్ వర్మ కెప్టెన్‌గా వ్యవహరించనుండటం విశేషం. వైస్ కెప్టెన్‌గా ఎంపికైన రియాన్ పరాగ్ గాయం కారణంగా సిరీస్‌కు దూరమయ్యాడు. దాంతో వైస్ కెప్టెన్‌గా రుతురాజ్ గైక్వాడ్‌ను ఎంపిక చేశారు. బీసీసీఐ చెప్పిన ప్రకారం వన్డే ట్రై సిరీస్ మ్యాచ్‌లు డంబుల్లాలో జరుగుతాయి. ఈ సిరీస్ ముగిసిన వెంటనే ఇండియా - ఏ, శ్రీలంక - ఏ జట్ల మధ్య రెండు రోజుల రెడ్ బాల్ మ్యాచ్‌లు గాలేలో నిర్వహించనున్నారు. ఈ సిరీస్‌కు సంబంధించి భారత జట్టును ఇంకా ప్రకటించలేదు.ట్రై సిరీస్ ఫుల్ షెడ్యూల్భారత్ ఏ - శ్రీలంక ఏ జూన్ 9న, భారత్ ఏ - అఫ్ఘనిస్థాన్ ఏ జూన్ 11న, అఫ్ఘనిస్థాన్ ఏ - శ్రీలంక ఏ జూన్ 13న, భారత్ ఏ - శ్రీలంక ఏ జూన్ 15న, భారత్ ఏ - అఫ్ఘనిస్థాన్ ఏ జూన్ 17న, అఫ్ఘనిస్థాన్ ఏ - శ్రీలంక ఏ జూన్ 19న, జూన్ 21 ఫైనల్ మ్యాచ్ జరగనుంది.ఇండియా - ఏ స్క్వాడ్ప్రియాన్ష్ ఆర్య, వైభవ్ సూర్యవంశీ, ఆయుష్ బదోనీ, నిశాంత్ సింధూ, అనుకుల్ రాయ్, సూర్యాన్ష్ షెడ్గే, విప్‌రాజ్ నిగమ్, రుతురాజ్ గైక్వాడ్, ప్రభ్‌సిమ్రాన్ సింగ్, కుమార్ కుశాగ్ర, యశ్ ఠాకూర్, యుధ్వీర్ సింగ్, అన్షుల్ కాంబోజ్, అర్షద్ ఖాన్.

# టీమిండియా కొత్త కెప్టెన్‌గా శ్రేయస్ అయ్యర్

ఇండియా టీ20 క్రికెట్ లో మరో సంచలన మార్పుకు తెర లేవనుంది. టీ20 వరల్డ్ కప్ 2026 టైటిల్ గెలిచిన కొద్ది నెలలకే సూర్యకుమార్ యాదవ్ ను కెప్టెన్సీ నుంచి తప్పించడానికి బీసీసీఐ సిద్ధమైంది. అప్కమింగ్ ఐర్లాండ్, ఇంగ్లాండ్ టూర్లకు కొత్త కెప్టెన్ గా శ్రేయస్ అయ్యర్ బాధ్యతలు తీసుకోనున్నట్లు పలు కథనాల్లో వెల్లడైంది. ఆన్‌లైన్ లో జరగబోయే బీసీసీఐ అపెక్స్ కౌన్సిల్ మీటింగ్ లో ఈ డెసిషన్ ను అఫీషియల్ గా అనౌన్స్ చేయనున్నారు. సూర్య స్థానంలో నాలుగో నంబర్ బ్యాటర్ గా, లీడర్ గా శ్రేయస్ ను నియమించాలనే నిర్ణయం ఆల్రెడీ జరిగిపోయింది. అలాగే అక్షర్ పటేల్ ప్లేస్ లో యంగ్ ప్లేయర్ తిలక్ వర్మను వైస్ కెప్టెన్ గా ప్రమోట్ చేయనున్నారు. హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ సూర్యకుమార్ యాదవ్ ప్లేస్ లో సంజూ శాంసన్ ను టీ20 కెప్టెన్ చేయాలని గట్టిగా కోరుకున్నట్లు సమాచారం. అయితే బీసీసీఐ చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్ దీనికి అంగీకరించలేదు. సెలెక్షన్ కమిటీలోని ఇతర మెంబర్స్ కూడా గంభీర్ ప్రతిపాదనతో విభేదించారు. శాంసన్ కెరీర్ లో కన్సిస్టెన్సీ లేకపోవడమే దీనికి మెయిన్ రీజన్ అని వాళ్లు భావించారు. వరల్డ్ కప్ గెలిపించడంలో సంజూ కీలక పాత్ర పోషించినప్పటికీ, అతడిని లాంగ్ టర్మ్ కెప్టెన్సీ ఆప్షన్ గా సెలెక్టర్లు చూడటం లేదు. అంత పెద్ద రెస్పాన్సిబిలిటీ ఇవ్వడానికి ఇది సరైన టైమ్ కాదని సెలెక్టర్లు స్పష్టం చేశాడు.వరల్డ్ కప్ విన్నింగ్ స్క్వాడ్ లో లేని శ్రేయస్ అయ్యర్ ఐపీఎల్ లో మాత్రం అద్భుతంగా రాణించాడు. ఐపీఎల్ 2025 లో పంజాబ్ కింగ్స్ ను ఫైనల్స్ కు తీసుకెళ్లిన శ్రేయస్, రీసెంట్ గా ముగిసిన ఐపీఎల్ 2026 సీజన్ లో కూడా బ్యాట్ తో మెరిశాడు. పంజాబ్ టీమ్ ప్లే ఆఫ్స్ చేరనప్పటికీ, శ్రేయస్ 14 మ్యాచుల్లో 168.81




స్ట్రైక్ రేట్ తో 498 రన్స్ చేశాడు. ఇందులో ఒక సెంచరీ, ఐదు హాఫ్ సెంచరీలు ఉన్నాయి. ఈ సాలిడ్ పర్ఫార్మెన్స్ వల్లే అతడికి కెప్టెన్సీ ఛాన్స్ దక్కింది. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరును వరుసగా రెండు సార్లు ఐపీఎల్ చాంపియన్ గా నిలిపి, బ్యాటింగ్ లో కూడా ఇరగదీసిన రజత్ పాటిదార్ పేరును మాత్రం సెలెక్టర్లు అస్సలు కన్సిడర్ చేయలేదు. లీడర్ షిప్ రేస్ లో అతడికి చోటు కల్పించడంపై ఎలాంటి డిస్కషన్ జరగలేదని సోర్సెస్ ద్వారా తెలిసింది. కేవలం శ్రేయస్ అయ్యర్ ను మెయిన్ లీడర్ గా ప్రొజెక్ట్ చేస్తూ టీమ్ ను ఫ్యూచర్ కోసం బిల్డ్ చేయాలని బోర్డు భావిస్తోంది. త్వరలోనే ఈ లైనప్ పై అఫీషియల్ ప్రెస్ నోట్ రానుంది.

# సుదీర్ఘ కాలం తరవాత వైష్ణవ్ తేజ్ మూవీకి ఓకే



'ఉప్పెన' సినిమాతో టాలీవుడ్‌లోకి బ్లాక్‌బస్టర్ ఎంట్రీ ఇచ్చిన మెగా హీరో పంజా వైష్ణవ్ తేజ్, గత కొంతకాలంగా ఆశించిన స్థాయిలో విజయాలు లేకపోవడంతో తన తదుపరి ప్రాజెక్ట్ విషయంలో చాలా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. సాలిడ్ హిట్‌తో మళ్లీ ట్రాక్‌లోకి ఎక్కాలనే పట్టుదలతో ఉన్న ఈ యంగ్ హీరో, కథల ఎంపిక కోసం గత మూడు సంవత్సరాలలో ఏకంగా 100కు పైగా స్క్రిప్ట్‌లను తిరస్కరించినట్లు ఇండస్ట్రీ వర్గాల్లో గట్టి టాక్ నడుస్తోంది. అయితే ఎట్టకేలకు ఈ సుదీర్ఘ నిరీక్షణకు తెరదించుతూ వైష్ణవ్ తేజ్ తన తదుపరి సినిమాను అధికారికంగా ఖరారు చేశారు. యువ దర్శకుడు మహేష్ ఎస్ చెప్పిన ఒక కథ ఈ యంగ్ హీరోను ఎంతగానో ఆకట్టుకోవడంతో ఆయన వెంటనే ఈ ప్రాజెక్ట్‌కు గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు తెలుస్తుంది. గతంలో సుధీర్ బాబు హీరోగా వచ్చిన 'హంట్' చిత్రానికి మహేష్ ఎస్ దర్శకత్వం వహించిన సంగతి తెలిసిందే. టాలీవుడ్‌లో వరుస క్రేజీ చిత్రాలను నిర్మిస్తున్న ప్రముఖ నిర్మాణ సంస్థ ఏకే ఎంటర్‌టైన్‌మెంట్స్ ఈ సినిమాను భారీ బ్జడెట్‌తో నిర్మించనుంది. ప్రస్తుతం ఈ సినిమాకు సంబంధించిన ప్రీ-ప్రొడక్షన్ పనులు హైదరాబాద్‌లో శరవేగంగా జరుగుతున్నాయి. వచ్చే నెలలో ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్‌కు సంబంధించిన అధికారిక ప్రకటనతో పాటు మిగిలిన నటీనటులు, సాంకేతిక నిపుణుల వివరాలను చిత్ర యూనిట్ వెల్లడించనుంది. ఆ వెంటనే సినిమా రెగ్యులర్ షూటింగ్‌ను కూడా ప్రారంభించడానికి ఏర్పాట్లు చేస్తున్నారు. సుదీర్ఘ విరామం తర్వాత ఎంతో ఆలోచించి వైష్ణవ్ తేజ్ ఓకే చేసిన ప్రాజెక్ట్ కావడంతో మెగా అభిమానుల్లో ఈ సినిమాపై అప్పుడే భారీ అంచనాలు నెలకొన్నాయి.

------------



# దూత వెబ్ సీరిస్‌కు నిర్మాతగా నాగచైతన్య

'దూత' వెబ్‌సిరీస్‌తో తొలి ప్రయత్నంలోనే విజయాన్ని అందుకున్నారు నటుడు నాగచైతన్య. ఇప్పుడు ఈ హిట్ సిరీస్‌కు సీక్వెల్ సిద్ధమవుతోంది. శుక్రవారం పూజా కార్యక్రమాలు జరగ్గా.. నాగార్జున క్లాప్ కొట్టి దీన్ని ప్రారంభించారు. ఈ సీక్వెల్‌కు నాగచైతన్య నిర్మాతగా వ్యవహరించనుండటం విశేషం. 'దూత సెకండ్ చాప్టర్‌లో నిర్మాతగా నా తొలి అడుగు' అంటూ నాగచైతన్య ఫొటోలు పంచుకున్నారు. మరోసారి మ్యాజిక్ చూడడానికి సిద్ధంగా ఉండాలని కోరారు. విక్రమ్ కె. కుమార్ దర్శకత్వంలో రూపొందిన 'దూత'.. 2023 డిసెంబరు 1న 'అమెజాన్ ప్రైమ్ వీడియో'లో విడుదలై పలు రికార్డులు సొంతం చేసుకుంది. ఈ హారర్ మిస్టరీ థ్రిల్లర్‌లో జర్నలిస్టు సాగర్ వర్మ అవధూరిగా నాగచైతన్య ఆకట్టుకున్నారు.





# జూలైలో విడుదల కానున్న ది ఇండియా స్టోరీ


భారతదేశంలో జరిగిన కొన్ని నమ్మలేని సంచలన నిజాల ఆధారంగా తెరకెక్కుతున్న మోస్ట్ అవేటెడ్ అండ్ హార్డ్ హిట్టింగ్ మూవీ 'ది ఇండియా స్టోరీ'. 'స్లో పాయిజన్ ఇన్ ప్రోగ్రెస్' అనే పవర్‌ఫుల్ ట్యాగ్‌లైన్‌తో వస్తున్న ఈ చిత్రంలో కాజల్ అగర్వాల్ ప్రధాన పాత్రలో నటిస్తుండగా, శ్రేయాస్ తల్పాడే కీలక పాత్రలో నటిస్తున్నాడు. సాగర్ బీ దేశ్‌పాండే దర్శకత్వం వహిస్తున్నాడు. తాజాగా ఈ సినిమా విడుదల తేదీతో పాటు టీజర్‌ను విడుదల చేసింది చిత్రబృందం. ఈ చిత్రం జూలై 24న ప్రపంచవ్యాప్తంగా భారీ ఎత్తున థియేటర్లలో విడుదల కానుంది. దేశవ్యాప్తంగా ఉన్న సినిమా ప్రియులను ఆకట్టుకునేలా ఈ చిత్రాన్ని హిందీ, తమిళం మరియు తెలుగు భాషల్లో ఒకేసారి ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నారు. ఇక టీజర్ చూస్తుంటే.. సమాజంలో దాగి ఉన్న అత్యంత దిగ్భ్రాం÷-రతికరమైన నిజాలను, తెరవెనుక జరిగిన పరిణామాలను కళ్లకు కట్టినట్లు చూపించబోతున్నామని చిత్ర యూనిట్ ఈ సందర్భంగా ప్రకటించింది. ఇప్పటికే విడుదలైన ఈ సినిమా అనౌన్స్‌మెంట్ పోస్టర్ సామాజిక మాధ్యమాల్లో విపరీతమైన ఆసక్తిని రేకెత్తిస్తోంది. ఒక విలక్షణమైన కథాంశంతో, ప్రేక్షకులను ఆలోచింపజేసే సస్పెన్స్ డ్రామాగా ఈ సినిమాను రూపొందించినట్లు తెలుస్తోంది.

# జననాగన్ మూవీ రిలీజ్ వ్యవహారం

## థియేట్రికల్ ఒప్పందాలు రద్దు చేసుకున్నట్లు వార్తలు




ఈ ఏడాది ప్రారంభం నుంచి వార్తల్లో ఉన్న చిత్రం 'జననాయగన్'. తమిళనాడు ముఖ్యమంత్రి, అగ్ర కథానాయకుడు విజయ్ చివరి సినిమాగా రూపొందిన 'జననాయగన్' సెన్సార్ కారణంగా ఆగిపోయిన విషయం తెలిసిందే. తాజాగా దీనికి సంబంధించిన ఓ వార్త చర్చనీయాంశంగా మారింది. ఈ సినిమాకు సంబంధించిన థియేట్రికల్, నాన్-థియేట్రికల్ డీల్స్ విషయంలో విజయ్ ఒక సంచలన నిర్ణయం తీసుకున్నట్లు కోలీవుడ్‌లో వార్తలు వస్తున్నాయి. జనవరి 9నే 'జననాయగన్' థియేటర్లలోకి రావాల్సిఉంది. అయితే, సెన్సార్ పరమైన కొన్ని ఇబ్బందుల వల్ల చివరి నిమిషంలో వాయిదా పడింది. ఐదు నెలలు గడిచినా ఇప్పటివరకు రిలీజ్ డేట్‌పై ఎలాంటి స్పష్టత రాలేదు. ఇప్పటికే ఈ సినిమా నాన్-థియేట్రికల్ ఒప్పందాలు రద్దయినట్లు తెలుస్తోంది. దీనితోపాటు ఇప్పటివరకు జరిగిన అన్ని థియేట్రికల్ అగ్రిమెంట్లను కూడా రద్దు చేసి, డిస్ట్రిబ్యూటర్లకు అడ్వాన్స్ డబ్బులను తిరిగి ఇచ్చేయాలని విజయ్ నిర్మాతలకు సూచించినట్లు సమాచారం. దీంతో నిర్మాణసంస్థ కేవీఎన్ ప్రొడక్షన్స్ మీటింగ్ ఏర్పాటుచేసినట్లు తెలుస్తోంది. సినిమా విడుదల తేదీ ఖరారైన తర్వాత సొంతంగా రిలీజ్ చేసుకోవాలని విజయ్ సలహా ఇచ్చారట. హెచ్. వినోద్ దర్శకత్వంలో సామాజిక కథాంశంతో రూపొందిన చిత్రం 'జన నాయగన్'. ఈ పొలిటికల్ డ్రామాను కేవీఎన్ ప్రొడక్షన్స్ నిర్మించింది. ఇందులో విజయ్‌కు జోడీగా పూజా హెగ్డే నటించారు. మమితా బైజూ, బాబీ దేవోల్ కీలక పాత్రలు పోషించారు. ఈ చిత్రం తెలుగు హిట్ సినిమా 'భగవంత్ కేసరి' ఆధారంగా రూపొందినట్లు గతంలో వార్తలు వచ్చాయి.



# పెద్దిలో జాన్వీ పాత్రపై విమర్శలు

## సరైన ప్రాధాన్యం లేదంటూ సోషల మీడియా పోస్ట్ జాన్వీ లైక్ కొట్టడంతో మరింత దుమారం

నటి జాన్వీకపూర్ ఒక ఇన్‌స్టా పోస్ట్‌కు చేసిన లైక్ ఇప్పుడు సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారింది. రామ్ చరణ్ హీరోగా బుచ్చిబాబు దర్శకత్వంలో తెరకెక్కిన 'పెద్ది' తాజాగా ప్రేక్షకుల ముందుకువచ్చింది. దీనికి సంబంధించి ఇన్‌స్టాలో ఓ పేజ్ పెట్టిన రివ్యూను జాన్వీకపూర్ లైక్ చేశారు. అయితే ఆ రివ్యూలో జాన్వీకపూర్ పాత్రకు సరైన ప్రాధాన్యం దక్కలేదని రాశారు. 'పెద్ది: భారతీయ సినిమా చరిత్రలో ఒక కథానాయికకి జరిగిన అత్యంత అవమానం' అని హెడ్డింగ్ పెట్టారు. దీన్ని జాన్వీ లైక్ చేయడం ఒక్కసారిగా హాట్ టాపిక్‌గా మారింది. తన పాత్రకు ప్రాధాన్యం దక్కలేదని జాన్వీ స్వయంగా సమర్థించారని కొందరు అంటుంటే.. పొరపాటున కొట్టి ఉంటారని మరికొందరు భావిస్తున్నారు. ఈ వార్తలు రావడంతో జాన్వీ ఆ పోస్ట్‌ను అన్‌లైక్ చేశారు. అయితే ఈలోపే దీనికి సంబంధించిన స్క్రీన్‌షాట్‌లు నెట్టింట ప్రత్యక్షమయ్యాయి. రూ.350 కోట్ల భారీ బ్జడెట్‌తో తెరకెక్కిన ఈ చిత్రంలో జాన్వీకపూర్ 'అచ్చియమ్మ' పాత్రలో కనిపించిన విషయం తెలిసిందే. ఇక భారీ అంచనాల మధ్య విడుదలైన ఈ సినిమా తొలిరోజు కలెక్షన్లలో జోరు చూపించింది. మొదటి రోజు ప్రీమియర్స్‌తో కలిపి రూ.135 కోట్లు వసూలు చేసింది.

# పెద్ది బాక్సాఫీస్ కలెక్షన్ల సునామి

## తొలిరోజే రూ.135.36 కోట్లు వసూలు -బాక్సాఫీస్ ఛాంపియన్' అంటూ పోస్టర్ విడుదల

ఆటలోనూ, పోరాటంలోనూ ఛాంపియన్ అనిపించుకున్నాడు 'పెద్ది'. రామ్ చరణ్ హీరోగా బుచ్చిబాబు తెరకెక్కించిన ఈ సినిమా తాజాగా ప్రేక్షకుల ముందుకువచ్చి హిట్‌గా నిలిచింది. పెద్దిగా రామ్ చరణ్ తన నటనతో మెప్పిస్తుండగా.. చాలా రోజుల తర్వాత ఆయన ఖాతాలో హిట్ పడిందంటూ అభిమానులు సంబరాలు చేసుకుంటున్నారు. ఈ సినిమా మొదటి రోజు కలెక్షన్స్‌ను నిర్మాణ సంస్థ తాజాగా వెల్లడించింది. ప్రపంచవ్యాప్తంగా ఫస్ట్‌డే రూ. 135.36 కోట్లు వసూలుచేసినట్లు అధికారికంగా ప్రకటించింది. 'బాక్సాఫీస్ ఛాంపియన్' అంటూ పోస్టర్ విడుదల చేసింది. 'పెద్ది' బాక్సాఫీస్ వద్ద తొలిరోజే కలెక్షన్ల సునామీ సృష్టించింది. గురువారం ప్రపంచవ్యాప్తంగా అత్యంత భారీ స్థాయిలో విడుదలైన ఈ చిత్రం మొదటి రోజే ఏకంగా రూ. 135.36 కోట్ల గ్రాస్ వసూలు చేసి సరికొత్త రికార్డులను సృష్టించినట్లు చిత్ర యూనిట్ అధికారికంగా ప్రకటించింది. ఈ అద్భుతమైన ఓపెనింగ్స్‌తో భారతీయ చిత్ర పరిశ్రమలో సరికొత్త సంచలనం సృష్టించింది. ట్రేడ్ వర్గాల సమాచారం ప్రకారం.. ఈ చిత్రం ఇండియాలో గురువారం నాడు సుమారు రూ. 51 కోట్ల నెట్ కలెక్షన్స్ సాధించగా, బుధవారం నాటి పెయిడ్ ప్రివ్యూల ద్వారా మరో రూ. 18.50 కోట్లు రాబట్టింది. దీనితో మొత్తంగా ఇండియా నెట్ కలెక్షన్ రూ. 69.50 కోట్లకు చేరింది. ఇక ఇండియా గ్రాస్ కలెక్షన్ దాదాపు రూ. 82.49 కోట్లుగా నమోదు కాగా, ఓవర్సీస్ గ్రాస్ సుమారు రూ. 30 కోట్లుగా ఉంది. మరోవైపు వర్కింగ్ డే అయినప్పటికీ




ఆంధ్రప్రదేశ్, తెలంగాణలలోని థియేటర్లలో దాదాపు 68 శాతం ఆక్యుపెన్సీతో ప్రేక్షకులు థియేటర్లకు బారులు తీరారు. మైత్రీ మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్, జియో స్టూడియోస్ సంయుక్తంగా నిర్మించిన ఈ చిత్రంలో రామ్ చరణ్ సరసన జాన్వీ కపూర్ కథానాయికగా నటించగా, కన్నడ స్టార్ శివ రాజ్‌కుమార్, బొమన్ ఇరానీ, జగపతి బాబు, దివ్యేందు ముఖ్య పాత్రలు పోషించారు. ఆస్కార్ విజేత ఏఆర్ రెహమాన్ అందించిన అద్భుతమైన సంగీతం, రత్నవేలు సినిమాటోగ్రఫీ ఈ చిత్రానికి ప్రధాన ఆకర్షణగా నిలిచాయి. రామ్ చరణ్ అభిమానులతో పాటు సాధారణ ప్రేక్షకులు కూడా ఈ చిత్రానికి బ్రహ్మరథం పడుతుండటంతో, వీకెండ్ ముగిసే సరికి ఈ కలెక్షన్ల జోరు మరిన్ని రికార్డులను తిరగరాయడం ఖాయమని ట్రేడ్ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. విజయనగరం జిల్లాలోని కొండ కింద ఊరు అది. వందల మంది జీవనం సాగిస్తున్నా, ప్రభుత్వ రికార్డుల్లో ఆ ఊరికి గుర్తింపు అన్నదే ఉండదు. అందుకే ఆ ఊరు అన్నా, అక్కడి నుంచి వచ్చిన మనుషులన్నా అందరికీ చిన్న చూపు. ఆ ఊళ్లో పుట్టి పెరిగినవాడే పెద్ది (రామ్‌చరణ్). రోజూ విజయనగరం వెళ్లి కూలి పనులు చేసుకుంటుంటాడు. పేరుకి కూలి అయినా క్రికెట్‌లో మాత్రం రాటుదేలిన ఆటగాడు. అందుకే విజయనగరం, బొబ్బిలి క్రికెట్ జట్లు వేలంలో పెద్దిని కొనేందుకు పోటీపడుతుంటారు. అలాంటి ఆటగాడు క్రికెట్‌ని వదిలి కుస్తీ క్రీడాకారుడిగా ఎందుకు మారాల్సివచ్చింది? పెద్ది ప్రయాణంపై అప్పలసూరి (జగపతిబాబు), గౌర్‌నాయుడు (శివరాజ్‌కుమార్) ఎలాంటి ప్రభావం చూపించారు? ఈ కథలో అచ్చియమ్మ (జాన్వీ కపూర్) ఎవరు? అనేది సినిమా చూసి తెలుసుకోవాలి.


Printed, Published & Owned by CH. Rajkumar, Published at H.no. 5-5-616, Kothirampur.Dist- Karimnagar 505001. TELANGANA State printed at SRI BALAJI PRINTING PRESS, H.NO.4-4-55, Tilak Road, Karimnagar -505001,
Head office: 2-66-121/122 near ramky one Marvel gajullaramaram Quthbulapur medchal Malkajgiri district. TELANGANA STATE. CHIEF EDITOR : K.SRAVAN KUMAR 9866330400 , RNI. NO. APTEL/2010/35724. EMAIL:Peoplesnews0909@gmail.com